Vol. III
No. 3

27th June, 1978.
(Tuesday)
6 Ashadh, 1900 S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

| | Pages |
|---|---|
| Oral Answers to Questions. | .. 143 |
| Short Notice Questions and Answers. | .. 164 |
| Written Answers to Questions (Starred) | .. 167 |
| Matters under Rule 329 : | |
| (1) Supply of Krishna Waters to Madras for drinking purposes, uttlising the same in Rayalaseema area | .. 168 |
| (2) Withholding the results of S.S.C. Examination for Jagtial Centre of Karimnagar District | .. 181 |
| Calling Attention to Matters of Urgent Public Importance : | |
| re : Decision of the Government to conduct the enquiry of the Bhargava Commission in camera | .. 181 |
| Announcement: | |
| re : Address by the President of India | .. 190 |
| Matter under Rule 329 : | |
| re: (3) Fall in the results of Urdu Medium Intermediate Examinations | .. 190 |
| Papers Laid on the Table | .. 191 |
| Government Bills : | |
| (1) The A.P. Gram Panchayats (Second Amendment) Bill, 1978 | .. 192 |
| (2) The A. P. (Telangana Area) Irrigation (Amendment) Bill, 1978 | .. 192 |
| (3) The Indian Electricity (A.P. Amendment) Bill, 1978 | .. 192 |

[ Contd. on 3rd cover

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD
1979

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
# OFFICIAL REPORT

---

Third Day of the Second Session of the
Andhra Pradesh Legislative Assembly.

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday the 27th June, 1978

The House met at Half-Past Eight of the Clock.

(MR. SPEAKER IN THE CHAIR)

## ORAL ANSWERS TO QUESTIONS.

### Construction of Tyres Factory at Mangalagiri

31—

*5-(C) Q.—Sarvasri G.V. Rattaiah and G. Ramaswami Reddi:- Will the Chief Minister be pleased to state :

(a) the stage at which the construction of tyres factory at Mangalagiri stands at present.

(b) the time by which the work will be commenced ; and

(c) whether the construction will take place at all ?

ముఖ్యమంత్రి డా. యం. చెన్నారెడ్డి :—(ఎ) ప్రాజెక్టుకు కావలసిన సుమారు 273,00 ఎకరాలకు గాను 152.00 ఎకరాల భూమి సేకరించబడింది. ప్రాథమిక సర్వే భూపరిశీలన పనులు నిర్వహించబడ్డాయి. నిర్మాణపు పని ఇంకా చేపట్టలేదు.

(బి) మరియు (సి) : ప్రాజెక్టుకు ఆర్థిక సహాయం చేసే విషయమై భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు నుండి ఆమోదం అందిన వెంటనే పని చేపట్టబడుతుంది.

### ESTIMATED COST OF THE PROPOSED TYRES FACTORY AT MANGALAGIRI

32—

*89 Q.—Sri Nallapareddi Sreenivasulu Reddy :—Will the Chief Minister be pleased to state :

---

*An asterisk before the name indicates confirmation by the Member.

(a) the estimated cost of the proposed tyres factory at Mangalagiri :

(b) whether site has been acquired for the factory ;

(c) the names of the partners and the employment potential ; and

(d) the expected annual production ?

డా. యం. చెన్నారెడ్డి :— (ఎ) మంగళగిరిలోని టైర్ల ట్యూబుల ఫ్యాక్టరీ అంచనా వ్యయం రూ. 23.96 కోట్లు.

(బి) ఇప్పటివరకు 152 ఎకరాల స్థలం సేకరించబడింది.

(సి) దానిని ఆంధ్రప్రదేశ పారిశ్రామికాభివృద్ధి సంస్థ లిమిటెడు ఆంధ్ర ప్రదేశ రాష్ట్రి రోడ్డు రవాణా సంస్థ కలిసి ఏర్పాటు చేస్తాయి, కంపెనీ ఉత్పత్తి ప్రారంభించినప్పుడు సుమారు 1500 మందికి ఉద్యోగ వసతి లభించగలదు

(డి) ఆ ఫ్యాక్టరీ యొక్క పూర్తి వార్షిక ఉత్పత్తి శక్తి 5 లక్షల టైర్లు, ట్యూబులు.

శ్రీ జి వి. రత్తయ్య (మంగళగిరి) :— ఎమర్జన్సీ కాలంలో 160 ఎకరాల భూమి సేకరించబడింది. ఆ భూమి పట్టాలకు ఇవ్వబడిన భూమి, ఇప్పుడది ఐడిల్‌గా పడి వుంది. ఎప్పుడూ ఫ్యాక్టరి ప్రారంభింపబడేది ముఖ్యమంత్రి గారు చెప్పలేదు. త్వరలో ప్రారంభిస్తే ఫరవాలేదు. సంవత్సరాల తరబడి కాలయాపన జరిగే పక్షంలో ఆ భూమిని వారికి తిరిగి ఇస్తే వారు దున్నుకొంటారు. ఫ్యాక్టరి వచ్చినప్పుడు తిరిగి ఇస్తారు. కనుక ఇదివరకు సాగు చేసుకున్నవారికి ఫ్యాక్టరి వచ్చేవరకూ టెంపొరరిగా సాగు చేసుకోటానికి ఆ భూములను ఇస్తారా ?

డా. యం చెన్నారెడ్డి :— నేను బి.సి. లకు సమాధానం చెబుతూ ప్రాజెక్టుకు ఆర్థిక సహాయం చేసే విషయమై భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు నుండి ఆమోదం అందిన వెంటనే పని చేపట్టుతుందని చెప్పాను. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు బ్యాంకు నుండి లోన్ తీసుకొని పని చేయవలసి వుంటుంది. అది ఈ స్కీము యొక్క ప్రాతిపదిక. ఇందుకు కొన్ని సంవత్సరాలుగా భూమి తీసుకొనడంలో, వివరాలు సేకరించడంలో, ప్రాజెక్టు తయారు చేయడంలో కొంత కాలయాపన జరిగింది అందువల్ల మొట్టమొదటి ఎస్టిమేట్స్ కన్నా మించి 44 కోట్ల వరకూ పెరిగింది. ఇది ఎక్కువగా వుంది కనుక ఎకనమైజ్ చేయాలనే సూచన చేయబడింది. దానిని 33 కోట్ల వరకూ తగ్గించబడింది. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంకువారు 76లో 70లో ఒక తేదీ కూడా ఏర్పాటు చేసుకున్నారు. ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్ టీమ్ వారు హైదరాబాదుకు వచ్చి చర్చించాలనుకున్నారు. ఈ లోగా దురదృష్టవశాత్తూ గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు మొత్తం దేశంలో ఇది అవసరమా. టైర్, ట్యూబ్స్ ఉత్పత్తి ఏ విధంగా పెరుగుతున్నదనే విషయాలు రివ్యూ చేయడం మొదలుపెట్టారు. దానితో ఆ టీమ్ రావడం ఆపేశారు. మరొక దురదృష్టం ఏమిటంటే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు చేసిన రీడింగ్ అదనంగా టైర్ అండ్ ట్యూబ్స్ అవసరం లేదని చెప్పిన మాట అందువల్ల ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంకు వారు ఈ సరిస్థితిలో

మేము సహాయం చేయలేము అని చెప్పారు బ్యాంకు అధ్యక్షుడు విదేశాలకు వెళ్ళారు. రిపోర్టు మాకు 5-6-1978 నాడే అందింది వారు ఈ మాసం అంతానికి, వారం రోజుల్లో ఇస్తారని అనుకుంటున్నాము. వారు వచ్చిన తరువాత వారితో మాట్లాడిన తరువాత కాని ఏమి చేయవలసి వుంటుందో చెప్పలేము.

జి. శ్రీ ఎ. రత్తయ్య :-అంతవరకు తాత్కాలికంగా ఇదివరకు దున్నుకున్న వారికి తిరిగి ఆ భూములను ఇస్తారా? 8-40 a. m.

డా యం. చెన్నారెడ్డి :—కన్వేయర్ లెటర్ ఆఫ్ ఇంటెంట్ వచ్చింది. అది 10 కోట్ల రూపాయల అంచనాతో చేసేదిగా వుంది. అది కూడా పరిశీలనలో వుంది ఈ రెండూ పరిశీలించేటంత వరకూ భూమిని సాగుకు ఇస్తే బాగుండేదేమో, అయినా గౌరవసభ్యులు చెప్పిన విషయం గురించి ఒకవేళ వారికి ఇచ్చినా అవసరం వచ్చినప్పుడు వాపసు తీసుకోడానికి ఇబ్బంది వుండదని కలెక్టరుకు విశ్వాసం వుంటే అలా చేయటానికి నాకు అభ్యంతరం వుండదు. కలెక్టరును కనుక్కుంటాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి (వెంకటగిరి) : - ఇదివరకు వ్యవసాయం చేసుకుంటున్న వారికి ఆ భూములను తిరిగి ఇవ్వడానికి వీలులేకపోతే ఆల్టర్ నేటివ్‌గా మరొక చోట భూములు ఇప్పించడానికి ఏర్పాట్లు చేస్తారా ? టైర్ల ఫ్యాక్టరీని స్థాపించాలనే నిర్ణయానికి ప్రభుత్వం వచ్చిందా ? వస్తే సివిల్ వర్క్స్ ఎప్పుడు ప్రారంభిస్తారు?

డా. యం. చెన్నారెడ్డి :- నేను ఆ కథ అంతా చెప్పాను. ఇండస్ట్రియల్ డెవలప్ మెంట్ బ్యాంకు అధ్యక్షుడు రాగానే వారితో సంప్రదించిన తరువాత కొని మొత్తం పిక్చర్ మన ముందుకు రాదు. అది వచ్చేవరకూ నేను ఏమీ చెప్పలేను. ఈ భూములు తీసుకొని చాలా సంవత్సరాలు అయిందేమో రిహాబిలిటేషన్ వివరాలు ఇప్పుడు నా వద్ద లేవు ఇంతవరకూ వారికి ఇవ్వకపోతే వారికి పరిహారం ఇవ్వటానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది.

శ్రీ పి. సుబ్బయ్య (మార్కాపురం) :-ఈ ఫ్యాక్టరీకి ఆర్. టి. సి. వారు 9 కోట్ల రూపాయల వరకూ ఆర్డర్ ప్లేస్ చేస్తామని చెప్పారు. ఇతర రాష్ట్రాల నుండి 10 పర్సంట్ కొంటామని ఆఫర్స్ వచ్చాయి. దీనికి మార్కెటు లేదని చెప్పడంలో అర్థం లేదు. దీనిలో ఫెర్నాండెజ్ గారి ప్రభావం ఏమైనా వుందా?

డా. యం. చెన్నారెడ్డి .—ఇది ఆయన చేసింది కాదు. రెండు సంవత్సరాలకు పూర్వమే లోకల్ విషయమని కాకుండా మొత్తం దేశం మీద టైర్స్ ట్యూబ్ ఫ్యాక్టరీలు అనేకం వున్నాయి............

శ్రీ పి. సుబ్బయ్య :—ఆర్. టి.సి. ద్వారా 9 కోట్లు యిస్తున్నారు.

డా. యం చెన్నారెడ్డి :—మనము యిచ్చేదానికే మార్కెటు ఐసోలేట్‌గా వుండదు. దేశానికి యిన్ని కోట్ల టైర్లు కావాలన్నప్పుడు అంతవరకు తయారయితే అందులో ఆర్ టి.సి. అవసరం యిమిడి ఉంటే వుండేట్లు అప్పుడు కేంద్ర ప్రభుత్వం ఆలోచించే పద్ధతి వుంటుంది. మేము దీనిని సమర్థించడం గాని అర్పించడం గాని కాదు, జరిగింది మనవి చేస్తున్నాను వివరాలు అయిదవజూన్ నాడు వచ్చాయి. ఆ వివరాలను పరిశీలించిన తరువాత ఏమైనా ఒక అభిప్రాయానికి రావడానికి వీలు వుంటుంది.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) :—అధ్యక్షా, మన దేశంలో వున్నటువంటి ఒక పబ్లిక్ సెక్టరు ఫ్యాక్టరీ, టైర్స్ అండ్ ట్యూబ్ ఫ్యాక్టరి, దానిని ఎగ్గొట్టడానికి దేశములో డన్‌లాప్ వగైరా మల్టీ నేషనల్ కంపెనీల ప్రెషరు వుందనిపిస్తున్నది దాని మీద రాష్ట్ర ప్రభుత్వం బలీయమైనటువంటి చర్య తీసుకొని అది ఫ్రిక్టీపై అయ్యేట్లు చూస్తారా ?

డా. యం. చెన్నారెడ్డి :— సభ్యులు చెప్పినటువంటి ఎప్రెహెన్సనును నేను కాదు అని చెప్పే స్థితిలో ఎందుకు లేను అంటే ఒక కమిటీని పెట్టారు అందులో ఎంతో మంది ప్రభావం పడి వుంటుంది. ఫ్యాక్ట్సు అండ్ ఫిగర్స్ మొత్తము ఎదురుగా వున్నాయి గాబట్టి మొత్తం వివరాలు పరిశీలన చేయటానికి వచ్చిన నివేదిపై ప్రభుత్వం తప్పకుండా ఆలోచన చేసి ఐ. డి. బోర్డు అధ్యక్షుడితో —ఫైనాన్సింగు చైర్మన్ మాట్లాడడానికి ముందు చర్యలు ఏమైనా తీసుకోడానికి వీలు అవుతుందేమో చూస్తాను.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు (ఉయ్యూరు) : – ఆ కంపెనీవారు ఎవరైనా సావనీరుకు, ప్రకటనలు గాని విరాళాలు గాని ఏమైనా యిచ్చారేమో ముఖ్యమంత్రిగారు తెలియజేస్తారా ?

డా. యం. చెన్నారెడ్డి :—ఏమో. కాని 15 లక్షలు ఖర్చు అయింది. దాని వివరాలు నా వద్దలేవు ఎప్పుడైనా యిచ్చి వుండవచ్చు. ఇవ్వలేదని చెప్పలేను. 15 లక్షల ఖర్చు వివరాలు నా వద్ద లేవు

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :—తరువాత తెలియపరుస్తారా ?

Dr. M. Channa Reddy .—I will take notice.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :—అధ్యక్షా, ఇంత ప్రధానమైనటువంటి పరిశ్రమను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాలని అభిప్రాయపడి తరువాత యీ రిపోర్టు కారణంగా అనేక అనుమానాలు వచ్చిన సందర్భములో కేంద్ర ప్రభుత్వ దృష్టికి స్పష్టంగా తెచ్చారా ? కేంద్ర ప్రభుత్వం పరిశీలించి దానిపైన తమ నిర్ణయం తెలపడానికి అవకాశం వుంటుందిగదా.

డా. యం. చెన్నారెడ్డి :—1976 చివరన అనుకుంటాను. ఆల్ ఇండియాలో రెవ్యూ కమిటీని ఏర్పాటు చేసుకొని దేశములో కెపాసిటి ఎంత వుంది అవసరం ఎంత వుంది అని ప్రతి సెక్టరులో రెవ్యూ చేస్తూ వుంటారు, బాగా ప్రొడక్షన్ పెరిగిపోతే మార్కెటు లేకుండా యిబ్బంది కలిగితే యిండస్ట్రీ దెబ్బతింటుంది. అందుకని రెవ్యూ న్యాయంగా యథార్థంగా జరుగవలసిందే. ఎవరైనా చేస్తారు. అది సరిగా చేశారా లేదా దానిమీద ఆర్గ్యుమెంట్సు చేయడానికి వుందా అంటే యిందాక రెండు మూడు పర్యాయాలు మనవిచేసినట్లుగా తరువాత చెప్పడానికి గాని వీలుండదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి (కమలాపూర్) :—అధ్యక్షా, యీ ప్రాజక్టు ప్రిపేరు చేసేప్పుడు మార్కెటు సిట్యుయేషను స్టడీ చేయకుండా ఎందుకుచేశారు ? దానిమీద 15 లక్షలు ఎందుకు ఖర్చుపెట్టారు ? దానికి ఫారిన్ ఎక్స్‌పోర్టు వుందా అది స్టడీచేశారా ? గవర్నమెంటు ఆఫ్ యిండియాకు సంబంధించి గాకుండా అదనంగా స్టేటు గవర్నమెంటు

మార్కెటు సిట్యుయేషనును స్టడీ చేయలేదా? మీరు కూడ యిండస్ట్రీస్ మంత్రిగా వుండిరిగదా.

డా. యం. చెన్నారెడ్డి :- అధ్యక్షా, నేను యిండస్ట్రీస్ మినిస్టరుగా వున్ననాడు యీ సిథ మొదలు కాలేదు. ఆ తరువాత మొదలు అయింది. ఎవరు మొదలు పెట్టినా యిప్పుడు నేను తప్పించుకోవాలని చూడడం లేదు మీరుకూడ అన్నారు అని చెబుతున్నాను. 1972 లో యీ సిథ మొదలు అయింది. ఇవి అన్ని చూచి కారణాలు వెదికి ఎవరిమీద దోషం పెట్టాలనే ఉద్దేశం లేదు. కాని మందకోడిగా జరుగుతున్నది. ప్రపంచం చాలా తీవ్రముగా ముందుకు పోతున్నది. మనమూ అంత తీవ్రంగా పోతే తప్ప తట్టుకోలేము ఈ ప్రపంచ పోటి గబాగబా పోతున్నది. రెప్యూచేసే పరిస్థితి వచ్చింది గాబట్టి యిప్పుడు పరిస్థితి ఎదుర్కోవలసి వచ్చింది. 8-50 a.m.

శ్రీ సి. సుందరయ్య (గన్నవరం) :—అధ్యక్షా ఆ పరిశ్రమ సందర్భములో రెండు ఏండ్లనాడు అక్కడ భూములు సాగుచేసుకునే రైతులను తొలగించడం జరిగింది. 76 వ సంవత్సరములో వేయి కుటుంబాలు ఎఫెక్టు అయినాయి. ఆ పరిశ్రమ నిర్ణయం అయ్యేవరకు ఎన్ని ఏండ్లు పడుతుందో మీరు చెప్పలేరు, నేను చెప్పలేను. ఈ పరిస్థితులలో వారు కోరేది ఏక్ సాల్ వ్యవసాయం క్రింద ఆ భూములు యివ్వమని పిటిషను పెట్టుకున్నారు. దానికి ఏ మంత్రి కలక్టరు అబ్జక్షన్ పెట్టకూడదు నష్టపరిహారం లేదు. పరిశ్రమ ఆరంభించేదాకా సంవత్సరం సంవత్సరము వ్యవసాయం చేసుకొని జీవించడానికి అభ్యంతరం ఉండకూడదు. ప్రభుత్వం ఆ రకంగా ఆర్డర్సును పంపిస్తుందా?

డా. యం. చెన్నారెడ్డి :—గౌరవ సభ్యులు చెప్పింది సబబుగానే వుంది. ఇక్కడ పూర్తి వివరాలు తెలుసుకోకుండా చెప్పడం బాగుండదు. స్థానిక కలక్టరు నుండి రిపోర్టు తెప్పించుకొని ఏ యిబ్బంది లేకుంటే యివ్వమని చెప్పడానికి అభ్యంతరం లేదు.

( Qn. No. 33 was not put. )

REORGNISATION OF CONSTITUENCIES FOR TEACHERS AND GRADUATES IN TELANGANA AREA

54–

*53 Q.—Sarvasri M. Omkar, N. Raghava Reddy and A. Laxminarayana :-Will the Minister for Minor Irrigation be pleased to state :

(a) whether it is a fact that there is a constituency for teachers and also for graduates at the rate of one district (i.e. Krishna) and 2 to 3 districts each in coastal and Rayalaseema area ;

(b) whether it is also a fact that there is a constituency for teachers and graduates for 5 districts in Telangana areas , and

(c) whether there is any proposal with the Government to refer to the election commission for the reorganisation of these constituencies in Telangana area ?

శ్రీ సి. దాస్ (చిన్నతరహా నీటి పారుదల శాఖామంత్రి) :—(ఎ) కృష్ణా ఉపాధ్యాయుల నియోజక వర్గంలో కృష్ణాజిల్లా మాత్రమే చేరి ఉన్నది. కాని కేవలం కృష్ణా జిల్లాకు మాత్రమే పట్టభద్రుల నియోజక వర్గం ఏర్పడలేదు. సర్కారు జిల్లాల దక్షిణ పట్టభద్రుల నియోజక వర్గంలో కృష్ణా గుంటూరు, ప్రకాశం జిల్లాలు చేరి వున్నాయి. కోస్తా, ఆంధ్ర మరియు రాయలసీమ ప్రాంతాలలోవి ఉపాధ్యాయుల, పట్టభద్రుల నియోజక వర్గాలు సాధారణంగా రెండు, మూడు జిల్లాలకు విస్తరించి వుంటాయి.

(బి) తెలంగాణా తూర్పు ఉపాధ్యాయుల నియోజక వర్గంలో ఆరు జిల్లాలు అంటే నల్గొండ, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలు ఉన్నాయి కాగా తెలంగాణా పట్టభద్రుల నియోజక వర్గంలో 8 జిల్లాలు అంటే మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం, వరంగల్, మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాదు జిల్లాలు చేరి ఉన్నాయి.

తెలంగాణా పశ్చిమ ఉపాధ్యాయుల నియోజకవర్గంలో హైదరాబాదు, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాలు వున్నాయి.

హైదరాబాదు పట్టభద్రుల నియోజకవర్గంలో రెండు స్థానాలున్నాయి.

(సి) అట్టి ప్రతిపాదన ఏదీ లేదండీ

శ్రీ యం. ఓంకార్ (నరసంపేట) :—అధ్యక్షా, నా ప్రశ్న ఇలో ఇక్కడ కూడ విస్తీర్ణం చాలా ఉంది. పట్టభద్రుల నియోజకవర్గములో 8 జిల్లాలు, ఉపాధ్యాయుల నియోజకవర్గములో 6 జిల్లాలు ఉన్నాయి, కాబట్టి యీ విస్తీర్ణమును తగ్గించడానికి యిక్కడ కూడ జిల్లాకు ఒక నియోజకవర్గమో లేక రెండు జిల్లాలకు ఒక నియోజకవర్గమో ఉండేట్లు పునర్వ్యవస్థీకరణ చేయడం విషయమై పునరాలోచన చేస్తారా ?

శ్రీ సి. దాస్ :—అధ్యక్షా, ప్రస్తుతం అటువంటి పునరాలోచన లేదని ఇదివరకే చెప్పాను.

శ్రీ యం ఓంకార్ :—ఉపాధ్యాయుల నుండి గాని పట్టభద్రుల నుండి గాని మీ వద్దకు అనేక రిప్రజెంటేషన్సు వచ్చాయి. విస్తీర్ణం చాలా ఎక్కువగా వుండడం మూలంగా పని చేసుకోడములో, ఎలక్షన్సు అయిన తరువాత కూడ సేవ చేసే విషయములో చాలా యిన్‌కన్‌వీనియంట్‌గా ఉంది. ఇప్పటికయినా పునరాలోచన చేయండి.

శ్రీ సి. దాస్ :—ఆలోచిస్తాము.

శ్రీ కె. వెంకట్రామయ్య (గుత్తి) :—పట్టభద్రులకు, ఉపాధ్యాయులకు ఎలా గయితే నియోజకవర్గాలున్నాయో అలాగే టాక్స్‌పేయర్స్ తరపున ఏదైనా నియోజక వర్గము ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ సి. దాస్ :—అట్టి ఆలోచన లేదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—నియోజకవర్గము ఏర్పాటు చేయడం విస్తీర్ణం బట్టి వుంటుందా ? లేక నెంబరు ఆఫ్ ఓటర్సును బట్టి వుంటుందా ? రెండవది, ఇంతవరకు

వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా ఉండగా టీచర్స్ నియోజకవర్గము తీసివేయడానికి సిఫారసు చేశారు. దానిపైన పైరవి ఏమి అయింది ?

శ్రీ సి. దాస్ :—సెపరేట్ క్వశ్చన్.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—విస్తీర్ణమును బట్టి ఉంటుందా లేక నెంబర్ ఆఫ్ ఓటర్సును బట్టి ఉంటుందా ? దానికి సమాధానము చెప్పండి.

శ్రీ సి. దాస్ :—నెంబర్ ఆఫ్ టీచర్సును బట్టి ఉంటుంది.

శ్రీ పి జనార్ధనరెడ్డి :—ఇదివరకు యిక్కడ మూడు వేల ఓటర్సు ఉండేవారు, ఇప్పుడు 28 వేలకు పెరిగింది. అందుకని విభజించి మూడు నాలుగు నియోజకవర్గాలు చేయవలసి ఉంటుంది.

శ్రీ సి. దాస్ :—ఆలోచిస్తాము.

Dr. M. Chenna Reddy:—The total number of Members to be elected from the constituencies is limited.

శ్రీ ఎస్. అళ్వార్‌దాస్ (విశాఖపట్టణము-1) :—అధ్యక్షా, టీచర్సు, గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గాలకు సంబంధించిన ఓటర్సును ప్రభుత్వము ఎన్‌రోల్ చేయడం లేదు.

మిస్టర్ స్పీకర్ :—ఇది తెలంగాణాకు సంబంధించింది.

Sri S. Alwar Das :—I belong to the entire State as a Legislator.

Mr. Speaker :—Nobody denied it.

శ్రీ ఎస్. అళ్వార్‌దాస్ :—జనరల్ ఎలక్షన్సులాగే ప్రభుత్వమే ఈ ఓటర్సును ఎన్‌రోల్ చేస్తే ఓటర్సునుబట్టి కాన్‌స్టిట్యూయన్సీలు చేయడానికి అవకాశం ఉంటుంది. అది సరైన పద్ధతికూడా. ఇప్పుడు చాలా మాల్ ప్రాక్టీసెస్ జరుగుతున్నాయి. అందుచేత ప్రభుత్వం ఇటువంటి ప్రయత్నం చేస్తుందా ?

Wherever there are voters, will the Government themselves, as they are doing for general elections, divide the constituencies rationally ?

శ్రీ సి. దాస్ :—ప్రభుత్వమే ఉపాధ్యాయులను ఎన్‌రోల్ చేయాలంటే ఆలోచించవలసి ఉంటుంది.

శ్రీ పి. సుందరయ్య :—అధ్యక్షా, తెలంగాణా పట్టభద్రులు కాన్‌స్టిట్యూయన్సీలు కాని ఉపాధ్యాయ కాన్‌స్టిట్యూయన్సీలు కాని పరిమితం అని శాసనం ఉంది. ఆ శాసనం క్రింద నలుగురు పట్టభద్రులు రావలసి ఉంది. కాబట్టి మొత్తం తెలంగాణాను చూసు 9-00 a.m.

కాని సమానంగా, సరిగా కాన్‌స్టిట్యుయన్సీలను విభజిస్తారా? ఇప్పుడున్నటువంటివి సంఖ్యనుబట్టి, టీచర్సునుబట్టి సమానంగా ఉందా? దీనిని అనుసరించి కాన్‌స్టిట్యుయన్సీలు సమానంగా సరిగా చేస్తారా లేదా?

శ్రీ సి. దాస్ :—ఈ కన్‌స్టిట్యుయన్సీలు 1974 లో ఫిక్సు చేసారు. అందు చేత ఇప్పుడు మళ్ళీ పునరాలోచన చేయడానికి అవకాశం లేదు.

శ్రీ పి. సుబ్బయ్య :—అది కాదు నా ప్రశ్న. మన కన్‌స్టిట్యూషన్ ప్రకారం నాలుగు కాన్‌స్టిట్యుయన్సీలు ఉన్నప్పుడు—అంతెల గాజాలు ఇచ్చినప్పుడు తెలంగాణా పట్టభద్రులను దృష్టిలో పెట్టుకొని—పట్టభద్రులు కాని టీచర్సు కాని సమానంగా ఉండేట్లు ఆలోచిస్తారా? 6 జిల్లాలలో ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నారు. 3 జిల్లాలలో ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నారు అని లెక్కవేసి ఉన్నవారిని బట్టి ఆ నాలుగు కాన్‌స్టిట్యుయన్సీలను సమానంగా విభజిస్తారా?

శ్రీ సి. దాసు :—వారు చెప్పిన సలహాను ఆలోచన చేస్తాము.

Sri P Subbiah :—The State Government has to recommed to the Centre. మీరు ఏమీచేయలేరు. అది సెంట్రల్ సబ్జక్టు కాబట్టి సభ్యులు చెప్పినట్లు కాన్‌స్టిట్యుయన్సీలను చేయాలంటే ఇవన్నీ తీసుకొని సెంట్రల్ గవర్నమెంటుకు సిఫార్సు చేసి ఆ విధంగా చేయాలి.

శ్రీ సి. దాసు :—ఎలక్షను కమీషను నిర్ణయించాలి. అందుకే ఆలోచిస్తాము అన్నాను.

## Quantity of Arrack Supplied to the Contractors during 1976-77 and 1977-78.

35—

*260 Q.—Sri S. Jaipal Reddy :—Will the Minister for Excise be pleased to state.

(a) the total quantity of arrack supplied to arrack contractors in the State during 1976-77 and 1977-78 ;

(b) the rate at which the arrack is sold ; and

(c) the total rents collected by the Government during 1976-77 and 1977-78?

శ్రీ పి. గంగారెడ్డి :—(ఎ) 30 యు. పి సారా లెక్కన కంట్రాక్టర్లకు సరఫరా చేసిన సారాయి పరిమాణం ఈ దిగువన తెలియ చేయబడినది

1976–77 — 6,15,61 431 బి. ఎల్.

1977–78 — 3,34 38,137 బి. ఎల్.

(1978 మార్చి అంతం వరకు)

(బి) 30 యు. పి. సారాయికి రూ. 4.07

60 యు పి. సారాయికి రూ. 2.39

| (సి) సంవత్సరం | సారాయి దుకాణాల సంఖ్య | వసూలైన వార్షిక అద్దెలు. (రూ. లక్షలలో) |
|---|---|---|
| 1976-77 | 13,809 (వేలం వేయబడిన దుకాణాలు) | 4,666.45 |
| 1976-77 | 108 (ఆదివాసీ సారా సహకార సంఘాలు) | 17.97 |
| 1977-78 | 14,154 (వేలం వేయబడిన దుకాణాలు) | 5,517.16 |
| 1977-78 | 170 (ఆదివాసీ సారా దుకాణాలు) | 31.58 |

Sri S. Jaipal Reddy (Kalwakurthi): — During the year 1976-77, Rs. 6 crores and odd B.L. was supplied to the Contractors whereas they got Rs. 46 crores. In 1977-78, they supplied Rs. 3 crores BL as against which they got Rs. 55 crores and odd. What I am not able to understand is, how they got more money for less supply of arrack. Does it not mean that our Government is interested more in getting revenue than regulating excise business ?

శ్రీ పి. గంగారెడ్డి :— 1977-78 ఇంకా పూర్తి కాలేదు. అందుకే మార్చి ఆఖరువరకు అన్నాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :- 1977-78వ సంవత్సరం పూర్తి అయింది.

శ్రీ పి. గంగారెడ్డి :- ఎక్సయిజ్ ఇయర్ పూర్తి కాలేదు. ఎక్సయిజ్ ఇయర్ అంటే సెప్టెంబరు నెలాఖరు వరకు ఉంటుంది. ఫస్టు అక్టోబరు నుంచి సెప్టెంబరు నెలాఖరువరకు ఉంటుంది.

శ్రీ ఘాట్టం శ్రీరామమూర్తి (పరవాడ) :- ఇప్పుడు మంత్రిగారు ఎక్సయిజు సంవత్సరం సెప్టెంబరుకు అంతమగుతుందని చెప్పారు. 1978 మార్చి ఆఖరుకు సప్లయి చేసినటువంటి 3,84,38,187 బల్క్ లీటర్సుకు 5,517.16 లక్షలు వచ్చిందని, 1976-77 సంవత్సరంలో 6,05,64,431 బల్క్ లీటర్సుకు 4666.45 లక్షలు వచ్చిందని చెప్పారు. ఇంత తేడా ఎందుకు వచ్చింది ?

శ్రీ పి. గంగారెడ్డి :—ఆదాయం సంవత్సరానికి లెక్కపెట్టి చెబుతారు. మంత్రి రెంటల్సు ఉంటాయి కాబట్టి. ఆ మంత్రి రెంటల్సును సంవత్సరానికి లెక్క కట్టి 55 కోట్ల రూపాయలు సంవత్సర ఆదాయమని నేను చెప్పాను.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—1976-77 సంవత్సరంలో మొత్తం రెంటలు ప్రభుత్వం వసూలు చేసింది అంటే మీరు సప్లయి ఎంత చేశారు ? ఆ పిరియడ్‌కు సంబంధించిన కలక్షనా ? సప్లయి చేసిన పిరియడ్ కాకుండా మొత్తం సంవత్సరానికి వచ్చిందా ?

శ్రీ పి. గంగారెడ్డి :—ఇక్కడ చూపించిన ఫిగర్సు సంవత్సరానిది.

శ్రీ గౌతు లచ్చన (సోంపేట) :—మార్చి 31వ తేదీకి అర్ధ సంవత్సరం అయింది. అర్థ సంవత్సరానికి సప్లయి చేసిన సారా తక్కువ, వచ్చిన ఆదాయం ఎక్కువ. 1976–77కు మొత్తం సంవత్సరానికి వచ్చిన ఆదాయంలో పోల్చి చూస్తే ఇది ఎక్కువ అవుతున్నది. అర్థ సంవత్సరానికే, ఎందుకు ఎక్కువ అవుతున్నది. అన్నది ప్రశ్న. దానికి జవాబు చెప్పమని కోరుతున్నాను.

శ్రీ పి. గంగారెడ్డి :—ఇది తప్పుతో సంవత్సరం ఆదాయం చూపించారు. ఈ రెంటల్సు ఫిక్సు ఉన్నాయి కాబట్టి. పొరబాటులో అయింది. 6 మాసాలకు కావాలంటే దానిని భాగించి ఇప్పుడే చెబుతాను.

మిస్టర్ స్పీకర్ :—ఒక సంవత్సరానికి అంతా కూడా 6 లక్షల చిల్లర పి.ఎల్ సప్లయి చేస్తే 46 కోట్లు మాత్రమే వచ్చింది. ఈతడవ 3 లక్షల 34వేల పి.ఎల్‌స్ వస్తే 55 కోట్లు వచ్చింది. 6 నెలలకే 55 కోట్లు వచ్చింది. పోయిన సంవత్సరం
9-10 a. m. మొత్తం సంవత్సరానికి 40 కోట్లే వచ్చింది. ఎందుకు ఈ తేడా వస్తోంది.

శ్రీ పి. గంగారెడ్డి :—ఇక్కడ ఫిగర్సు తప్పు ఇచ్చారు. క్రిందటి సంవత్సర వచ్చిన ఆదాయం 46 కోట్లు 66 లక్షలు 45 వేలు ఈ సంవత్సరం రెంటల్సు లెక్కకట్టి సంవత్సరానికి వచ్చే ఆదాయం చూశారు. 6 మాసాలకు చూస్తే 28 కోట్ల 85 లక్షలు అవుతుంది. ఎందుకంటే ఇవి ఆక్షన్ అయిపోతాయి. కాబట్టి ఇంత ఫిగర్ వస్తుందని చూపించారు.

శ్రీ ఎస్. ఎన్. ఎన్. రెడ్డి (విశాఖపట్నం) - అరక్ కంట్రాక్టర్సుకు ప్రభుత్వం సప్లయి చేసే ధరలను నిర్ణయించారు. కానీ ఆ కంట్రాక్టరు వినియోగదారుకి ఏ ధరకు అమ్మాలి అనే దానిని మాత్రం ప్రభుత్వం నిర్ణయించలేదు, కనుక కంటాక్టరు తన ఇష్టం వచ్చిన ధరకు అమ్ముకొని, పేదవారిని లూటీ చేసి, అక్రమవ్యాపారం చేసి డబ్బు సంపాదించుకుంటున్నాడు కానీ ఆ ధర నిర్ణయించడానికి పరోక్షంగా ప్రభుత్వ బాధ్యత కాబట్టి దానిని కూడా ప్రభుత్వం నిర్ణయించవలసిన అవసరం ఉంది లేకపోతే కంటాక్టర్సు వాళ్ల ఇష్టం వచ్చినట్లుగా 76–77లో 1 రుకి అమ్మినవి 77-78లో రూపాయిన్నరకి, 78-79లో 2 రు.కు అమ్ముతున్నారు. కాబట్టి ఆ ధరను కూడా ప్రభుత్వము వారే నిర్ణయించాలి. ఎక్సయిజ్ సంవత్సరం అక్టోబరు మొదటి నుంచి ప్రారంభం అవుతుంది. అచాబ.క 1 నుంచి ఎగ్రిమెంట్ వ్రాసుతుంటారు. 2వ తేదీ నుంచి షాపులు తెర్చోరును అక్టోబరు 2 మహాత్మా గాంధీ పుట్టినరోజు కాబట్టి అది మంచిది కాదు రుస్తా ఈ ఎక్సయిజ్ సంవత్సరాన్ని మార్చడానికి ప్రభుత్వం ఏమన్నా ఆలోచిస్తుందా ?

శ్రీ పి. గంగారెడ్డి :- ఇప్పుడు ఉన్న రూల్సు ప్రకారం కంట్రాక్టరును ఈ ధరకు అమ్మాలని నిర్ణయించే వీలులేదు. వారి ఇష్టం వచ్చిన ధర పెట్టుకో వచ్చు. మొదటి అక్టోబరు నుంచి ఎందుకు పెడుతున్నారంటే అప్పటి నుంచి ఫసిలీ సంవత్సరం ప్రారంభం అవుతుంది. అది నిజాం కాలం నుంచి నడుస్తున్నది రెండవ తేదీ గాంధీజీ పుట్టిన రోజు కాబట్టి ఆరోజు షాపులు అన్నీ బందు చేస్తారు. కాబట్టి ఈ ఫసిలీ సంవత్సరం మార్చవలసిన కారణం ఏమీ లేదు.

Sri S. Jaipal Reddy:— With the figures available, we can say that the Excise Contractors are sought to boot–legging and the Excise Contractors are licenced boot-leggers.Our Government,instead of issuing licence for regularising the excise business through the contractors it is issuing licence for boot-legging. Therefore, I request the Government to see that the liquor is supplied to the Contractor on a lower rate and of good quantity. This is the only way by which you can regularise the excise business.

శ్రీ పి. గంగారెడ్డి :— బూట్ లెగ్గింగ్ అన్నిచోట్ల లేదు. ఎక్కడైనా ఉంటే మేము బుక్ కూడా చేస్తున్నాము. ఎక్కువ సంఖ్యలో అరక్ ఇవ్వాలని చెప్పిన దానికి మాకు ఆక్షేపణ లేదు ప్రొహిబిషన్ పాలసీనిబట్టి ఎక్కువ అరక్ సప్లయి చేయకూడదని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఉన్నాయి. కాబట్టి షాపుల సంఖ్య తక్కు చేసుకోవాలని చూస్తున్నాము.

Sri S. Jaipal Reddy :—The Government is not trying to check the boot-legging. This is inherent in the policy of the Government itself.

Sri P. Ganga Reddy :—It is not correct. Sir.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :—ఈ సారావల్ల ప్రధానంగా నష్టపోతున్నది పేదప్రజలు. ఈ ఎక్సయిజ్ ద్వారా వస్తున్న ఆదాయంలో 80 శాతం వారి ద్వారావే వస్తున్నది. వారికి వచ్చిన కొద్ది ఆదాయం మళ్ళీ ఈ రూపంలో పోతున్నది. కాబట్టి ఎక్సయిజ్ డ్యూటీ తగ్గిస్తారా ? ఇందాక ఎట్లా పెరిగింది అన్నారు. మీ ఉద్యోగస్తులే ఈ పాటదార్ల మధ్య విపరీతమైన పోటీలను ప్రోత్సహిస్తున్నారు. వెనుకటికి ఆ వృత్తి చేసుకునే వాళ్ళు పోయారు. ఇప్పుడు ఎమ్. పి. లు. జిల్లా పరిషత్తు చైర్మన్‌లు సమితి ప్రెసిడెంటులు, ఎమ్. ఎల్. ఏలే ఈ వ్యాపారం చేస్తున్నారు. వాళ్ళు ఎంత డబ్బుయినా పెట్టి బ్లాక్ మనీని వైట్ మనీ చేసుకుంటున్నారు. కాబట్టి ఎక్సయిజ్ డ్యూటీ తగ్గించడం ఒకటి. రెండవది ఈ పాటదార్ల మధ్య పోటీని పెట్టి ప్రభుత్వానికి ఆదాయం రావడమే చూసుకుంటున్నారు కాని దాని ప్రభావము పేద వినియోగదార్ల మీద పడుతుందనే విషయం మీరు ఆలోచించడం లేదు. కాబట్టి దానిని ఆలోచించి తగిన నిర్ణయం తీసుకుని మార్పులు చేయమని కోరుతున్నాను.

## Police Bandobust Made During Election In Parvathipuram Constituency

36—

*2 (K) Q.—Sri Ch. Parasuram Naidu :—Will the Minister fo Home be pleased to state :

(a) whether police bandobust of a van-full of police force is provided to Sri Vasireddi Krishnamurthy Naidu, the official congress candidate for election from the Parvathipuram Assembly constituency through out all his tour of the villages and town of the constituency and during all the electioneering time ;

(b) whether the Ex-Minister was not at all discharging any ministerial function while canvassing as a candidate;

(c) whether the police bandobust state above was continued inspite of protest by the opposite candidate and the Deputy Superintendent of police defied the opposite candidate to complain to whomever he likes, although he was told that it is having terrorising effects on the people ?

The Minister for Home (Sri M.M. Hashim) : —

(a) No Sir. Only a guard was provided when he halted at Parvathipuram and other places as is usually done in the case of Ministers.

(b) Some files were circulated to Minister (Medium—Irrigation) and seen by him between 9-2-1978 to 21-2-1978.

(c) Does not arise in view of answer to clause (a)

Sri Ch. Parasuramanaidu (Parvathipuram):— Mr. Speaker Sir, The hon. Minister is contradicting me on a question of fact that a mere guard was provided. I, as a Member of this House had put it in writing and it was referred to the Collector and all anthorities including Election Commission that wherever he (Mr. Krishna Murthy Naidu, Ex-Minister) went the van-full of police force accompanied him in his electioneering campaign. (I will the hon'ble Minister cause an enquiry whether a van-full of police force has been given to company him throughout his election? (2) whether such force can be provided to a person who was a Minister and a condidate in the election?

Sri M.M. Hashim:-Sir, as usual guard was provided. Now the hon'ble Member wants to know the size of the guard i.e.. the number of police personnel. I have mentioned that as usual guard was provided to the Minister and that guard might have gone to all the places the Minister visited. Wherever the Minister halted, guard was provided and the guard did not accompany him throughout the election campaign.

శ్రీ గౌతు లచ్చన్న:—ఆయనకు వేన్ ఫుల్ పోలీసు బందోబస్తు ఇచ్చారా అంటే గార్డు ప్రొవైడు చేశామన్నారు. గార్డు పోలీసు పెరసనెల్ కాదా? అటు

వంటప్పుడు నో' అని చెప్పడం తప్పు కాదా? గార్డు పోలీసు పెరసనెల్ క్రింద రాదా? వేన్ ఫుల్‌గా ఉన్నారా లేదా?

మిస్టర్ స్పీకర్ :—గార్డు డ్యూటీలో ఉంటే గార్డు, మిగతా అప్పుడు పోలీసు అంటారు.

శ్రీ గౌతు లచ్చన్న :—పోలీసు బందోబస్తు ఉపయోగించారా లేదా? వేన్‌ఫుల్ పోలీస్ ఫోర్సు ఉందా అంటే అబద్ధము అన్నారు. గార్డు ఉంది అన్నారు. ఇందులో కాంట్రిడిక్షను ఉన్నదని నా మనవి.

మిస్టర్ స్పీకరు :—నాకు తెలిసినంత మట్టుకు గార్డ్సు ఉంటారు. మామూలుగా వారిని పోలీసులు అంటారు.

శ్రీ గౌతు లచ్చన్న :—ఇప్పుడు ఫలానా వ్యక్తి మంత్రిగా కాకుండా ఎలక్షను కేండిడేటుగా కేంపెయిన్‌లో తిరుగుతూ ఉన్నప్పుడు పోలీసు బందోబస్తు ఇవ్వడం జరిగింది, జరిగిందా లేదా అంటె సమాధానము జరుగలేదని ఇచ్చారు. గార్డు ఇచ్చాము అన్నారు. అంటే మొదట చెప్పిన సమాధానము అబద్ధము అవుతుందా, కాదా? ఎంత మంది గార్డ్సు ఇచ్చారు. నా ప్రశ్న మీరు స్పీకరుగా ఆలోచించాలి కాని లాయరుగా చూడకూడదు. గార్డ్సు ఇవ్వడము పోలీసు బందోబస్తు అవుతుందా, కాదా?

Sri M. M. Hashim ;—Police Guard was provided to the Minister.

మిస్టర్ స్పీకరు :—మీరు పోలీసు బందోబస్తు ఇచ్చారా, లేదా?

Sri M. M. Hashim :—There was no special arrangement. As usual it was provided.

మిస్టర్ స్పీకర్:—ఎలక్షను అప్పుడు జరిగిన వ్యవహారము కాదా ఇది?

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:—మంత్రిగారు సమాధానము చెబుతూ గారు ప్రొవైడు చేశామని చెప్పారు. ఆ గార్డు మంత్రిగారు వెళ్లిన చోటికల్లా వెళ్లి ఉంటుందని అన్నారు. ఎన్నికలలో ఇటువంటివి జరగకూడదు కదా? అందుకు ఏ కి నో అనే బదులు ఏస్ అంటే బాగుంటుంది.

Sri M.M. Hashim;—Police Guard was provided whenever he halted.

శ్రీ ఎస్. ఆళ్వార్ దాస్ :—గార్డుప్రొవైడు చేశారు. మంత్రుల వెంట గార్డు వెళ్ళడము ఈ సందర్భములోనే కాకుండా ఇంకా ఎక్కడైనా జరిగిందా? Whether guard was provided at any other place?

Sri M.M. Hashim:—Here security was provided when he was halting at places and not while travelling.

Sri Ch. Parasuramanaidu:—Sir, the hon'ble Minister ignored to answer altogether. He has not answered 'C' at all. I have said that a protest was made to the Dy. Superintendent of Police and there was no denial of the fact that there was a van-full of police and it is also not disputed that only at places where he stopped, guard was provi- 9-20 a. m.

ded. I am questioning the hon. Minister whether an enquiry will be instituted to know the basic facts of the question? Here departmental officers have given information that only few persons accompanied him in guard at the halting places. I am speaking that throughout the election, they have accompanied the Minister. Because it is a question of honour of the House, will the hon. Minister get this matter enquired into to ascertain the facts?

Sri M.M. Hashim:—As I have already informed you, he was provided with guard as usual.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—మంత్రిగారు చెప్పిన దానిని బట్టి స్పష్టమైన సమాచారము వచ్చింది. వారి వెంట పోలీసు బందోబస్తు వెళ్లడము అన్నది ఎన్నికల రూల్సుకు వ్యతిరేకంగా జరిగిందా? ఇది ఎన్నికల చట్టానికి విరుద్ధంగా జరిగినట్లు కాదా? దీని మీద ఎంక్వైరీ చేస్తారా ?

Sri M. M. Hashim :—No.

Mr. Speaker :—Even then, you have provided some security arrangements to the Minister when he was on election tour

Sri M.M. Hashim :—Usually we have to provide some security arrangements to Ministers. Though he was a candidate, he was a Minister; so we have provided guard.

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు :—ఇది సామాన్యమైన విషయము కాదు. ఎన్నికలు స్వేచ్ఛగా శాంతియుతమైన వాతావరణములో జరగాలి. కాని మంత్రి గారికి ఎన్నికలకు పోలీసు బందోబస్తు ప్రోవైడు చేశారు. ఇప్పుడు జరిగిన ఈ అక్రమాన్ని గురించి ఎంక్వయిరీ చేయించి బాధ్యులైన వారి మీద కఠిన శిక్ష, తీసుకోడానికి ప్రభుత్వము ఆలోచిస్తుందా?

Sri M.M. Hashim :—Guard was provided where he halted.

(చాలా మంది సభ్యులు ప్రతిపక్షం నుండి లేచి మాట్లాడడం ప్రారంభించినారు)

శ్రీ వి. రంగారావు (బందరు) :—ఇది పాలసి మాటర్ ఇది తేలవలసిందే.

9-20 a. m.

Sri Ch. Parasuramanaidu:—It is a question which relates to the constitutional violation and the Government of the day had violated. It had provided a van-full of police to a candidate in the election. I am demanding an enquiry for the honour of the House. Is the Government prepared to hold an enquiry and uphold the honour of the House?

Sri M.M. Hashim:— Where is the question of enquiry? I am repeatedly saying that the guard was provided because he was the Minister.

(చాలా మంది సభ్యులు ప్రతిపక్షం నుండి లేచి అభ్యంతరం తెలియజేశారు)

శ్రీ ఎం. ఓంకార్ :—ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్. ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ. ఇది కాన్‌స్టిట్యూషన్ నిబంధనలకు కూడా విరుద్ధం, ఇక్కడ పోలీసు బందోబస్తు యివ్వబడింది, ఇదివరకు యీ విధంగా ఏ మినిస్టర్ కయినా

ప్రొవైడ్ చేయడం జరిగిందా? దీనిపై విచారణ జరిపిస్తారా? అని సభ్యులు అడిగారు. స్పీకర్ గారు-తమరు కూడా వారికి ఆ విషయం సూచనప్రాయంగా అందించారు. అయినప్పటికి మంత్రిగారు దానిని కఠినంగా త్రోసివేయడం ఆగౌరవం కలిగించే విషయం. ఇప్పటికయినా, మీ సూచనను పాటించి అయినా, మంత్రిగారు దీనిపై విచారణ జరిపించడానికి పూనుకుంటారా?

Sri M.M.Hashim: —I have accepted that police bondobust was given.

Sri M.Omkar:—It is violative to the norms of the Government.

Sri P. Sobhanadreswara Rao:–Is it the policy of the present State Government to provide security measures to the candidates even in the coming elections?

Mr.Speaker:—It is a hypothetical question.

Sri M.M. Hashim;-He was the Minister, (by chance he was the candidate also) security was provided to him but nothing else.

శ్రీ పి. సుందరయ్య :-మంత్రిగారు అభ్యర్థి అయినా గట్టిసెక్యూరిటి నిమిత్తం ఒకరినో ఇద్దరినో ఆఫీసర్ను మంచి రివాల్వర్ను యిచ్చి వేసుకుంటే మాకు అభ్యంతరంలేదు. అదిగాకుండ, బందోబస్తు గార్డు పేరుతో ఒక పోలీసు దళాన్ని ఎన్నికలు జరుగుతున్నప్పుడు, ఆయన వెళ్ళిన స్థలాలకు వెల్లి పోలీసు ప్రదర్శన చేస్తుంటే దానివల్ల వోటర్లలో భీభత్సం, భయానకపరిస్థితి కలిగించడం జరిగింది. వారు భద్రత కొరకు ఒకరినో ఇద్దరినో సెక్యూరిటీ ఆఫీసర్ను మఫ్టీలో పంపినారా? లేక పోలీసుబందోబస్తు పేరుతో పోలీసు దుస్తులలో ప్రతి మీటింగుకు పంపించారా ? ఈవిధంగా ఆయన వెళ్ళినచోటికల్లా ప్రతి స్థలానికి స్పెషల్ పోలీసు ప్లెటూన్ను వెడితే యిది వోటర్సును బెదిరించడం తప్ప యింకొకటి కాదు అని మా కంటెన్షన్, మీరు గనుక ఆదేరకంగా పోలీసు స్క్వాడ్ను పంపించాము, యికముందుకూడా మేముపంపిస్తాము, అదే మా పాలసి అని అనుకుంటే ఆదే ప్రకటించండి భవిష్యత్తులో ఎన్నికలు అనేకం వస్తాయి భద్రతా పేరుతో పోలీసు పెట్రోల్ను, బందోబస్తు పేరుతో మేము ఆయుధాలతో వారిని ఆ విధంగా పంపిస్తాము భవిష్యత్తులో కూడ అదేవిధంగా పంపిస్తాము అదే మా పాలసి అని అనుకుంటే మంత్రిగారినిచెప్పమనండి, వారు ఓడిపోయారు, కాబట్టి ఎలక్షను కమీషన్కు వెళ్లకపోయివుండవచ్చు. భవిష్యత్తులో కూడ మాది యిదేపాలసి అని మంత్రిగారిని ప్రకటించమనండి. ఇదేరకంగా యికముందు కూడ చేయదలచుకున్నారా?

Sri M. M. Hashim :—Sir, there are certain norms, in that it is mentioned that we have to provid certain security to the minister wherever they halt and while they were moving no security was to be provided, That was what we have done in this case.

శ్రీ పి. సుందరయ్య :—అధ్యక్షా, నా పాయింట్కు సమాధానం రాలేదు. వారికి చెప్పడం చేత కాకపోతే ముఖ్యమంత్రిగారినయినా చెప్పమనండి. మేము అడిగిన ప్రశ్న.—

Dr. R. M. Manohar :—Please withdraw that word.

Sri P. Sundarayya :—I am not withdrawing anything. మీరు ఏమైనా అనండి. అడిగిన ప్రశ్నకు వారు సమాధానం సూటిగా చెప్పకుండా డొంక తిరుగుడుగా చెబుతున్నారు. అందువలన, ముఖ్యమంత్రిగారు బాధ్యత తీసుకొని వారి పాలసీ ఏమిటో చెప్పాలి. మేము చాలా స్పష్టంగా చెప్పాము. భద్రత పేరుతో ఒకరినో ఇద్దరినో అఫీసర్సును మఫ్టీలో వేసుకుంటే మాకు అభ్యంతరంలేదు, కొన్ని ఎన్నికల సమయంలో పోలీసులను వారితో వెంటపెట్టుకుని మంత్రిగారి ప్రోగ్రాం ప్రకారం—అది రేడియోలో వస్తుంది.—అయన ఎక్కడికి వెడితే అక్కడకు అయిదారు మంది డస్తులలో, ఆయుధాలు పట్టుకుని వెంట వెళ్ళారా, లేదా ? ఆ పద్ధతి అవలంబించారా, లేదా ? అవలంభించామన్నారు. ఇకముందయినా ఆ విధంగా ఆ పద్ధతి అవలంభించకుండా, పోలీసు ప్రదర్శనలు చేయకుండా చేస్తారా, లేదా? దీనిపై మీ పాలసీ ఏమిటి ? వారు వెళ్ళిన చోటికల్లా, దుస్తులలో బందోబస్తు పేరుతో ప్లెటూన్ అది పది మంది కావచ్చు, 30 మంది కావచ్చు-ఆవిధంగా తీసికెళ్ళారా, లేదా? ఇకముందయినా యీ విధంగా వోటర్సును భయపెట్టే పద్ధతి మాని, వారిని స్వేచ్ఛగా పాల్గొనేందుకు యీ పద్ధతి మానుకుంటారా, లేదా అని నా ప్రశ్న.

Sri M. M. Hashim :—Repeatedly I am explaining very clearly' If your capacity of understanding is lacking, I cannot help it. I am clearly saying that guard was provided.

(Interruptions)

9-30 a.m. శ్రీ పి. జనార్ధనరెడ్డి :—పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్—మంత్రిగారు ఎ-కు సమాధానం చెబుతూ నో-అన్నారు. హాల్టు చేసినచోట్ల పోలీసును ప్రొవైడ్ చేసాము అన్నారు. యాక్సెప్టెడ్. మంత్రిగారు హైదరాబాదు నుంచి వరంగల్లు వెడితే, అక్కడ హాల్టుచేస్తే వరంగల్లు పోలీసును ప్రొవైడ్ చేస్తారు. హైదరాబాదు నుంచే పోలీసును కంటిన్యుయస్‌గా పంపి మంత్రి గారు పది గ్రామాలు తిరిగితే వారి వెంబడి పంపడం ఉండదు. మంత్రిగారు సమాధానం చెప్పడంలో ఎ-కి అబద్ధం చెప్పారని అనుకోవలసి ఉంది. హాల్టు ఐనచోట ప్రొవైడ్‌చేస్తే కరీంనగర్ పోతే కరీంనగర్ పోలీసు ఉంటుంది, వరంగల్లు పోతే వరంగల్లు పోలీసు ఉంటుంది. కూడా వెంబడి వెళ్లడం ఉండదు. ఎవరెవరు మంత్రి వెంబడి వెళ్లారో డైరీ తీసుకుని చూడండి. తమరు ఇంక్వైరీ చేస్తే ఈ సభకు మంత్రిగారు నిజం చెప్పింది, అబద్ధం చెప్పింది గ్రహించగలుగుతారని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :—క్వశ్చన్ అవర్ ఐపోయినది.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—క్వశ్చన్ అవర్ ఐపోతే మిగిలిన ప్రశ్నలు ఎప్పుడు వస్తాయి ?

మిస్టర్ స్పీకర్ :—వాటి జవాబులు టేబిలుపై పెడతారు.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) :—మేము వేయడం ఎందుకు? ఎందుకు ఇక్కడ కూర్చోవడం ?

మిస్టర్ స్పీకర్ :—క్వశ్చన్ అవర్ అనేది ఒక గంట మాత్రమే.

శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు :—ప్రభుత్వం అవసరం వచ్చినప్పుడు ఎక్కువ సమయం కూర్చోవడం కూడా ఉంది. ఎక్స్‌టెండ్ చేయండి.

మిస్టర్ స్పీకర్ :—క్వశ్చన్ అవర్ ఎక్స్‌టెండ్ చేయడానికి వీలుండదు.

Mr. M. Venkaiah Naidu :—On a point of information Sir, In the papers, it came that the Mukhtadar Commission submitted its Report to the Government. Will it be placed on the Table of the House during this meeting ? I want the Chief Minister to give the information.

Sri. M. Channa Reddy :—The Report is under the examinatior of the Government.

Sri Ch. Parasurama Naidu:—I request that I want Half an hour discussion on my question (Q.No:36).

Mr. Speaker :—You send me a notice.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ఈ శాసన సభ ప్రారంభమైనప్పటి నుంచి తమరు స్పీకర్ గా ఎన్నికైనప్పటినుంచి ఖచ్చితంగా రూల్సు పాటించకుండా ఒక గంటలోనే క్వశ్చన్ అవర్ ముగించకుండా అన్ని ప్రశ్నలకు జవాబు చెప్పించి అవకాశం కలిపిస్తూ వచ్చారు. ఇప్పుడు వ్యవధి ఐపోయింది అని ముగిస్తే నోరు కలిగిన వారు 10-12 ఉపప్రశ్నలు వేశారు. నాబోటి నోరు లేనివారు మెయిన్ ప్రశ్నకు జవాబుతో సంతృప్తిపడ్డారు. రెవెన్యూ వ్యవస్థకు సంబంధించిన ముఖ్యమైన నా ప్రశ్న ఉంది అది తరువాత ప్రశ్న నాబోటి అమాయకులకు అన్యాయం చేయడం న్యాయం కాదు. దయచేసి ఎలా చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—అవసరమైన సప్లమెంటరీలనే వేసి అన్ని ప్రశ్నలకు సమాధానం వచ్చేట్లు సభ్యులు సహకరించాలి ఒకే ప్రశ్నకు అర్థ గంట తీసుకుంటే నేనేమిచేయను? All of you must also co-operate with me but you are going on putting supplementaries over supplementaries and so much so, the original question hour is lost in the melee.

Sri Ch. Parasurama Naidu :—The Ministers also must co-operate with the Speaker. It is unfortunate that they are not giving straight answers or correct answers. Sometimes they are evading to answer.

మిస్టర్ స్పీకర్ :—ప్రశ్నలకు సమాధానం మాత్రం ఇస్తారు. సప్లిమెంటరీలు ఉండవు. ఈ రోజునకు ఈ విధంగా పూర్తి చేద్దాం.

## Changes In The Administrative Set Up Of The Revenue Department

37—

*4 (O) Q.–Sri Nallapareddi Srinivasul Reddi:—Will the Minister for Revenue be pleased to state:

(a) whether the state Government propose to make changes in the administrative set up of the Revenue Department at the village and the district level;

(b) if so, the details of the changes ; and

(c) when will the proposal materialise ?

రెవిన్యూ మంత్రి (శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి ):—(ఎ) రాష్ట్రంలోని రెండు ప్రాంతాలలోను గ్రామ వ్యవస్థ ఒకే రీతిగా ఉండేటట్లు చూసే నిమిత్తం కొన్ని మార్పులు చేయబడుతున్నాయి కాని జిల్లా స్థాయి పరిపాలనా వ్యవస్థలో మార్పులు ప్రవేశ పెట్టే ప్రతిపాదన ఏదీలేదు.

(బి) (సి) తెలంగాణా ప్రాంతంలో వతన్‌దారీ విధానం ఇటీవలే రద్దు చేయబడింది.

1-7-1978 నుండి ప్రస్తుత కమీషను విధానానికి స్వస్తి చెప్పి తెలంగాణా ప్రాంతంలోని గ్రామాధికార్లకు ఆంధ్రప్రాంతపు వేతనాల స్కేళ్ళనే వర్తింప జేయాలని కూడా నిర్ణయించబడింది.

1-7-1978 నుండి పోలీసుపటేలు. మాలీపటేల్. అని రెండు పదవులకు బదులు ఒక పటేలు పదవినే ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించబడింది

Revival of The Revenue Board

38—

*580 Q.—Sri Bhattam Sreerama Murthy:—Will the Minister for Revenue be pleased to state:

(a) whether the Government propose to revive the Revenue Board ; and

(b) if so, when and the reasons therefor?

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి :—(ఎ) ప్రభుత్వ పరిశీలనలో అటువంటి ప్రతిపాదన లేదు.

(బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

Repairs To Ampuram—Bhairipuram Road in Sompeta Taluk

39—

*52Q.—Sri B. Venkatesam Sarma:—Will the Minister for Roads and Buildings be pleased to state:

(a) whether the Government are aware that the Ampuram-Bhairipuram road in Sompeta Taluk, which has been taken over by roads and Buildings Department since two and half year has not been maintained and repaired so far;

(b) when the road repairs will be taken up; and

(c) whether there is any proposal to take up the following roads from Zilla Parished control to the Roads and Buildings as the buses playing on the route are facing much hardship due to the bad conditions of the roads;

(i) Edupuram-Nelevanka-Kavity Road;

(ii) Kanchili-Sreerampuram-Manikyapurm Road?

The Minister for Roads and Buildings (Sri M. Manik Rao):—

(a) & (b) The road from Ampuram to Bhairipuram is being maintained by the R&B Department ever since its take over from Zilla Parishad. Though no subsstantial improvement to the nature of the work has been taken up; repairs are being attended to with avialable "Repairs Grant". Instructions were issued to take up resurfacing in KM 0/0 to 5/0 of the said road and complete the incomplete bridges in KMs 5/4 and 8/7. An estimate form improvements of the road is under scrutiny and it will be sanctioned depending upon the avilability of funds.

(c) The road from Kanchili to Manikyapuram was already taken over to the control of R&B Department. There is no proposal now to take over Eedupuram-Nelevanka-Kavity Road.

Mr. S. Jaipal Reddy,- Sir. I am raising a point of order.

Mr. Speaker;-There is no question of point of order.... Please resume your seat. The Minister for Sugar...

Dr. M. Cahnna Reddy:—He has already taken your permission Sir,

Mr. Speaker:-Yes, he is having High Blood Pressure and the questions No. 40 and 41 have to be postponed. Minister for Transport has also taken my permission. Some one is going to answer his questions on his behalf.

Sri M. Venkaiah Naidu;—Sir, there is a point of order..

Mr. Speaker;-There is no point of order.. let them read the answers please.

Mr. M. Venkaiah Naidu:—Sir, yesterday, you have allowed a point of order to Shri Madan Mohan, inister.

Mr. Speaker:—No, I have not allowed.

(Qn. Nos. 40 and 41 were postponed)

Completion of The Left Channel of Vamsadhara Project

42—

*205-Q-Sri K. Narsaiah:—Will the Minister for Major Irrigation be pleased to state:

(a) whether it is a fact that the left channel of the river Vamshadhara Project is being completed in 1977-78;

(b) whether the supply of water by this project upto Palasa, Sompeta, Ichapuram taluks as originally included in the plan;

(c) the reasons for eliminating now the two taluks viz, Sompeta for I'chapuram; and

(d) whether the Govt. will reconsider at last now to include the above two taluks in the said scheme in view of the facts that they have no other permanent source of irrigation facilities and their backwardnes?

పెద్ద తరహా నీటి పారుదల శాఖ మంత్రి (శ్రీ జి. వి. సుధాకర్ రావు) :—

(ఎ) కాదండీ.

(బి) ఆమోదించిన ప్రాజెక్టు రిపోర్టులో సొంపేట, ఇచ్ఛాపురం తాలూకాలకు వంశధార ప్రాజెక్టు నుండి నీటిని సరఫరా చేసే విషయం లేదు.

(సి) ఈ ప్రాజెక్టు మొదటి దశ నిర్వహణ క్రింద ఉన్నది. ప్రస్తుత లెక్కలనుబట్టి సోంపేట, ఇచ్ఛాపురం తాలూకాలకు నీటిపారుదల సౌకర్యాలను విస్తరింపజేసేందుకు తగిన నీరు లేదు.

9-40 a.m. (డి) ప్రస్తుతానికి అట్టి ఆలోచన లేదండి. ఎడమ ప్రధాన కాలువను ఇచ్ఛాపురం వరకు డీప్‌కట్ల ద్వారా విస్తరింపజేసి మరో 15,000 ఎకరాలకు నీటి పారుదల జరిపే ప్రతిపాదన పరిశీలించబడింది. కాగా డీప్ కట్ల అధిక వ్యయం, పొడవుల దృష్ట్యా ఈ అలైనుమెంటు వదలి పెట్టబడినది. వంశధార ప్రాజెక్టు మొదటి రెండవ దశలు పూర్తయి, ఈ పథకం పని తీరు తెన్నులను 4, 5 సంవత్సరాలు పరిశీలించిన తరువాతనే నీటిపారుదల విస్తరణ విషయం పరిశీలించబడగలదు.

శ్రీ కె. నర్సయ్య (ఇచ్చేర్ల) :—సోంపేట ఇచ్ఛాపురానికి వంశధార నీరు సప్లయి చేయడానికి అవకాశం లేదని చెప్పడంలో నేను విచారిస్తున్నాను. ఇది సర్వే చేసి పాసిబిలిటీ ఉందో లేదో చూసిన తరువాతనే——

మిస్టర్ స్పీకర్ :—మీరు మినిస్టర్‌కి రిపోర్టు చేయండి. ఇప్పుడు టైము లేదు.

(Q. S. No. 43 was not put)

## Funds Sanctioned Under DPAP For Cuddapah Dist.

44—

*291 Q—Sri E. Subba Rao:—Will the Minister for Rural Development be pleased to state:

(a) whether an amount of Rs. 5 lakhs has been deposited with Harijan Development Cooperative Society from the funds sanctioned under DPAP for Cuddapah district;

(b) if so, how this amount has been spent; and

(c) whether this is part of the DPTP?

గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ పి. శేషావతారం) :—(అ) లేదు.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

(ఇ) ఈ ప్రశ్నకు అంతకంటే తావులేదు.

## Nationalisation of Bus Services In Srikakulam District

45—

*1 (D) Q.-Sarvasri Ch. Parasuram Naidu, and Pydi Sreerama Murthy:—Will the Minister for Transport be pleased to state:

(a) whether extention of Nationalised Bus services to Srikakulam Districts in full was promissed in 1975;

(b) if so the reasons for postponing such extention;

(c) whether the construction of Bus Depot at Parvathipuram is completed;

(d) whether any other construction of Depots were undertaken in Visakhapatnam and Srikakulam Districts;

(e) the period by which the complete nationalisation going to be introduced in Srikakulam District; and

(f) whether as an immediate first step, Nationalised services will be introduced to connect all taluk head-quarters to the District Head quarters and to the neighbouring taluks of Orissa?

రవాణా శాఖా మంత్రి తరఫున (శ్రీ సి. దాస్) :—

(ఎ) మరియు (బి) పూర్తి శ్రీకాకుళం జిల్లాతో సహా రోడ్డు రవాణా ప్యాసింజరు సర్వీసులన్నింటిని 5వ పంచవర్ష ప్రణాళిక ఆఖరుకు జాతీయం చేయాలని ఆంధ్ర ప్రదేశ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ తీర్మానించింది.

(సి) మరియు (డి) 1979-79 సంవత్సరములో విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో ఈ క్రింది ప్రదేశాలలో, బస్సు డిపోలు నిర్మించాలని సంస్థ తీర్మానించింది.

| జిల్లా | ప్రదేశము |
| --- | --- |
| శ్రీకాకుళం | 1. శ్రీకాకుళం |
| | 2. ఇచ్ఛాపురం |
| | 8. పార్వతీపురం |
| | 4. సాలూరు |
| విశాఖపట్నం | 1. నర్సీపట్నం |
| | 2. అనకాపల్లి |
| | 3. విశాఖపట్నం-2 |

(ఇ) 5వ పంచవర్ష ప్రణాళిక ఆఖరుకు విశాఖపట్నంజిల్లాతో సహా రాష్ట్రం అంతటా జాతీయకరణ పూర్తిచేయాలని ఆంధ్ర ప్రదేశ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ తీర్మానించింది.

(ఎఫ్) శ్రీకాకుళం జిల్లాలో, జిల్లాలో పలి సర్వీసులను జాతీయం చేయడానికి ఏ విధమైన పథకాలను ఆంధ్ర ప్రదేశ రాష్ట్ర, రోడ్డు రవాణా సంస్థ ఇంత వరకు తలపెట్టలేదు. అయినప్పటికి, ఎక్కువగా అంతర జిలా మరియు అంతర రాష్ట్ర స్వభావం కలిగిన 12 మార్గాల (రూట్లు) షుమారు 23 బస్సులను సంస్థ నడుపు తున్నది. ఈ జిల్లాలోని రూట్లు అన్ని జాతీయం వేయబడిన తరువాత అన్ని తాలూకా ప్రధాన కార్యస్థానాల నుండి జిల్లా ప్రధాన కార్యస్థానానికి మరియు చుట్టుపట్ల గల ఒరిస్సా తాలూకాలకు కూడా సర్వీసులను నడపడం చేపట్టడం జరుగుతుంది.

## Short Notice Questions and Answers.

### High Court Judgement on the issue of Ownership Certificates Under Tenancy Act, 1950.

45—A

S.N.Q.No 1447-F—Sri M. Omkar (Narsampeta) :—Will the Minister for Revenue be pleased to state:

(a) whether the Government are aware of the fact that the A.P. High Court delivered a judgement in Writ Appeal No. 19 and 20 of 1978 dated 7-4-1978 making null and void of all ownership certificatey issued under section 38-E of Andhra Pradesh (Telangana Area) Tenancs and Agriculral Lands Act, 1950;

(b) the steps taken by the Government to protect the interests of the protected tenants ?

రెవిన్యూమంత్రి (శ్రీ ఎస్. జనార్ధనరెడ్డి) :—అధ్యక్షా, హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి అందలేదు. తీర్పు ప్రతి లభించిన మీదట ఈ విషయం కూలంకషంగా పరిశీలింప బడుతుంది.

శ్రీ ఎం. ఓంకార్ :— ఏప్రిల్ 7,1978 న ఈ తీర్పు అయింది. మనం జూన్‌లో ఉన్నాము. మరి గవర్నమెంటు ప్లీడర్ మీకు తెలపలేదా ? ఇది మొత్తం ప్రొటెక్టెడ్ టెనెంట్స్ అందరికి సంబంధించిన విషయం. రాష్ట్ర వ్యాపితమైన సమస్య. ఇప్పటి వరకు తీర్పురాకపోవడం అంటే ఈ సమస్య పట్ల మీకు ఇంటరెస్టు లేదు అనేదాని తార్కాణం కాదా, ఇప్పటికైనా తొందరగా మీరు చర్య తీసుకుంటారా?

శ్రీ ఎస్. జనార్ధనరెడ్డి :— వారి అభియోగం సరిఅయినది కాదు. ఈ సమస్య మీద మాకు ఇంటరెస్టు లేదు అని చెప్పడం న్యాయంకాదు. అధికారయుతంగా హైకోర్టు నుంచి తీర్పు రానిదే దాని మీద చర్య, తీసుకోవడం బాధ్యతగల ఇటువంటి సభలో మాట్లాడడం మంచిదికాదు.

శ్రీ ఎం ఓంకార్ :—కాపీ కోసం అప్లయి చేశారా ? గవర్నమెంటు ప్లీడరు ఈ సమాధారం మీకు అందిందా ?

శ్రీ ఎస్. జనార్ధనరెడ్డి :— అది ఆటోమెటిక్‌గా వస్తుంది. ఇంకా రాలేదు. ఎప్పుడో తీర్పు చెబితే ఇంకా ఎందుకు రాలేదుఅని నేను కూడా ఆలోచిస్తున్నాను.

శ్రీ సి. హెచ్. విఠల్‌రెడ్డి (నరసాపూర్) :— ఈ సందర్భములో 10, 20 మంది కలిసి రూలు 74 క్రింద నోటీసు ఇచ్చాము. రెండు గంటలు వ్యవధి తీసుకోవలసి ఉంటుంది. తీర్పు మినిష్టరుగారు వెంటనే తెప్పించుకొని దీనికి రెండుగంటలు కైమయిస్తే బాగుంటుంది

మిస్టర్ స్పీకర్ :— మీరు తరువాత నోటీసు పంపించండి.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి (ప్రొద్దుటూరు) :— ప్రశ్న వేసి ఇంతకాలం అయింది. ఈ ప్రశ్న వేసినప్పుడే ఇది మినిష్టరుగారి నోటీసుకి వచ్చి ఉండాలి కదా. వెంటనే వారు గవర్నమెంటు ప్లీడర్‌కి ఫోను చేసి తెలుసుకోవడం అంతకష్టమైన పని కాదు. ఈ హౌసుకి వచ్చి ఇంకా జడ్జిమెంటు కాపీ రాలేదు అని చెప్పడం ఈ సభను గౌరవించినట్లు అవుతుందా ?

మిస్టర్ స్పీకర్ :—మీరు తొందరగా జడ్జిమెంటు తెప్పించండి. గవర్నమెంటు ప్లీడరుని ఇన్‌స్ట్రక్టు చేసి జడ్జిమెంటు తెప్పించండి.

Sri. S. Jaipal Reddy :—Mr. Speaker Sir, Mr. E. Ayyapu Reddy has put a relevant question and we have put a concrete question. The Minister is not even trying to rise from his seat. He is trying to sit back comfortably and the Speaker looks at him conveniently,

మిస్టర్ స్పీకర్ :—సాధారణంగా హైకోర్టు జడ్జిమెంటు కాపీ రావడానికి ఆలస్యం అవుతుంది.

9.50 a. m. Sri S. Jaipal Reddy :—This shows the Government of Andhra Pradesh is not very much interested.

Mr. Speaker :—You need not draw any other inference. The only inference is we will ask the Minister concerned to bring the judgment as soon as possible.

శ్రీ సి. హెచ్. విఠల్‌రెడ్డి :—దీనిపై 15, 20 మందిమి నోటీసు ఇచ్చాము. ఇది చాలా ముఖ్యమైనది. దీనిపై అరగంట చర్చకైనా మీరు అనుమతి ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ :—నోటీసు ఇవ్వండి. జడ్జిమెంటు కాపి వచ్చిన తరువాత అవసరమైతే రెండు గంటలు అయినా చర్చించుకొందాము.

శ్రీ సి. హెచ్. విఠల్‌రెడ్డి :—నాలుగు నెలల క్రితం డెసిషన్ వచ్చింది, గవర్నమెంటు అప్పీలు చేయాలంటే 60 రోజులు వుండాలి........

మిస్టర్ స్పీకర్ :—జడ్జిమెంటు కాపి మనకు వచ్చిన తరువాత లిమిటేషన్ లెక్క. మీరు ఎందుకు తెలిసీ తెలియక మాట్లాడతారు ?

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :—ఇంతవరకూ జడ్జిమెంటు కాపికి కూడా అప్లయి చేయలేదు.

మిస్టర్ స్పీకర్ :—మంత్రిగారూ, త్వరగా జడ్జిమెంటు కాపి తెప్పించండి.

శ్రీ వి. రంగారావు :—కనీసం వచ్చే సమావేశానికైనా తెప్పిస్తారా ?

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి :—వచ్చే ఎసంబ్లీ సమావేశానికి తెప్పిస్తాము.

Mr. Speaker :—When you apply for a judgment, do you mean to say they will give it?

*శ్రీ సిహెచ్. జంగారెడ్డి (షాయంపేట) :—అధ్యక్షా, మీరు లాయర్ కావచ్చు, మాకు తెలియక ప్రశ్నలు వేయవచ్చు మీరు చదువుకున్నవారు కావచ్చు. కాని మెంబర్స్ గురించి మీరు అగౌరవంగా మాట్లాడుతున్నారు. మీకు తెలుసు, మంత్రి గారు తలచుకుంటే కార్బన్ కాపి రెండు రోజుల్లో తీసుకురావచ్చు. మీరు కూడా మంత్రుల మాదిరి సమాధానం చెబితే ఎలా?

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :—నావద్ద కాపి వుంది. మంత్రిగారికి నప్లయి చేస్తాను వేలమంది రక్షిత కౌలుదార్లను బేదఖలు చేస్తుంటే మంత్రిగారికి ఏమీ పట్టటం లేదు.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—హైకోర్టు ఇచ్చే అఫిషియల్ కాపి కావాలి. వెంటనే తెప్పిస్తాను.

Mr. Speaker:—You have not cared even to apply.

Sri N. Janardhana Reddy :—The Government Pleader will be getting it. ప్రైవేటు వ్యక్తులు అయితే అప్లయి చేయాలి. కాని కాపి మాకు వస్తుంది. నేను రేపే తెప్పించి అందచేస్తాను.

శ్రీ యం. ఓంకార్ :—మంత్రిగారు రేపు అందచేస్తామంటున్నారు కనుక దీనిని రేపటికి వాయిదా వేయండి.

మిస్టర్ స్పీకర్ :—అది వచ్చిన తరువాత వుయ్ విల్ డిస్కస్ ది మేటర్.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :- ఈ యాక్టు తెలంగాణాకు సంబంధించింది. మంత్రి గారికి అనుభవంలేదు. వారు ఆంధ్ర ప్రాంతానికి చెందినవారు. వేలమంది రక్షిత కౌలుదార్లు దెబ్బతినే సమస్య ఇది. తెలంగాణాకు సంబంధించింది కనుక వారికి శ్రద్ధ లేదు.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—తెలంగాణాకు సంబంధించినంత మాత్రాన నాకు శ్రద్ధ లేదని గౌరవ సభ్యులు అనటం సరైనది కాదు.

మిస్టర్ స్పీకర్ :—వారికి ఇంటరుస్టు లేదని చెప్పడం పొరబాటు.

శ్రీ సి. హెచ్ రాజేశ్వరరావు :— తెలంగాణ సమస్య కనుక మంత్రిగారికి శ్రద్ధ లేదనడం ఇక్కడ సమస్య కాదు. తెలంగాణలోని వేల కౌలది రక్షిత కౌలుదార్లు 20 సంవత్సరాల నుండి బాధ పడుతున్న సమస్య ఇది. హైకోర్టు తీర్పు వల్ల వారంతా బేదఖలు అయే ప్రమాదం వుంది. ఇది చాలా తీవ్రమైన సమస్య కాబట్టి రేపే కాపి తెప్పించి ఎల్లుండి దీనిపై ఒకగంట చర్చకు అవకాశం ఇవ్వాలి. గవర్నమెంటు దీనిపై ఏమి చర్య తీసుకొని వారికి రక్షణ కల్పిస్తారో లేదో సభలో హామీ ఇవ్వాలి.

Mr. Speaker .—It is a question of thousands of people.

Sri N. Janardhana Reddy :—I have assured the House I am going to get it tomorrow and discuss. You have to allow it Sir.

## Written Answers to Questions (Starred)

### Location of an Export-oriented Textile Mill at Renigunta

33—

*188 Q.—Sri A. Eswara Reddy:—Will the Minister for Textiles be pleased to state :

(a) whether a letter of intent was given by the previous Central Government for the location of an export oriented Textile Mills with Rs. 40 lakhs capital at Renigunta, Chittoor district; and

(b) whether it is a fact that it is shelved now ?

A.—

(a) No Sir.

(b) Does not arise.

### Registration of the Candidates in the dist. employment office Srikakulam with false certificates

43—

*2 (D) Q.—Sarvasri V. Narasimha Rao and S. Vijaya Ram Raju : —Will the Minister for Labour and Employment be pleased t state :

(a) whether it is a fact that several non-girijans of Srikakulam District are registering their names in the District employment office with false certificate issued by the respective taluk Thasildars as Bentho Oriya and Oriya Halva Tribes and obtaining jobs in district and other place;

(b) the reasons for recognising the candidates of Bentho Oriya and Griya Halva Tribes by the Taluk Tahsildars;

(c) the number of Tahsildars issued such certificates and the number of candidates registered in the District Employment Office so far; and

(d) if so, whether the Government will take suitable steps for issuing false certificates by the Taluk Tashildars and cancell the certificates issued already?

A.—

(a) No Sir.

(b) Does not arise.

(c) The Tahsildars of Tekkali and Parvathipuram have issued the certificates. No. of candidates belonging to Bentho Oriya and Halva Oriya registered in the Employment Exchange, Srikakulam are 14 and 3 respectively.

(d) Does not arise.

## MATTERS UNDER RULE 329

re : Supply of krishna waters to Madras for drinking purpose utilising the same in Rayalaseema area.

10 00 a.m. శ్రీ. వి. సుందరయ్య (గన్నవరం) :—అధ్యక్షా, రాయలసీమ నీటి సమస్య మద్రాసుకు త్రాగటానికి నీటి సమస్య గురించి ఈమధ్య ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేశారు. దీనిపై గత శాసనసభ సమావేశంలో కొంత చర్చ జరిగింది. మద్రాసుకు నీరు ఇవ్వటానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలు కాని, ఏ పార్టీ కాని వ్యతిరేకం కాదు. అయితే మద్రాసుకు నీరు ఇవ్వడంతో పాటు రాయలసీమ జిల్లాలకు కూడా నీరు కావాలి రాయలసీమ జిల్లాలలో, నెల్లూరు జిల్లాలోని మెట్టతాలూకాలలో ఏ ఇతర ఆధారాలు లేకుండా 30 సంవత్సరాల నుండి బాధ పడుతున్న ప్రజానీకానికి కూడా ఇదే సమయం నీరు దొరకాలన్నది ప్రజల యొక్క, అన్ని పార్టీల యొక్క వాంఛ. బచావత్ కమిటీలో కూడా మనకు రావలసిన నీరు వచ్చిందా లేదా అనే విషయం గురించి ఇప్పుడు నేను ప్రస్తావించ దలచుకోలేదు. బచావత్ కమిటీ రిపోర్టులోని ఇతర విషయాల జోలికి నేనిప్పుడు పోవడంలేదు, కాని గోదావరి నీటిని మనం మళ్లించుకొంటే

అందులో సగ భాగం మహారాష్ట్రకు, కర్నాటకకు ఇచ్చే విషయం ప్రస్తావించాలి. నా దృష్టిలో అవి న్యాయం కాకపోయినా ప్రభుత్వం ఇదివరలో అంగీకరించి నా దానిని ప్రభుత్వం పునరాలోచించవలసి వుంది. 2000 సంవత్సరం వరకూ కృష్ణ నీటిలో మనకు ఇచ్చిన కేటాయింపులో మహారాష్ట్ర కర్నాటకలు ఉపయోగించడం సాధ్యం కాదు. ఆలోపు సముద్రములోకి అదనంగా వెళ్ళే నీటిని ఆంధ్రప్రదేశ్ వారు తమ ఇష్టం వచ్చినట్లు వాడుకోవచ్చు. 2000 సంవత్సరం తరువాత కృష్ణలో అధికంగా నీరు వుంటే అప్పుడు పునరాలోచించుకోవచ్చు అని అందులో చెప్పారు. ఇందుకు మా పార్టీ సంతోషించింది, 2000 సంవత్సరం లోపు ఆంధ్రప్రదేశ్ ఉపయోగించు కొనే హక్కు వుంది. మన ఇంజనీర్లు చెప్పిన దాన్ని బట్టి రాబోయే 20 సంవత్సరాలలో 100 టి. యం. సి, కన్నా ఎక్కువ ఖర్చు పెట్టుకోవడం సాధ్యం కానప్పుడు ఆ నీటిలోనే రాయలసీమకు, హైదరాబాదు పట్టణానికి కావలసిన నీటిని ఉపయోగించు కోవాలి. కృష్ణా పెన్నార్ ప్రాజెక్టు కాలవ నుండి, సిద్దేశ్వరం, నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి ప్రకాశం జిల్లాలోని ప్రాంతాలకు, ఆనాడు నెల్లూరులో జిల్లాలో వున్న కందుకూరు, కనిగిరి. దర్శి, పొదిలి, ఉదయగిరి తాలూకాలకు నాగార్జున సాగర్ రెండవ దశ నుండి నీరుఇవ్వడానికి అవకాశం వుంది. తరిపంటకు కాకపోయినా మెట్ట పంటకు అయినా గ్యారెంటిగా కృష్ణ నుండి అదనంగా ఉపయోగించు కోటానికి వీలు వుంది. 20 సంవత్సరాల వరకూ ఉపయోగించుకోవచ్చు. కాని శ్రీశైలం నుండి, కృష్ణ నుండి ఒక్క ఎకరానికి మీరు అదనంగా నీరు తీసుకున్నా, అలాంటి పథకం ఏమి చేసినా దానికి మేము వ్యతిరేకము, మద్రాసుకు నీరు తీసుకువెళ్ళటానికి మేము ఒప్పుకుంటున్నాము, కాని కాల్వల ద్వారా అయితే మీరు వ్యవసాయానికి ఉపయోగించు కోటానికి వీలు వుంటుంది కనుక అటువంటిదానికి మేము పూర్తిగా వ్యతిరేకము. మద్రాసుకు నీరు ఇచ్చే కాలువ కేవలం మద్రాసుకే తీసుకువెళ్ళాలి తప్ప చుట్టు పక్కల ప్రజల భూములకు ఏ విధంగా కూడా నీరు ఇవ్వకూడదు అని, అలా ఇస్తే మేము ఒప్పుకోము అని మహారాష్ట్ర కర్నాటక ప్రభుత్వాలు రెండూ పట్టు పట్టటం, దానిని కేంద్రప్రభుత్వం కూడా బలపర్చడం కూడా దురదృష్టకరమే. ముందు ముంతో నీరు విడుదల అవుతుందనే సదుద్దేశ్యంతో కావచ్చు, దానికి మన ప్రభుత్వం, ఇంతకుముందు వున్న మంత్రివర్గం కూడా ఆమోదించడం జరిగింది. ఇది సదుద్దేశంతో చేశారా, దురుద్దేశంతో చేశారా అన్నది ప్రసక్తి కాదు. 1500 టి.ఎమ్ సి. నీటిని తీసుకు వెళ్ళటానికి కాలువకు మద్రాసు ప్రభుత్వం ఖర్చు పెట్టినా మన రాయలసీమ ప్రాంతాలకు, హైదరాబాదు సిటీ ప్రజలకు, ప్రకాశం జిల్లాలోని మెట్ట ప్రాంతాలలోని ప్రజలకూ ఆ నీటిని ఉపయోగించుకోకుండా అడ్డు పడే పరిస్థితి వుంది. ఇది రాయలసీమ, కోస్తా, తెలంగాణా ప్రజలందరకూ నష్టకరమైన ఒడంబడిక బచావత్ కమిటి రిపోర్టులో మెహబూబ్‌నగర్ లో జూర్ాల ప్రాజెక్టు ద్వారా 12 లక్షల ఎకరాలకు నీరు ఉపయోగించుకోవచ్చునని వుంది. అలా నీటిని మనం ఉపయోగించుకోటానికి అవకాశం వున్నప్పటికీ మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలు మనకు అడ్డుపడుతున్నాయి దానిని మనం త్రోసివేయాలి. ఇడి కాలువ ఇన్వెస్టిగేషన్ పూర్తి చేశాము. రాయలసీమలో 2 లక్షల ఎకరాల సాగు అవుతుంది. ఆ కాల్వను శాంక్షన్ చేసి మద్రాసుకు నీరు సరఫరా చేసి కాల్వతో పాటు

ఈ కాలువను కూడా త్రవ్వి, దీనికి కావలసిన డబ్బు కేంద్రప్రభుత్వమే ఇచ్చి, దానికి మహారాష్ట్ర, కర్నాటక ప్రభుత్వాలు అడ్డు చెబితే దానిని త్రోసివేసి, మనకు కూడా సప్లయి చేసేవరకూ మద్రాసుకు నీటి సప్లయి చేసే ప్రసక్తి వుండకూడదు. అది సాధ్యం కూడా కాదని మన ప్రభుత్వం కేంద్రాన్ని హెచ్చరించాలి, మన రాష్ట్రంలోని ప్రజలు 50 సంవత్సరాల నుండి త్రాగడానికి నీరు లేక, బాధ పడుతుంటే మద్రాసుకు నీరు తీసుకుపెడుతుంటే మనం దద్దమ్మల్లా చూస్తూ కూర్చోము, కాలువ త్రవ్వినా ఆ కాలువలో నీరు పారడం అసంభవం, కేంద్రప్రభుత్వం శ్రీశైలం నుండి మద్రాసు వరకూ సైన్యం పెట్టి 300 మైళ్లు కాపలా కాసినా వెనుకంజ వేసేది లేదు. ప్రకాశం జిల్లాకు నాగార్జునసాగర్ కుడి కాలువ పొడిగించాలి. అయినా మెట్ట పైరులకు నీరు సరిపోదు. మనకు వచ్చే సర్‌ప్లస్‌తో 20 సంవత్సరాల వరకూ చూసుకుంటే ఆ తరువాత గోదావరి వుంది. గోదావరి నుండి 100 టి.ఎమ్.సి. వరకూ తెచ్చుకోటానికి వీలువుంది అని చెప్పడం అన్యాయం అందువల్ల మన ప్రభుత్వం ఇదివరకు ఎన్ని ఒడంబడికలు వున్నా వాటిని పునరాలోచించి, కేంద్రప్రభుత్వంతో గట్టిగా పోట్లాడి మన ప్రాంతాలకు నీరు వచ్చేట్లు చూడాలి. ఒక ఫర్లాంగులో రెండు కాలువలు త్రవ్వటం ప్రపంచంలో ఎక్కడా చూడలేదు.

రెండు కాలువలు కాకుండా ఒకే కాలువతో మద్రాసుకు నీరు వెళ్లి, మనకు సాగుకు పనికి వచ్చే విధంగా ఆలోచించాలి. ఏ కాలువ అయినా సోమశిల రిజర్వాయర్‌లో పడాలి. అటువంటప్పుడు ఈ వేరే కాలువ అవసరం లేదు. వీటినన్నిటిని ఆలోచించి మన హక్కును మనం నిలబెట్టుకోవాలనేది మా కోర్కె. దానికి భిన్నంగా కొన్ని ప్రకటనలు వస్తే అది సరైనది కాదని ముఖ్యమంత్రిగారికి చెప్పాము. నిన్న అఖిల పక్ష సమావేశంలో 3,4 గంటలు చర్చించిన తరువాత ముఖ్యమంత్రిగారు ప్రభుత్వ తరఫున మన కోరుతున్న కోర్కెలు సవ్యమైనవి. నేనూ ఆదే రకంగా ప్రయత్నం చేస్తాను. దాని గురించి ఎసెంబ్లీలో ఒక స్టేటుమెంటు చేస్తానని అని చెప్పారు. ఆ రకంగా స్టేటుమెంటు చేస్తే అనుమానాలు పోతాయి. నిన్నటివరకు వచ్చిన పరిస్థితి సంతృప్తికరంగా వుంది, ఆ రకంగా చేస్తే ప్రతిపక్షాల సహకారముతో రాయలసీమ ప్రజలకు, హైదరాబాదు సిటీ ప్రజలకు, ప్రకాశం జిల్లా మెట్ట తాలూకాల ప్రజలకు, వారికి గల వుత్సాహముతో ప్రభుత్వము యీ కార్యక్రమాలు సాధించడానికి వీలు అవుతుంది. అందుకని యీ విషయాలు ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను.

10-10 a. m.

శ్రీ ఇ. అయ్యపు రెడ్డి :— అధ్యక్షా, జవాబు చెప్పేధానికి ముందు రెండు మాటలు చెబుతాను. ఎమ్.జి. రామచంద్రన్‌గారు వచ్చి ముఖ్యమంత్రిగారితో సంప్రదించారు. ఒక ఎగ్రిమెంటుకు వచ్చారని పేపర్లో చదివాను. ఆ అగ్రిమెంటు వివరాలు ఏమిటి ? క్లారిటీకి ప్రయోజనాలు వున్నవా ? రెండవది, శ్రీశైలం నుండి సోమశిల వరకు రెండు కాలవలు, ఒకటి నీటి కొరకు ఒకటి యిరిగేషన్ కొరకు త్రవ్వకుండా ఒకే కాలవ త్రవ్వే ప్రయోజనాలు మొదటి నుండి వుంది, ఆ ప్రయోజనాలు ఫైనలు అయిందా? లేదా? మదరాసుకు నీరు యివ్వవలసి వస్తే సోమశిల నుండి నీరు యివ్వవలసి వస్తే సోమశిల నుండి నీరు యివ్వడానికి సులువుగా వుంటుంది. ఆ పద్ధతి

ప్రకారం కాలవ యిస్తే బాగుంటుంది. దాని గురించి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా? నాలుగవది, కె.సి. కెనాల్ క్రింద బచావత్ వారు 70 టి యం సి నుండి 40 టి యం సి కి తగ్గించారు. ఆయకట్టు ప్రమాద పరిస్థితులలో వుంది. వెంటనే శ్రీశైలం కుడి కాలవ త్రవ్వి ఆయకట్టును రక్షించడానికి ప్రభుత్వం పూనుకుంటుందా ?

శ్రీ పి.హెచ్. రాజేశ్వర రావు :— అధ్యక్షా, ఈ సమస్య ప్రాధాన్యతను బట్టి ముఖ్యమంత్రి గారు ప్రకటన చేయబోతున్నారు. వారి దృష్టికి ఒక విషయం తీసుకురావాలనుకున్నాను. సుందరయ్య గారితో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. యావత్తు భారతదేశము యొక్క సమగ్రతను దృష్టిలో పెట్టుకొని మదరాసు మిత్రులకు మంచి నీళ్లు యిప్పించే బాధ్యత నిర్వివాదమైనటువంటిది. అది సభ దృష్టికి ముఖ్యమంత్రిగారి దృష్టికి వచ్చింది. హైదరాబాదు నీటి సమస్య పెద్ద సమస్య. వచ్చే పది ఏండ్లలో పెరిగే జనాబాకు మంచినీళ్ల కొరత వుండబోతుందని యింజినీర్లు చెబుతున్నారు. వేరే మార్గం లేదు. శ్రీశైలం నీరు తప్ప హైదరాబాదు పట్టణానికి వేరే మార్గం లేదు. అది దృష్టిలో పెట్టుకున్నాము. అన్నింటి కంటే చాలా కాలము నుండి వాగ్దానము చేస్తున్నటువంటిది, రాయలసీమ ప్రజలకు కుడి ఎడుమ కాలవల ద్వారా 35.40 టి యం సి వాటరు యిచ్చి నాలుగైదు లక్షల ఎకరాల భూమిని సాగులోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని కేంద్రముతో కార్యాచరణకు పూనుకోవడం, మహబూబ్‌నగర్ జిల్లా జూరాల ప్రాజక్టు గురించి అభ్యంతరం లేదు. లిఫ్టు యిరిగేషను ద్వారా ఆ జిల్లాను సాధ్యమైనంతవరకు అభివృద్ధి చేయడానికి పూనుకున్నామని అది ప్రభుత్వం స్పష్టం చేయాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

*శ్రీ యం. చెన్నారెడ్డి:— అధ్యక్షా, ఈ సమస్య మన రాష్ట్రానికి రాష్ట్రాభివృద్ధికి అత్యంత ప్రధానమైనటువంటిది. అందుకని అటు ప్రజలు గాని యిటు ప్రజా ప్రతినిధులుగాని ఆందోళన పడి ఆసక్తి చూపడం చాలా సహజమైనటువంటి విషయం. ఇది మన రాష్ట్రానికి మిగతా రాష్ట్రాలకు సంబంధించిన విషయం. కృష్ణా నదీ జలాల పంపకం గురించి, గోదావరి జలాల పంపకం గురించి ఎన్నో సంవత్సరాల నుండి చర్చలు జరగడం ట్రిబ్యునల్ ఏర్పాటు కావడం పరిష్కారానికి మార్గాలు తీయడం యివి అన్ని బాగా తెలుసు దానితోపాటు మదరాసు నగరానికి 15 టి యం సి నీరు మనము గాని మనతోపాటు మహారాష్ట్ర కర్నాటక రాష్ట్ర ప్రభుత్వాలు కలసి వచ్చి పంపకం ఏ విధంగా తయారు అయింది గౌరవ సభ్యులకు తెలుసు. ఈ సందర్భములో చాలా చర్చలు జరిగినవి. కృష్ణా వాటరు పంపకము పూర్తి అయిపోయినా గోదావరి నీటి పంపకంయొక్క సమస్య సంపూర్ణముగా సమగ్రంగా పరిష్కారం అయిన వారు ఒక మంచి చిత్రము దేశము ముందు పెట్టడానికి సాధ్యము అవుతుంది దానికి తగిన ప్రయత్నాలు చేస్తున్నాము. గోదావరి నీటిని కృష్ణా నదిలోకి డైవర్టు చేసే స్కీముతో సంబంధం వుంది గాబట్టి తుది స్టేజిలో చర్చలు జరుగుతున్నాయి. ఇంచుమించుగా అన్ని రాష్ట్రాలు ఒప్పుకున్నాయి. కర్నాటక ప్రభుత్వం చిన్న విషయం మీద ఆలోచన చేయడానికి అవకాశం కావాలంటున్నారు. వారు అతి తొందరలో చేస్తారని ఆశిస్తున్నాము. ఒరిస్సా ప్రభుత్వానికి చిన్న విషయములో కొంత ఆలోచన వుంది, వారు దానిని సమన్వయపరుచుకుంటారు, యిది పరిష్కారం అవుతుందని ఆశిస్తున్నాను.

నదీ జలాల వ్యవహారములో ఒక చిత్రం, ఒక ప్రణాళిక తయారు చేసుకోడానికి వుపయోగ పడుతుందనే ఆలోచనతో యీ మాట మనవి చేస్తున్నాను. ఈ సందర్భములో అటు ట్రిబ్యునల్‌కు పోకుండా ఆయిదు రాష్ట్రాలతో సంబంధం వుంది, మహారాష్ట్ర, కర్నాటక, మనము ఒరిస్సా, మధ్యప్రదేశ్ బయట వుండి చేసుకోవాలన్నప్పుడు నిజానికి చెప్పాలంటే మిగతా రాష్ట్రాలన్ని సంపూర్ణంగా ఒప్పుకున్నాయి వారికి మన రాష్ట్ర ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఒరిస్సా, కర్నాటక రాష్ట్రాలు చాలా చిన్న విషయాలలో ఆలోచన చేయాలని సమయం తీసుకుంటామన్నారు. తొందరగా చేయాలని కోరుతున్నాను. దానివల్ల దక్షిణాదిన వుండే నీటి పారుదలకు సంబంధించిన తగాదా, పెద్ద సమస్య, ట్రిబ్యునల్ ముందు సంవత్సరాల పాటు పడి వుండిన సమస్య, పరిష్కారం కావడానికి తోడ్పడాలని ఆ విధంగా రెండు రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణంగా తొందరగా సహకారం చేస్తామని ఆశిస్తున్నాను. ఈ రోజు గౌరవనీయ సభ్యులు సుందరయ్యగారు, అయ్యపురెడ్డిగారు రాజేశ్వరరావు గారు చాలా విషయాలు చెప్పారు. నిన్న యీ విషయము పై గౌరవనీయ సభ్యుల ముందు ఎక్కువ వివరాలు అధికారులను పెట్టి, సమాచార రికార్డులను పెట్టి, ప్లాను పెట్టి సంపూర్ణంగా మూడు గంటలు చర్చలు చేసుకున్నాము. ఆ చర్చలవల్ల యీ నాడు యీ విధంగా చెప్పుకోవాలని నిర్ణయం చేసుకున్నాము ప్రజలముందు స్పష్టపరిచే వుద్దేశముతో యిటువంటి అవకాశానికి నేను స్వాగతం యిస్తున్నాను. నా హద్దువరకు నూతన ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత ప్రతిపక్షాలన్నిటితో వీలైనంతవరకు సంప్రదించి సలహాలు తీసుకొని చేయడానికి చూ స్తు న్నా ను. నీ టి పా రు ద ల వం టి ముఖ్యమైనటువంటి విషయములో వా రి కి దూరముగా వుండకూడదు. రాష్ట్రానికంతటకు సంబంధించిన విషయం. మనము ఎప్పుడు చెప్పినా-ప్రతిపక్షం వారు చెప్పినా-సంకుచితంగా చెప్పడం లేదు. ఆంధ్ర ప్రదేశ్ కే అని చెప్పడం లేదు. భారతదేశము మంచిని దృష్టిలో పెట్టుకుంటాము. ఆవిధంగా మన కేసును నిరూపించుకోడానికి అవకాశం వుంది. మేము ఎవరు చెప్పినా బయట యితర రాష్ట్రాలు సంకుచితంగా ఆలోచించవలసిన అగత్యం లేదు. కృష్ణా నదీ జలాలనుండి నీరు తీసుకుపోయేప్పుడు యీ చర్చకు ప్రధాన కారణం, యిమీడియెట్ ప్రొవకేషను యీ మధ్య యిక్కడకు మదరాసు ముఖ్యమంత్రిగారు వచ్చారు, వారితోపాటు వారి యిద్దరు సహచరులు కూడ వచ్చారు, అధికారులు వచ్చారు, నేను మేజరు యిరిగేషను మినిస్టరుగారు, మా అధికారులు అందరు కూర్చుని మాట్లాడడం. ఏమి జరిగిందో పత్రికలవారికి చెప్పాము. అయితే పత్రికలకు ఏ ధోరణిలో అయితే చెప్పామో—అంతర్గతంగా రహస్యం ఏదో వుందని కాదు-ఆ ధోరణిలో అసెంబ్లీ సభ్యులవంటి పెద్దలు అర్థం చేసుకునే విధంగా వివరంగా రాలేదు, అందుకని గౌరవ సభ్యులు ఆదుర్దా చూపించడం సహజం. అక్కడ చెప్పినటువంటి నిర్ణయాలు ఏమైనా వుంటే వారు మాట్లాడిన మాటలుగా చెబుతున్నాను. ఒక చిత్రం: శ్రీశైలం నుండి మెడిమిట్ల డీవ్‌కట్ వరకు వచ్చేవరకు 20 కి.మీ.ల పొడవు వుంటుంది. ఒక స్థాయి అనుకుందాము. దాని తరువాత అక్కడి నుండి సోమశిల వరకు రెండవ స్థాయి. మూడవది, సోమశిల నుండి మదరాసుకు

నీరు తీసుకుపోవడం, ఏమైనా పని జరగాలంటే మొదటి స్థాయి నుండి మొదలు పెట్టి చివరకు పోయి నీరు దొరకడం జరుగుతుంది. మదరాసు రాష్ట్రానికి నీటి యిబ్బంది వుండే సంగతి మనకు తెలుసు. ఈ దేశములో, ప్రపంచములో ఎక్కడైనా యిబ్బంది వుంటే సాధ్యమైనంతవరకు తీర్చాలనే ఆదుర్దా మనకు వుంటుంది. గౌరవ సభ్యులు కూడ చెప్పారు. ఈనాడు వారు చెప్పినా నేను చెప్పినా మదరాసుకు ఏదో ఒక యిబ్బంది కలిగి యిరుకున పెడుతున్నామనే అపోహ బయట ఎవరికి కలుగకూడదు. మంచినీటి సరఫరా కొరకు అవకాశాలు కలగజేయడానికి నేరేమ ఏమైనా తోచ్పడితే తప్పకుండా చేస్తామని నేను చెప్పిన మాటలలోనే గాదు గౌరవ సభ్యులు చెప్పే మాటలలో ప్రతిధ్వనిస్తుంది. మదరాసు ప్రజలు అలాగే అర్థము చేసుకోవాలని కోరుతున్నాను. అంటే మొదటి నుండి జరిగి చివర వరకు జరిగే వరకు మంచి నీరు కొరకు వేచి వుండండి, కూర్చుండండి అని చెప్పడం కాదు దానికి మార్గం. వారు తొందరపడడం వారి తొందరపడడములో మేము సహాయం చేస్తాం. అయితే సహకారం చేస్తూ అసలు విషయం మరచిపోయి 10 20a.m. అసలు విషయానికి నష్టం జరిగే పంథాను మాత్రం అనుసరించము. మద్రాసు ముఖ్యమంత్రిగారి సౌహార్ద్రత చాలా చక్కగా కనిపించింది. వారు కూడా మనకు ఉండే అవసరాలు ఎంత త్వరలో పూర్తి అయితే అంతా మంచిదని స్పష్టం చేసారు. అందుచేత వారికి కూడా ఈ ప్రజల పక్షాన నా కృతజ్ఞతలు చెబుతున్నాను. ఈ విధంగా చేసి ప్రధానంగా రాయలసీమలో ఇరిగేషన్ కోసం వాటర్ సప్లయి చేయవలసిన అవసరం ఉంది. అది పూర్తి చేస్తాము. మనకు కూడా తొందరలో చేయాలనే కోరిక ఉంది. మొదటి స్థాయిలో ఉన్న పనిని వెంటనే సాధించాలి. రైట్ కెనాల్ గురించి మేము ఇదివరకే చెప్పాము, అది ఇంతకుపూర్వం కూడా జరిగింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం జనవరి మాసంలోనే రైట్ కెనాల్ పూర్తి అవుతుందనీ అంటే ప్లానింగ్ కమీషనుకు పంపించడం జరుగుతుందని హామీ ఇచ్చిన మాట యదార్థం. అది దురదృష్టవశాత్తూ కాలేదు. ఈ నూతన ప్రభుత్వం వచ్చిన తరువాత రెండు మాసాలలో పూర్తి అవుతుందని మేమూ అనుకున్నాము. అది కూడా కొంత ఆలస్యం అవుతోంది. నేను నిన్న కూడా చెప్పాను. I want to go on record with all the sense of responsibility that by the end of August, 1978, we shall see that all these schemes are sent to Planning Commission and Water and Power Commission for examination. నేను ఉద్రేకంతో మాట్లాడి ప్రజలకు భ్రమ కలిగించాలని కాదు. నిన్న గౌరవ సభ్యులతో మాట్లాడాను. మాకు సర్వే పూర్తి అయిందీ. ఇరిగేషన్ డిపార్టుమెంటులో కాని పి.డబ్ల్యు.డి. డిపార్టుమెంటులో కాని మాకు ఒక అనుభవం కలిగింది మాకు కూడా కనిపిస్తున్నది. ఇన్వెస్టిగేషన్ స్కీములకు మా ఆఫీసర్లు ఉత్సాహంగా పోరు, ఉత్సాహంగా పనిచేయరు దానికి కారణాలు ఏమైనా ఉండవచ్చు. ప్రభుత్వానిది కూడా బాధ్యత ఉంది. లేదు అని అనుకొని పనులలో ఆలస్యంచేస్తూ ఉంటే సమర్థనీయమైన పని కాదు. అది మా పొరపాటే అని మేము ఒప్పుకుంటాము. మేము ఇరిగేషను డిపార్టుమెంటుతో, పి.డబ్ల్యు.డి. వారితో

చెప్పాము. మళ్లీ వారికి ఆదేశం ఇస్తాము. వారికి ఏ ఇన్‌సెంటివ్సు కలిగిస్తే మన ఇన్వెస్టిగేషన్ పనులలో ఇబ్బంది లేకుండా సమయానికి ఆటంకం కాకుండా జరగడానికి సాధ్యపడుతుందో చూడమని చెప్పాము. అవసరమైతే కొన్ని అలవెన్సులు కలుగజేసి, ఇన్‌సెంటివ్సు కలుగజేసి అయినా చేస్తాము. దీనికి కొంత ఖర్చు అయినా పెద్ద పనులు ఆలస్యం కావడంవల్ల దేశం మొత్తానికి కలిగే నష్టం కన్నా ఈ నష్టం చాలాతక్కువ ఉంటుంది, ఇది అవసరమని అనుకుంటున్నాము. గౌరవసభ్యులు నాతో మాట్లాడినప్పుడు ఈ స్టేట్‌మెంట్ ఆఫ్ ఫాక్ట్సును మా ఆఫీసర్సు వారిముందు పెట్టారు. వారు సంతృప్తి పడ్డారు. రాయలసీమ ప్రజలకు కాని మొత్తం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కాని ఈ స్కీము 2 మాసాలలో తప్పకుండా పంపించే పూచి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొంటున్నదని వారికి హామీ ఇవ్వదలచుకున్నాను. ఇందులో ఢిల్లీ డాలియింగ్ కాని ఇన్‌డిఫరెన్స్ అనే మాటకు కాని తావు లేదు. ఆ విధంగా చేస్తామని త్రికరణశుద్ధిగా చెప్పదలచుకున్నాను: రెండు మాసాలలో ఈ ప్లానింగ్ మొత్తం, ఎస్టిమేటు పంపిస్తే వారు కొంత ఆలస్యం చేయవచ్చు. వారు కావాలని చేయవచ్చు, లేక సమగ్రమైన చిత్రం వచ్చేవరకు చూద్దామని చెప్పవచ్చు. మేము దానికి మాత్రం ఆగదలచుకోలేదని మనవిచేస్తున్నాను. మేము ప్రిపరేటరీ యాక్షను తీసుకుంటాము. అందుకని ఈ డీప్‌కట్ తీసుకువేచోట మేము వారి శాంక్షను వచ్చిందా లేదా అని చూడకుండా డీప్‌కట్‌కు సంబంధించిన పనులకు, ఎప్రోచ్ కెనాల్సుకు, మిగతా పనులకూ 8 కోట్ల 78 లక్షల రూ.లు ఈ సంవత్సరం బడ్జెటులో పెట్టాము, పని కూడా మొదలు పెట్టామని మనవి చేస్తున్నాను. ఈ విధంగా పని జరుగుతున్నది. రైట్ కెనాల్ పని జరుగుతున్నది. గౌరవసభ్యులు చెప్పినదంతా సత్యమైనది. ఆ ధోరణిలోనే రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన ఉంది. ఈ డీప్ కట్ వ్యవహారం జరిగితే ఈ రైట్ కెనాలుకు నీరు ఇవ్వగలగడమే కాకుండా కుందు నదిద్వారా కాని ఈ కెనాల్‌ద్వారా కాని సోమశిల నదికి నీరు పోవడానికి వీలుంటుంది. అటువంటప్పుడు సోమశిల రెండవ స్టేజి పూర్తిచేస్తే కాని మద్రాసుకు నీరు పోయేటటువంటి అవకాశం లేదు. ఈ విధంగా మనం ఇమిడ్చుచున్నాము. రాయలసీమలో రైట్ కెనాల్ పూర్తిఅయి, లేకపోతే నీరు ఇవ్వము అనే మాట కానేకాదు. లేకపోతే మేము ఇవ్వము అని మద్రాసు రాష్ట్రాన్ని ఇరకాటంలో పెట్టడం కాదు. ఇది ఫిజికల్‌గా inter linked. That is how we have visualised in the Chief Ministers' Conference. అది లేకుండా మేము మంచి నీళ్ళు ఇవ్వాలంటే ఉప్ అంటే సోమశిలనుంచి నీరు పోదు. పోవాలి అంటే దానికి సరైన నదుపాయాలు చేయాలి. ఈ నీరు ఇవ్వడంలో ఈ విధంగా కొంత ఉపయోగం జరుగుతుంది. మనకు ఇదివరకు ఉన్న కమిట్‌మెంట్సుకు, దీనికి కావలసిన మొత్తం డబ్బు వెంటనే ఇవ్వగలమా, లేదా అనే సమస్య రావచ్చు. మద్రాసు రాష్ట్ర ప్రభుత్వానికి వరల్డు బ్యాంకు మంచి లోను దొరుకుతుంది. కాబట్టి ముందు మీరు డబ్బు పెట్టండి, తరువాత పరిశీలనగా పంచుకుందాము, అంతా మీమీద కాని అంతా మా మీద కాని వేసుకునేది లేదు అని చెప్పాము. మాకు

ఫ్రెండ్లీ రిలేషన్‌షిప్ ఉంది, ప్రోపర్ అండర్‌స్టాండింగు ఉంది కాబట్టి ఆ రకంగా చేసుకుందామని చెప్పాము. అది ఒక సౌకర్యం మనకు దొరుకుతుంది. ఏమిచేసినా సర్వత్రా లాభం కలిగే పని చేయడం మా ఉద్దేశ్యం. గౌరవ సభ్యులు చెప్పినది కూడా అదే. ఈ రైట్ కెనాల్ వ్యవహారంలో నాకు ఏ మాత్రం అనుమానం లేదు. దానిలో కూడా పని మొదలు పెట్టిస్తాము. ముందుకు పోదామని మనసు చేస్తున్నాను. రెండవ స్థాయి అని చెప్పిన పని బిట్వీన్ డీఫ్‌కట్ అండ్ సోమశిల ఏదైతే ఉందో— అక్కడ రెండు కెనాల్సు ఇదివరకు ఆలోచనలో ఉన్నాయి. నిజానికి గౌరవ సభ్యులు చెప్పినా, ఎవరు చెప్పినా ఒక ప్రక్క కెనాల్‌ను ఇంకొక ప్రక్కకు తీసుకొని పోవడం అనేది అర్థం లేనిమట అంటారు. అయితే ఇందులో మహారాష్ట్ర, కర్నాటక వారి 5+5 చొప్పున 10 టి. ఎమ్. సి. వాటర్ ఉంది కనుక వారు కొన్ని షరతులు పెట్టారు. మనకు ఈనాడు 10 టి. ఎమ్. సి ఒకేసారి మద్రాసు వారికి కమిటీ చేయడం వీలు కాదు. అయితే అది అవుతుందా లేదా అనే సంగతి కాకుండా మా కెనాల్‌లో మీరు ముట్టుకోవద్దనే మాట మాతో వారు అనలేదు. వారు స్పష్టంగా ఉన్నారు. అయితే ఈనాడు దానిలో ఏమి ఉన్నా పరిశీలన చేయాలి. లెఫ్టు సైడులో కెనాల్‌కు పెద్ద ఇన్వెస్టిగేషను చేయాలి. మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రి గారితో చేసిన ఒప్పందంలో ఇంకొక కండిషను ఇది. ఇది అంతా సర్వే చేసి పని మొదలు పెట్టాలి. అప్పుడే దానికి ఒక డివిజను శాంక్షను చేసాము. వారు దానికి డబ్బు ఇవ్వడానికి ఒప్పుకున్నారు. ఈ సర్వే జరుగుతుంది. మనకు ఈ రెండూ ఉంటాయా, ఒకటే చేస్తారా అంటే మా ప్రభుత్వం కూడా ఇప్పుడు ఆలోచన చేసి రెండుకు బదులు ఒకటే ఉంటే మంచిదని చెప్పే విషయంలో మాకు ఏ మాత్రమూ బేధాభిప్రాయం లేదు. మా అభిప్రాయం కూడా అదే. అయితే ఇది సాధ్యం అవుతుందా, దీనికి ఏమి చేయాలి అని ఉంది కొంతమందికి కోపం వచ్చినప్పుడు అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో యుద్ధం చేస్తాము అంటారు. యుద్ధానికి మేము కూడా తయారే, కాని అది అవసరమా, కాదా, అవసరం లేకుండా మనం సర్దుకొనడానికి వీలు ఉందా అని చూసుకోవాలి. నేను తప్పు కావచ్చు. నేను స్టడీ చేయాల, ఈ విషయాలలో విజ్ఞానం అంతా ఉందని చెప్పడానికి సాహసించలేను. We will be in a better bargaining position. అది ఏమైనా మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల వారిని కలిపి తీసుకొని పోదాము. వారు మన ప్రక్క రాష్ట్రాల వారు. వారికి మనకు గోదావరి, కృష్ణలతో సంబంధ బాంధవ్యాలు ఉన్నాయి. అందుచే ఈ ఇన్వెస్టిగేషన్సు అన్ని పూర్తి అవుతాయి. మన పనికి ఏమాత్రమూ అడ్డం రాకుండా చూసుకుందాము. రైట్ కెనాల్‌కు శ్రీ అయ్యపురెడ్డిగారు చెప్పినట్లు రెండు లక్షలు ఈ ప్రక్క, ఇంకొక రెండు లక్షల ఆ ప్రక్క ఇవ్వడానికి అవకాశాలు ఉంటాయి.

అవన్నీ ఇన్‌వెస్టిగేషన్ అయి ఈ 2 లక్షల రూ. లు ఎంత తొందరగా చేయగలమా
10-30 a.m. అని మేము ప్రయత్నం చేస్తాము. వారి శాంక్షన్‌తో నిమిత్తం లేకుండా పనులు కూడా మొదలు పెడతామని బాధ్యతతో నేను మనవిచేస్తున్నాను. శ్రీ రాజేశ్వరరావు గారు హైదరాబాదు పట్టణానికి శ్రీశైలం నుంచి నీరు తీసుకువెళ్లే పని విషయం చెప్పారు. దీని విషయం మేము చాలా ఆలోచించాము. సింకూరు ప్రాజెక్టుపైన అధారపడి హైదరాబాదు పట్టణానికి వచ్చే నీటి-సరఫరాను ఉమ్మడిగా చేయాలని ప్రయత్నం చేస్తున్నాము. గోదావరి నీటితో సంబంధం ఉన్న వ్యవహారంగా ఉండేటువంటి మాటతో వాళ్ళ ఏరియాలో సబ్‌మర్షన్కు అవకాశం ఉన్నందున కొంత ఆలస్యం అవుతున్నది. కొన్ని వారాలకు పూర్వం మా రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ లెవెల్‌లో నిర్ణయం తీసుకున్నాము. హైదరాబాదు పట్టణానికి నీటి సరఫరా ఇప్పుడు చాలా జాగ్రత్త పడి మొదట ఏర్పాట్లు చేసుకోక పోతే మనకు చాలా క్లిష్టమైన పరిస్థితులు ఎదుర్కొనవలసి వస్తుంది. ప్రజల ఉత్సాహంతో, చుట్టుప్రక్కల వారి సహకారంతో పెద్ద పరిశ్రమలు చాలా మనచుట్టూ వస్తున్నాయి. వాటిని దృష్టిలో పెట్టుకొని నీటి సరఫరావల్ల ఆగిపోయాయి అన్న అప్రతిష్ట రాకూడదనే ఆలోచన కూడా ఉన్నది. అందువల్ల మేము తీసుకున్న నిర్ణయం ఏమంటే ఏమైనా సరే Let us be very clear. Let us make up our minds. Let us prepare the blue print and take all necessary steps including survey and all that అని చెప్పాము. డిపార్టుమెంట్ వారు కూడా ఆలోచన చేస్తున్నారు. ఈ సర్వే పనికి వెంటనే శాంక్షన్ చేసే కార్యక్రమం జరుగుతున్నది. వెంటనే అది అతి తొందరలో పూర్తి చేసి శ్రీశైలం నుంచి అదనంగా 17, 18 టి. ఎమ్. సి లు గాని ఎంత అవసరం ఉంటాయో దానిని అక్కడ నుంచి హైదరాబాదు పట్టణానికి తెచ్చే పవ్రియత్నం చేస్తామని మనవి చేస్తున్నాను. శ్రీ రాజేశ్వరరావు గారు మహబూబ్‌నగర్ జిల్లా, గద్వాల తాలూకా, జూరాల పాప్రిజెక్టు గురించి చెప్పారు. జూరాల ప్రాజెక్టులో ఇంచుమించు 17, 18 టి.ఎమ్ సి. ల నీరు ఉంది. వారు వప్పుకొన్న ఒప్పందంలో కూడా ఉంది. కాబట్టి దానికి కూడా అత్మృత ఇవ్వాలని అన్నారు. అదికూడా తీసుకుంటాము. ఆ పాప్రిజెక్టును ఏవిధంగా తీసుకోవాలి చూసి ముందు చర్య తీసుకోడానికి పూనుకుంటాము. కృష్ణా నది నుంచి మదాప్రిసు పట్టణానికి పంపే నీటి-విషయంలో నేను ప్రెస్‌కు చెప్పిన దాంట్లో మొత్తం కంప్లీట్ కన్‌స్ట్రక్షన్ కోసం ఫైట్‌చేసి దానితో నిమిత్తం లేకుండా ఇస్తాము అన్నట్లుగాని రాయలసీమ ఇరిగేషన్‌తో రైట్ కెనాల్‌తో డీప్ కట్ లేకుండా అసలు జరగనే జరగదు అని చెప్పేటువంటి ఒకమూలవిషయం దృష్టిలోపెట్టుకొని నేను చెప్పాను. అది ఎవరికి ఏమీఅపోహ కలుగకూడదు: ఎవరికైనాఎక్కడైనా

అపోహ కలిగితే నేను క్షమార్పణ కోరడానికి తయారుగా ఉన్నాను. ఈ విధంగా మేము రాయలసీమ ప్రాంతానికి ఏ ఆతురత అక్కడి ప్రజలకు ఉందో, శాసనసభ్యులకు అందరికి ఉందో రాష్ట్ర ప్రభుత్వానికి కూడా ఉంది. ఇది ము.చ. తప్పకుండా అనుక్షణం దృష్టిలో పెట్టుకొని చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. సుందరయ్య :—ముఖ్యమంత్రిగారు చేసిన ప్రకటన సంతోషకరం. 1, 2 విషయాలు కూడా వారిని క్లారిఫై చేయమని కోరుతున్నాను. నాగార్జునసాగర్ కుడి కాల్వకు డబ్బు ఎప్పుడు వస్తుంది, ఎప్పుడు ప్రారంభిస్తారు ? ఈ కృష్ణలో మనకు వచ్చే సర్ప్లస్ వాటర్‌తో ఉన్న కుడి కాల్వను పొడిగించి శ్రీకాకుళం జిల్లాలోని మెట్ట ప్రాంతాలకు నీరు ఇవ్వడానికి సాధ్యం అవుతుంది. అది కూడా పూనుకోవాలి. దాని గురించి ముఖ్యమంత్రిగారు ఏమీ చెప్పలేదు. దాని గురించి కూడా నీరు ఉంది, మేము బాధ్యత తీసుకుంటాము అని వారు స్పష్టం చేయాలి. ఇదివరకే వారు పరిషత్తులో అన్నారు. దానినే ఇక్కడ కూడా శాసన సభలో ప్రకటించాలని కోరుతున్నాను. వారు చాలా మర్యాద మాటలతో కేంద్రప్రభుత్వాన్ని నొప్పించకుండా, ప్రక్క రాష్ట్రాలను నొప్పించకుండా చేసినందుకు నాకు ఏమీ అభ్యంతరం లేదు కానీ రాయలసీమ కుడి కాల్వ సేంక్షన్ కాకపోయినా మేము ప్రారంభిస్తాము అన్నారు. కొన్ని పనులు చేయవచ్చు. మనకున్న ఆర్థిక పరిమితులలో కొంతవరకు చేయగలము. కానీ కేంద్ర ప్రభుత్వం యొక్క పర్మిషన్ మహారాష్ట్ర, కర్ణాటక అభ్యంతరం పెట్టినా త్రోసేసి వారు పర్మిషన్ ఇచ్చినప్పుడే, దానికి కావలసిన ఫండ్స్ ఇచ్చినప్పుడే మద్రాసుకు నీటికి కాల్వ కానివ్వండి, కుందేరు కాల్వలోకి పోయిన నీరు కుందేరు మీదుగా రాయలసీమకు వదిలితే సోమశిలలో పడుతుంది. సోమశిల కాల్వనుంచి మద్రాసుకు ఇవ్వవచ్చు. కానీ రాయలసీమకు సున్నా, మిగిలిన అన్నిటికి సున్నా అవుతుంది. అందుచేత కేంద్ర ప్రభుత్వం చేత ఈ సర్ప్లస్ నీరు మనం ఉపయోగించుకునేందుకు ఇంకా ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా అడ్డు పెట్టకుండా దాంట్లో మొదటగా మనకున్న ఆర్థిక పరిమితులలో అయినా ఆ కుడి కాల్వ సేంక్షన్ చేయించుకొని దానికి కావలసిన డబ్బు కూడా వారు ఇచ్చేందుకు ప్రయత్నం చేయాలి. ఇది మన ప్రయారిటీ. అది లేకపోతే మేము ఏమీ చేయలేము, మా ప్రజల దగ్గిర నుంచి రెండు పర్యాయాలు రెండు కాల్వలకోసం భూములు సేకరించడం మా తరం కాదని కూడా మన ప్రజలకు కూడా వచ్చేట్లు స్పష్టంగా చెబితే బాగుంటుంది.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి :—జూరాల ప్రాజక్టుకు బచావత్ ట్రిబ్యునల్ క్రింద 18 టి.ఎమ్.సి నీరు రిజర్వు చేసినారు. ఆ నీరు ఏవిధంగా వాడుకోవాలి అన్న విషయం ప్రభుత్వం నిర్ణయించలేదు. ఒక వదంతి ఏమంటే అక్కడ ఏదో గార్లపాడు, అనుగుంట దగ్గిర డైవర్షన్ స్కీము పెట్టాలని అనుకుంటున్నట్లు. ఆ డైవర్షన్ స్కీమువల్ల ప్రయోజనం లేదు. అటువంటి ఆలోచన ఉంటే విడవాలి. రాకులపల్లి గ్రామం దగ్గిర రిజర్వాయరు కట్టడం ద్వారానే 18 టి.ఎమ్.సి. నీరును సక్రమంగా వాడుకునే అవకాశంఉంది. రెండో విషయం ఏమంటే ముఖ్యమంత్రిగారు శ్రీశైలంనుంచి

ఎడమ కాల్వద్వారా హైదరాబాదు సిటీ నీటి అవసరాలను పూర్తి చేసుకోవచ్చును అన్నారు. శ్రీశైలం కుడి కాల్వ ఇన్‌వెస్టిగేట్ చేసి కేంద్ర ప్రభుత్వంతో సేంక్షన్ తీసుకున్న తరువాత తిరిగి శ్రీశైలం ఎడమ కాల్వనుంచి హైదరాబాదు సిటీకి నీరు తెచ్చుకునేందుకు మంజూరు తెచ్చుకోడం చాలా కష్టం. అందుకని ఈ రెండు సైమల్‌టేనియస్‌గా జరగాలి. హైదరాబాదు నీటి అవసరాలు పూర్తి చేసేప్పుడు ఎడమ కాల్వ కల్వకుర్తి, అచ్చంపేట ద్వారా రావాలి కాబట్టి అవి క్రానికల్‌గా నీటి ఎద్దడి గల ప్రాంతాలు కాబట్టి అక్కడి ప్రజలయొక్క వ్యవసాయ అవసరాలు చూసేందుకు ప్రయత్నం చేయాలి.

శ్రీ డి.కె. సత్యారెడ్డి (గద్వాల్):— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు జూరాల ప్రాజక్టు ప్రారంభం చేస్తామని చెప్పారు. దాని సర్వే అయిపోయింది. మంత్రిగారు వచ్చి చూశారు. బచావత్ రిపోర్టు ప్రకారం ఆ ప్రాజక్టు నీరు అలంపూరు, గద్వాల, కొల్లాపూరు, వనపర్తి తాలూకాలకు వచ్చేది ఉంది. ఆ విషయం గట్టిగా చెప్పాలని కోరుతున్నాను. బచావత్ తీర్పు ప్రకారం 18 టి ఎమ్.సి.ల నీరు వస్తుంది దానిని శాశ్వత కరువు ప్రాంతాలైన ఈ తాలూకాలకు తప్పక ఇస్తామని ముఖ్యమంత్రిగారిని చెప్పమని కోరుతున్నాను

10-40 a. m. డాక్టరు యం. చెన్నారెడ్డి :—అధ్యక్షా, గౌరవనీయులైన సుందరయ్య గారు చెప్పిన రెండు విషయాలలో ఒకటి ప్రకాశం జిల్లాకు సంబంధించినది. ఆ విషయం ఇన్‌వెస్టిగేషను జరుగుతూ ఉన్నది. అది జరుగుతుందని చెప్పేడి మాట నేను ఆ జిల్లాలో పర్యటించినప్పుడు అధ్యక్షా, మీరు కూడా అదృష్టవశాత్తు అక్కడ ఉండడం వల్ల మీతో చర్చించాను, అక్కడి అధికారులతో. మేము బాధ్యతతోనే ఆ స్కీము తీసుకుంటామనే మాట చెప్పాము. అయితే డిటెయిల్డు ఇన్‌వెస్టిగేషను జరుగుతూ ఉన్నప్పుడు ఎప్పుడు అవుతుంది అనే మాట కాని అంతకన్నా డీటేయిల్సు కాని ఇదివరకు చెప్పజాలక పోయాను. కాబట్టి దీనిని రాష్ట్రప్రభుత్వము తప్పకుండా దృష్టిలో పెట్టుకుంటుంది. రెండవది, రైటు కెనాలు విషయంలో ముఖ్యంగా మీరు ముందుకు పోయినా, ఎంత ముందుకు పోయినా మరల అసలు సమయము వస్తే పుల్ సాంక్షను మరియు డబ్బు ఈ రెండు విషయాలలో మనకు ఆటంకాలుగా వచ్చి ఇరకాటంలో పడవచ్చును. అప్పుడు మీరు జాగ్రత్తగా ఉండాలి, మీరు సెంట్రల్ గవర్నమెంటుతో మెత్తని మాటలు మాట్లాడితే లాభము లేదని వారు అన్నారు. మేము ఎంత మెత్తగా ఉన్నా మా మాటలకు ఉన్న ధ్వని పెద్దగానే ఉన్నది. ప్రతి ధ్వని ప్రజలలో చూసినా చాలా ఉందని వారికు తెలుసు నా ధ్వని ఎంత ఉన్నా, అసెంబ్లీ సభ్యులు ధ్వని ఎంత ఉన్నా, చివరికి ప్రజల ప్రతిధ్వని వచ్చేటటువంటి పరిస్థితి ఎప్పుడయినా వస్తే మేమెవరము వెనుకాడబోమనే మాట నేను మనవి చేస్తున్నాను. అందుకని ఇప్పుడు మిగతా రాష్ట్రాల వారు లేకపోతే కేంద్రము, నేను ఏదో అడ్డము వస్తారని

ప్రిసంప్షన్ మీద పోకుండా నేను పోజిటివ్ అప్రోచ్‌తోనే పోతున్నాను. ఎందుకంటే అన్ని రాష్ట్రాలు మనతో సంపూర్ణముగా సహకరించడానికి తయారుగా ఉన్నాయి. రైటు కెనాలుతో వారికి ఏమీ ప్రశ్నయములేదు. తమిళనాడు రాష్ట్రము వారు ఇంకా ఒత్తిడి తెస్తున్నారు. మాఇంటరెస్టు, వారి ఇంటరెస్టు కలసిఉంది. అందుకని అది సాధ్యమవుతుంది.అయితే వారు చెప్పిన మాటలో కూడా చాలా యథార్థము ఉన్నది. మీ కెనాల్ ఇట్లాగే ఉంటే కుందేరు నది నుండి పోతుంది అంటే డీప్ కట్ పూర్తి అయిపోయి మన రైటు కెనాల్ కాకుండా ఉంటే అది ఈ కాల గడువులో ఈ పరిస్థితి ఏమీ తేలకుండా ఉంటుందని నేను అనుకోను. అది తేలుతుందనే విశ్వాసం, సాధించ గలుగుతుందనే విశ్వాసం నాకు ఉంది. ఇకపోతే జైపాల్‌రెడ్డి గారు మీరు వాటర్ సప్లయి తీసుకు పోతున్నప్పుడు లెఫ్టు కెనాల్‌తో దానిని ముడిపెడితే ఆలస్యము అవుతుంది. సాధ్యము కాకపోవచ్చును మీరు వెంటనే చేపట్టాలి అన్నారు. మేము కూడా వెంటనే చేపట్టాలి అన్నాము. ఎప్పుడు. ఎట్లా చేపడతాము అన్నది నేను ఎందుకు చెప్పజాలనంటే అది డిపార్టుమెంటువారు ఎగ్జామిన్ చేస్తున్నారు. దానిని ఈ దోరణిలోనే తొందరలోనే మొదలు పెడతాము. ఆ స్కీము ఇన్‌వెస్టిగేషను చేసి తీసుకుంటాము. అయితే అది పోతూ ఉంటే ఇరిగేషను కొరకు కూడా వారి నియోజకవర్గమైన కల్వకుర్తి మొదలగు ప్రాంతాలకు ఇరిగేషను పర్పస్‌కు ఎంతవరకు వాటర్ ఇవ్వగలము అనే మాట ఉంది. మేము ఈ మధ్యనే ఒక మాట అనుకున్నాము. అది ఏమంటే మంజీరా నుంచి హైదరాబాదు వాటరు తెస్తున్నప్పుడు గాని, పోచంపాడు నుంచి వరంగల్‌కు వాటర్ తెస్తున్నప్పుడు అది పెద్ద పైపుల ద్వారా గాని లేక కాలువల ద్వారా గాని వ్యవసాయానికి ప్రక్క ఉండే ఏరియాలకు నీరు ఇవ్వకుండా పోవాలని మాత్రము అనుకున్నాము. ఇక ఇరిగేషన్‌కు ఎంత అవుతుందో దాని యొక్క అయిడియా నాకు లేదు. అందుకని నేను ఇప్పుడు ఖచ్చితముగా ఆ కెనాల్ నుండి ఇరిగేషనుకు వాటర్ తీసుకుపోవడానికి అవకాశాలు ఉన్నాయా, లేవా అన్నది డిపార్టుమెంటు వారు స్టడీ చేస్తేనే కాని నేను చెప్పలేము. వారి ఆలోచనను దృష్టిలో తప్పకుండా పెట్టుకుంటాము. ఇది డ్రింకింగ్ వాటర్‌కి మాత్రమే అని చెపుతున్నాను. ఎందుకంటే వారు ఇరిగేషన్‌కి అన్నారు. మేము తీసుకుపోయే కెనాల్సు ద్వారా డ్రింకింగు వాటరు మేము ఇవ్వకుండా తీసుకుపోతాము వీరికి డ్రింకింగు వాటర్ సప్లయితో మాకు నిమిత్తము లేదనేటటువంటి ఒక భావన కలిగేటట్లుగా వ్యవహారము జరుగుతోందా అని నాకు అనిపిస్తోంది. అందుకని ప్రభుత్వము

ఒక నిర్ణయము తీసుకున్నది We will not allow any engineer to prepare a scheme for any big city and town without taking into consideration the supply of water to villages and intermediary villages అని చెప్పాము. Villagers will not be treated as second-rate citizens. ఒవే ఫీలింగు మేము చెప్పాము. అయితే ఇరిగేషనిది కూడా చెప్పాము. అది ఏమవుతుందో నేను చెప్పలేను. దానిని కూడా పరిశీలన మాత్రము చేస్తాము. గౌరవ నీయులైన సత్యారెడ్డిగారి నియోజక వర్గములో 18 టి. యమ్. సి. తో ఉన్న స్కీము సర్వే అయింది, అంతా రేడీ అయింది, ఎందుకు ఆలస్యము జరుగు తోందని అడిగారు. ఇందులో రెండు విషయాలు ఉన్నాయి. ఇందులో సబ్‌మెర్షన్ ఉంది. ఇంచుమించుగా 20 వేల ఎకరాలు సబ్‌మెర్షన్ అవుతాయి. దానిలో కర్నాటక రాష్ట్రానికి సంబంధించినది 4 వేల ఎకరాలు ఉన్నది. రాష్ట్రప్రభుత్వము వారితో మాట్లాడే దానిలో అదికూడా ఉన్నది. ఈ సబ్‌మెరషనుకు వారు ఒప్పుకోవాలి అది కొద్దిగా ఉన్నా వారు అంగీకరించవలసి ఉంటుంది. అది ఒకటి ఉంది. అయిన ప్పటికి ఏమీ జరగదం లేదు అనకుండా లిఫ్టు ఇరిగేషను ధోరణిలో ఇప్పటికి నీటి ఉపయోగం మొదలు పెట్టాము. ఇన్‌వెస్టిగేషన్‌లో తేలింది ఏమింటే రిజర్వాయరు కట్టడమే అవసరం. కడితే ఎక్కువ ఉపయోగకరంగా ఉంటుందని ఇంజనీర్లుకు కూడా భావము కల్గింది. కాబట్టి అది జరుగుతుందని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి:—కర్నాటక ప్రాంతములోని కొంత భూమి మునిగి పోతుందని చెప్పారు గార్లపాడు ప్రాంతములో రిజర్వాయరు కట్టినట్లయితే ఆ ప్రమాదము ఉత్పన్నము అవుతుంది, ఆ ప్రమాదము ఉంది. రాతులపల్లి ప్రాంతములో రిజర్వాయరు కడితే అటువంటి అవసరం ఉండదు. కాబట్టి అటువంటి ఆలోచన ప్రభుత్వము చేస్తుందా?

డా. యం. చెన్నారెడ్డి:—అది చేసినప్పటికీ కూడా ఇంచుమించు నాలుగు వేల ఎకరాలు కర్నాటక లోది ఉంటుంది. గౌరవసభ్యులకు సమాచారము సంపూర్ణముగా రానట్లు ఉంది.

శ్రీ డి.కె. సత్యారెడ్డి:—భూమి మునిగిపోయేది లేదు. కృష్ణా నది లోనే మునుగుతుంది.

డా. యం. చెన్నారెడ్డి:—ఏమయినా వారి ప్రాంతములోది కాబట్టి వారి అనుమతి కావాలి.

(2) Withholding the result of S.S.C. Examination of Jagityal Centre of Karimnagar District.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, ఈ సంవత్సరము యస్. యస్. సి. పరీక్షలకు సంబంధించిన ఫలితాలు కరీమ్‌నగర్ సెంటరువి, కరీంనగర్ జిల్లా జగిత్యాల సెంటరువి మొత్తము రిజల్ట్సు విత్‌హోల్డ్ చేయబడ్డాయని తెలిసినది. దీనికి కారణము ఏమిటంటే పరీక్ష సమయములో కొన్ని ప్రశ్నా పత్రాలు బైటికి వచ్చాయని, దాని వల్ల కాపీ జరిగిందనే అనుమానముతో ప్రభుత్వము ఈ పై రెండు సెంటర్లలోను ఉన్న వందల, వేల మంది విద్యార్థుల రిజల్టు విత్‌హోల్డ్ చేయడమువల్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు చాలా పెద్ద ఆందోళనకు గురవుతున్నారు. ఈ మధ్య ఊరేగింపులు కూడా జరుగుతున్నాయి. ఇప్పుడు ఏవయినా ప్రశ్నా పత్రములు ఎక్కడయినా పట్టుబడితే అందుకు కారకులయిన వారిని పట్టుకొని ఆ కొంతమంది విద్యార్థుల ఫలితాలను విత్‌హోల్డ్ చేయడమో లేక వారిని శిక్షించడమో చేయాలి కాని మొత్తము సెంటర్లలో ఉన్న వేలాది విద్యార్థుల రిజల్ట్సు విత్‌హోల్డ్ చేయడం వల్ల వారి విద్యా సమస్య నేడు తీవ్ర సమస్యగా ఉంది. వారి తల్లిదండ్రులు చాలా బాధపడుతున్నారు. ప్రభుత్వము న్యాయముగా ఆలోచించి వారి రిజల్ట్సు వెంటనే ప్రకటించాలని నేను కోరుతున్నాను

శ్రీ బి. వెంకట్రామరెడ్డి:—అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినటువంటి పరీక్ష ఫలితాలను అన్నిటినీ కూడా 25-6-1978 నే విడుదల చేయడం జరిగింది. ప్రత్యేక దూత ద్వారా వారి సర్టిఫికేట్సు కూడా పంపించడం జరిగింది 16-6-78 న ఫలితాలు పబ్లిష్ చేసిన తరువాత ఈ 3 వేల మంది ఫలితాలను స్క్రూటినైజు చేసి అందులో ఏమయినా మాల్‌ప్రాక్టీసెస్ ఉన్నవో లేవో చెకప్ చేసుకున్న తరువాత ఒక వారము రోజులలోనే ఈ రకంగా పరీక్ష ఫలితాలు స్క్రూటినైజు చేసి పంపించడము జరిగింది. రిజల్ట్సు రిలీజు చేయడం కూడా జరిగింది. దీనికి సంబంధించిన పత్రికా ప్రకటన ఇవ్వడం కూడా జరిగింది. కాబట్టి ఈ పాటికి ఆ విద్యార్థులకు సర్టిఫికేట్లు అందే ఉంటాయని నేను భావిస్తున్నాను ఒక వారం రోజులలోనే 3 వేల మంది రిజల్ట్సును డిపార్టుమెంటు వారు స్క్రూటినైజు చేసి పంపించడం జరిగింది. కాబట్టి ఈ సమస్య పరిష్కారమయిందని నేను మనవి చేస్తున్నాను.

Calling attention to matter of urgent Public importance

re: Decision of the Govt. to conduct the enquiry of Bhargava Commission in camera

శ్రీ పి సుందరయ్య :—అధ్యక్షా. భార్గవ కమిషను యొక్క విచారణ సాగుతూ ఉన్నప్పుడు మన నూతన మంత్రివర్గం ఏర్పడిన తరువాత దానిని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్న అభిప్రాయం వారికి కలిగింది. పోలీసు శాఖ ఈ భార్గవ కమిషను విచారణకు మొట్టమొదటి నుంచి వ్యతిరేకమే. అయినా కేంద్రప్రభుత్వము గత సంవత్సరము ఏర్పడిన తరువాత సుమారుగా 300 మందికి పైగా నక్సలైట్లను కాల్చి చంపడం జరిగింది. వారి రాజకీయాలు, వారి కార్యక్రమాలు గురించి ఇప్పుడు చర్చనీయాంశము కాదు. వారు ఎన్ని తప్పులు చేసినా చేతికి

దొరికినప్పుడు కోర్టుల ద్వారా విచారించి తగిన శిక్ష వేయడము మన న్యాయ సూత్రాల ప్రకారం జరగాలన్నది మానవతా సాంప్రదాయం. ఆ రీతిగా కాక చేతికి దొరికినప్పుడు చిత్రహింసలు పెట్టి, చెట్టుకు కట్టి కాల్చి వేసి అలా ఎందుకు జరిగిందంటే మేము గస్తీ తిరుగుతున్నప్పుడు మామీద మడుగు నుంచి తుపాకులు కాల్చారని. మేమప్పుడు ఆత్మరక్షణ కోసం తిరిగి తుపాకులు కాలిస్తే వారు చనిపోయారు, మాలో ఒక్కరికీ దెబ్బ తగలలేదు, మా ఉద్యోగస్తులలో ఒక్కరూ చనిపోలేదని పోలీసులు చెపుతున్నారు. ఇట్లాంటివి 116 ఘటనలు జరిగినవి మేము చేసిన తుపాకీ కాల్పులకు నాయకుల, దళనాయకులను మాత్రమే ఏరి ఏరి కాల్చడం వల్ల చనిపోయారు; మా దగ్గర తుపాకులు ఉన్నాయి అని అరకంగా ప్రచారం చేసుకుంటూ అక్రమంగా, చేతికి దొరికిన వారిని చిత్రహింసలు చేసి చంపారు. ఇకముందయినా యిటువంటివి జరగకుండా వుండాలంటే, దీనికి బాధ్యులయిన కొంతమంది ఆఫీసర్సుకు కొంతవరకు శిక్ష అయినా వేస్తే తప్ప లేకపోతే పోలీసు డిపార్టుమెంటుకు చేతికి
10-50 a.m. దొరికిన వారిని చిత్రహింసలు పెట్టడం. కాల్చి చంపడం పరిపాటి అయిపోతుంది కాబట్టి దీని గూర్చి విచారించండి అని చెప్పినప్పుడు—మాజీ హైకోర్టు జడ్జి తార్కుండే- సివిల్ లిబర్టీస్ తరఫున వారు ప్రాథమిక సాక్ష్యాలు సేకరించి- యివి ఎన్‌కౌంటర్స్‌లో జరిగినవి కావు, పోలీసులు కాల్చి చంపారు దానిని విచారించమని చెప్పినప్పుడు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది—కేంద్రం నుంచే కమీషన్ వేయ్యాలని. కాని, ఏ కారణం చేతనో ప్రధానమంత్రి విదేశీ పర్యటన చేస్తున్నప్పుడు అది కేంద్రప్రభుత్వ కమీషన్‌గా కాకుండా, రాష్ట్ర ప్రభుత్వ కమీషన్ క్రింద ఏర్పడిపోయింది. దురదృష్టవశాత్తూ, మరల ప్రధాని విదేశీ పర్యటన చేస్తున్నప్పుడే యీ భార్గవ కమీషన్ బహిరంగ విచారణ జరిపించవలసిన అవసరం లేదు, ప్రైవేట్‌గా, ఇన్ కెమెరా విచారణ చేయాలి—వారి తరపు న్యాయవాదులు, దానిలో పాల్గొంటున్న రాజకీయ పార్టీల ప్రతినిధులు మాత్రమే వుండవచ్చు, అంతేగాని కోర్టు ప్రోసీడింగ్సు బహిరంగంగా జరగకూడదు అని ప్రభుత్వం కోరడం చాలా విచారకరమైన విషయం. ఈ రకంగా చేయడం, పత్రికలలో వచ్చిన వార్తలనుబట్టి—మేము యిది కేంద్ర ప్రభుత్వం యొక్క అనుమతి తోనే చేశాము అని కూడా పత్రికలలో వచ్చిందని వింటున్నాను. అయితే, ఇప్పుడు నేను ఆ పత్రిక కటింగ్ యివ్వలేను, అది సరికాదని ముఖ్యమంత్రిగారు చెబితే నేను కరెక్టు చేసుకుంటాను. కేంద్ర ప్రభుత్వం యొక్క అనుమతి లేకుండానే, కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించకుండానే యీ విధంగా చేసే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నదా? లేదా? అని కాదు. రాష్ట్ర ప్రభుత్వానికి యింకా ఎక్కువ అధికారాలు వుండాలనే నా కోరిక; కాని, యీ ప్రత్యేక సందర్భంలో వారియొక్క అనుమతి లేకుండా, వారితో సంప్రదించకుండానే యీ రకంగా చేయడం చాలా విచారకరం, చాలా పొరబాటు అని మనవిజేస్తున్నాను. ఇటువంటి ఘటనలు జరిగినప్పుడు. గత ఏడెనిమిదేళ్లుగా జరుగుతున్న యిటువంటి ఘటనలపై ఎన్ని ఆందోళనలు చేసినా, ఎన్ని విజ్ఞప్తులు చేసినా వాటిని ఆ నాటి ప్రభుత్వంగాని, పోలీసు శాఖగాని అలక్ష్యం చేసి మేము పరిస్థితిని అదుపులో పెడుతున్నాం అని చెబుతూ చేతికి దొరికిన వారిని కాల్చిచంపడం, భీతావహం కలగజేస్తున్న విషయం జరిగింది. పోలీసుల యీ ప్రవర్తన అన్యాయం అని వ్యక్తులు, పార్టీలు హెచ్చరించడం జరిగింది. ఈ

విధంగా యికముందు జరగకుండా వుండాలంటే దీనికి బాధ్యులయిన ఆఫీసర్లుకు కొంత వరకయినా శిక్షవేస్తే తప్ప యీ పరిస్థితి సరికాదని చెబుతున్నాను. మాజిస్టీరియల్ ఎంక్వయిరీ, ఇన్‌కామెరా ఎంక్వయిరీ, రహస్య గూఢచారులు జరిపే విచారణపై ప్రజలకు విశ్వాసం లేదు. ఏమైనప్పటికి, యిప్పటికయినా న్యాయం జరగడానికి—జుడిషియల్ పబ్లిక్ ఎంక్వయిరీ జుడిషియల్ సీక్రెట్ ఎంక్వయిరీ కాదు—ఆ రకంగా జరిపిస్తేనే పోలీసులకు కొంత భయంగా వుంటుంది; ప్రజలకు కూడా విశ్వాసం ఏర్పడుతుంది. ఇటువంటి అన్యాయాలు గనుక జరిగినట్లయితే ప్రభుత్వం వూరుకోదు, ప్రజలు వూరుకోరు అనే అభిప్రాయం వారిలో కూడా ఏర్పడుతుంది. అది ఒక సంవత్సరం అయిన తరువాత, బహిరంగ విచారణ తరువాత, యీ రోజున ఆకస్మాత్తుగా కొత్తగా వచ్చిన ప్రభుత్వం—వారికి అనుభవం లేంటే వుండవచ్చు—వారు వచ్చిన మూడు నాలుగు నెలల్లోనే యింతకుముందు వున్నవారు చేసిన దానిని భరించవలసివస్తున్నదో నాకు తెలియడం లేదు మీరు అధికారంలో వుండగా యిటువంటిది జరిగి, యీ రకంగా గనుక ఏర్పడివుంటే అప్పుడు మీరు ఆ రకంగా ప్రవర్తించారంటే అర్థం చేసుకోవచ్చు. ఇంతకుముందు అధికారంలో వున్నవారు చేసిన అన్యాయాలకు సంబంధించి, కేంద్ర ప్రభుత్వం ఎంక్వయిరీ జరిపించాలని అన్నప్పుడు—ఆ ప్రకారం బహిరంగ విచారణ జరుగుతుంటే-దానిని మీరు వచ్చిన తరువాత రహస్య విచారణ చేయాలని అనుకోవడం ఎందువలన జరుగుతున్నది? అసలు ఎందుకయితే ఏర్పడినదో ఆ వుద్దేశానికి యిది వ్యతిరేకం. ఈ రకంగా రహస్య విచారణ జరపాలని అనడం అసలు యీ ప్రభుత్వానికే అంత శ్రేయస్కరం కాదని చెబుతున్నాను. ఒకటి అనవచ్చు – మా పోలీస్ మొరేల్ పోతుంది యీ రకంగా చేస్తే అని అనవచ్చు. నాకు తెలిసిన వార్తలను బట్టి యిదే రకంగా గనుక జరిగితే మేము యీ పోలీసు ఉద్యోగాలు చేయలేము, మేము ఇళ్ళకు పోతాం అని—వారు వత్తిడి తీసుకువస్తున్నట్లుగా తెలుస్తున్నది. అయితే దీనిని ముఖ్యమంత్రిగారు ఒప్పుకోకపోవచ్చు. ఎందుకంటే–ప్రభుత్వ వ్యవహారాలలో కొన్ని ఒప్పుకోవలసివస్తుంది; కొన్ని ఒప్పుకోకుండా దాచిపెట్టవలసివస్తుంది కాబట్టి. ఇది వాస్తవమని మాత్రం మాకు తెలుసు. అయితే, పోలీస్ మొరేల్ పోతుంది అంటే ఎందుకు పోతుంది? వారు సాధ్యమైనంతవరకు న్యాయంగా చేస్తూ ఒకటి రెండు సందర్భాలలో పొరబాట్లు చేస్తే పోలీస్ డిపార్ట్‌మెంట్ మొరేల్ పోవలసిన అవసరం లేదు. మనోదార్ఢ్యం పోవలసిన అవసరం లేదు. ఈ బహిరంగ విచారణ వలన మమ్మల్ని ప్రజలు అసహ్యించుకుంటున్నారు అని వారు బాధపడవలసిన అవసరం లేదు. వారు యిటువంటి అమానుషమైన పనులు చేసి, వాటిని దాచిపెట్టుకోవడానికి ప్రయత్నించినప్పుడే యిటువంటి పరిస్థితి ఏర్పడుతుంది. కమిషన్ ముందు ఆ విచారణలో భాగస్వామిగా నేను కూడా వుండి చూసినప్పుడు పదే పదే అడుగడుగునా పోలీసులు వారు ఇవ్వవలసిన డాక్యుమెంట్సు యివ్వకుండా, తిరస్కరిస్తువచ్చారు. డాక్యుమెంట్సు మా వద్ద లేవు అంటున్నారు. ఫొటోలు తీయించలేదు అంటున్నారు. వారు కాల్చివేసినవారిని—ఘర్షణలో చనిపోయారంటున్న వారిని—పోలీసులు ఫొటోలు తీయవలసివుండగా—పోలీసు నిబంధనలలో ఉచ్చితంగా

వుంది ఫోటోలు తియ్యాలని—మా వద్ద లేవు అంటున్నారు. ఎందుకని తియ్యలేదు? ఫొటోగ్రాఫర్ లేదు అంటున్నారు. హైదరాబాద్‌కు 60, 70 మైళ్ళ దూరంలో వుండి, గంట గంటకూ వైర్‌లెస్‌తో పోలీసులు తిరుగుతున్నప్పుడు ఫోటోగ్రాఫర్ లేదని, డైరీలు లేవని, చూపించమని, తగలబెట్టేశామని, పోస్టుమార్టమ్ రిపోర్ట్సు లేవని యీ రకంగా యిలాంటి సమాధానాలు చెబుతున్నారు. ఒక సంవత్సరం యింకా పూర్తి కాలేదు. గిరాయిపల్లి కేసు వుంది. వారు సాక్షులను తీసుకురాకుండా, మేము తీసుకువచ్చిన సాక్షులను బెదిరిస్తూ వచ్చారు. ఒక కేసయినా పూర్తి అయితే దానిపై భార్గవ గారు అభిప్రాయం తెలియజేస్తే భవిష్యత్తులో యిటువంటివి జరగకుండా వుంటాయనే ఆశతో ఎన్ని అభ్యంతరాలు పెట్టినా మేము పని చేస్తుంటే, ఆఖరికి యిప్పటికి ఒక కేసు కూడా పూర్తి కాలేదు. రెండవ కేసులో మా వైపు సాక్షులు పెట్టాము, కాని, వారు వాయిదా వేస్తున్నారు. రెండు కేసులలో వారు చేసిన అవకతవకలు కనబడిపోయినవి. పోలీసులు బోనులోకి వచ్చారు. వారు చేసిన అవకతవకలు—భార్గవ విచారించినప్పుడు, ప్రశ్నలు వేసినప్పుడు—ఏమి సమాధానం చెప్పాలా అని తలక్రిందులై పోయారు. వారు చెప్పినదంతా అబద్ధం అని బహిరంగంగా బయటకు వచ్చింది. పోలీసు మొరేల్ పెరగమంటే ఎట్లా పెరుగుతుంది? ప్రజలపై అత్యాచారాలుచేసి, దాచుకోలేక, పబ్లిక్ ఎంక్వయిరివచ్చినప్పుడు ఏ సాక్ష్యాన్నీ చూపకుండా, ఏ డాక్యుమెంటూ యివ్వకుండా, కప్పిపుచ్చడానికి ప్రయత్నిస్తుంటే వారు చెప్పినది అబద్ధమని, ప్రజలకు బహిరంగ విచారణలో తెలుస్తున్నప్పుడు పోలీస్ మొరేల్ ఎట్లా పెరుగుతుంది? ప్రజల దృష్టిని మళ్ళించడానికి ప్రయత్నించడం తప్ప యిదే మరేమీ కాదు. కాని మన ప్రభుత్వం ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రభుత్వం పోలీసులు చేసిన అత్యాచారాలను దృష్టిలోకి తీసుకుని పోలీసు శాఖను దిద్దడం గాకుండా, వారిని సమర్థిస్తుంటే, దానికి అనుకూలంగా ఇన్‌కామెరా విచారణ జరగాలని చెబితే దానివలన పోలీసు మొరేల్ పెరుగుతుందా? ఇటువంటి పోలీసుశాఖద్వారా మన దేశంలో పరిపాలన సాగాలా? దీనివలన ప్రజలకుగాని ఇతరులకుగాని, చివరకు ముఖ్యమంత్రి గారికి కూడా ప్రొటెక్షన్ వుంటుందనుకుంటున్నారా? ఎందుకంటే—ముఖ్యమంత్రి గారిని ఎవరయినా ఏమైనా చేస్తే, వారు నక్సలైట్సు చేశారని చెప్పే పరిస్థితి వస్తే ఇది పోలీస్ మొరేల్‌కు వుపయోగపడుతుందా? ప్రజలపై అత్యాచారాలు జరిపి, నక్సలైట్స్ అని చెబుతూ—ఉదాహరణకు యివాళ్ళ ముక్తదర్ కమిషన్ వుంది—యీ విధంగా ప్రజలపై అత్యాచారాలు చేయడం పోలీసు శాఖకు చాలా మామూలు అయిపోయింది. చేతికి దొరికిన వారిని వారికి యిష్టంలేని వారిని లాకప్‌లో పెట్టడం, చిత్రహింసలు పెట్టడం, కాల్చివేయడం చాలా మమూలు విషయం అయిపోయింది. వారు చేసిన ప్రతి పనికీ ప్రభుత్వం జుడిషియల్ ఎంక్వయిరీ ఏర్పాటు చేస్తే అప్పుడు వాళ్ళు అదుపులోకి వస్తా.. భార్గవా కమిషను విషయమై ఈ విధంగా చేయడం దానికి ఇవ్వవలసిన మర్యాదను
11-00 a m. ఇవ్వడం కూడా కాదు. ఒక సంవత్సరంపాటు బహిరంగంగా విచారణ జరిపిన తరువాత ఇప్పుడు రహస్యంగా జరపాలంటే అర్థం లేదు. కేంద్ర ప్రభుత్వం వారి సలహాతో ఏర్పాటు చేసిన ఈ భార్గవా కమిషను రహస్యంగా విచారణ జరపాలనే

విధానాన్ని మానుకుని బహిరంగంగానే జరిపించాలని కోరుతున్నాను. 116 స. ఘటనలు విచారించాలని మేము అనడం లేదు. వెంగళరావు గారి టరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ పై ఏర్పడిన కమిషను కాని మేము కోరిన టరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ కాదు. 116 కేసులు విచారించాలంటే పది, పదిహేను సంవత్సరాలు పడుతుంది. ముఖ్యమైన 10—15 కేసులపై విచారణ చేసి త్వరగా ముగిస్తానని ఆయన కూడా అన్నాడు. ఒక కేసు చూచిన తరువాతనే తీర్పు ఇవ్వాలంటే ఆయనకు కూడా సాధ్యం కాకపోవచ్చు. 5-10 కేసులైనా చేస్తే కాని సాధ్యం కాకపోవచ్చు. ఈ రోజున పోలీసులు ఎడాప్టు చేస్తున్న విధానం ప్రకారం ఎంత కాలమైనా పట్టవచ్చు. వారినుంచి సహకారం రావడం లేదు. ఎక్కువ కాలం పట్టడంవల్ల మాకేమీ ఉపయోగం లేదు. పోలీసులు పూర్తి సహకారం యిస్తే ఐదారు నెలల్లో ఐదారు కేసులైనా పూర్తి చేయవచ్చును. పోలీసుల నుంచి సహకారం వస్తుందని నాకైతే నమ్మకం లేదు. మంత్రిగారు చెప్పినా లాభం లేదు. ఇప్పుడు జరుగుతున్న రెండు కేసులు, వీలునుబట్టి మరొక రెండు కేసులు డిసెంబరు లోపల చేయవచ్చును పోలీసుల నుంచి సహకారం వస్తే. కనీసం ఇప్పుడు చేస్తున్న రెండు కేసులైనా బహిరంగ విచారణ ద్వారా పూర్తి చేస్తే బాగుంటుంది. అఫిషియల్ నోటిఫికేషను ఇవ్వాలని కాదు. అట్లా చేస్తే కొన్ని చిక్కులుండవచ్చు. వారిని రిక్వెస్టు చేయవచ్చు. పోలీసుల మొరేల్ కాపాడాలనే పేరుతో బహిరంగ విచారణ లేకుండా చేయడమంటే పోలీసులు ఇష్టం వచ్చినట్లు చేస్తున్న పనులను సమర్థించడమే అవుతుంది. ఈ విధంగా బహిరంగ విచారణ లేకుండా చేసి పోలీసు మొరేల్ ను కాపాడాలనే సిద్ధాంతం మన దేశానికి ప్రజాస్వామ్య విధానానికి మంచిదికాదు. పోలీసులు ఎన్ని అన్యాయాలు చేసినప్పటికి వారినేమీ చేయరు, బలం ఉంటే వారిని ఎదుర్కోవడం తప్ప మరొక మార్గం లేదనే భావాన్ని ఆయుధాలను ఆయుధాలతోనే ఎదుర్కోవాలనే భావాన్ని యువకులలో ప్రోత్సహించడం తప్ప మరేమీ కాదు. బలం లేనప్పుడు తన్నులు తింటూ బలం వచ్చినప్పుడు ప్రతీకారం తీర్చుకునే ధోరణిని ప్రోత్సహించినట్లు అవుతుంది. వీటిని ముఖ్యమంత్రిగారు దృష్టిలో పెట్టుకుని బహిరంగ విచారణ కొనసాగిస్తామని కాని నిర్ణయాన్ని పునరాలోచన చేస్తామని కాని చెప్పడం మంచిది.

శ్రీ ఎమ్. చెన్నారెడ్డి :—అధ్యక్షా, ఈ మస్యకు సంబంధించిన విషయాలు ముఖ్యమైనవే కావచ్చు. నక్సలైట్లు ఏమి చేస్తున్నారు. పోలీసులు ఏమి చేస్తున్నారనేది సమస్యకాదు. నేను ఎవరిని డిఫెండ్ చేయడం కాని ఆఫెండ్ చేయడం కాని లేదు. దీనిపై చాలా సేపు చెప్పవలసి ఉంటుందని సుందరయ్య గారు అన్నారు. ఇప్పటికే చాలా సేపు చెప్పారని నాకు అనిపించింది. నక్సలెట్ల యెడల పోలీసుల కాండక్టు విషయం సమస్యకాదు. దానిపై విచారణ జరుగుతుంది. అందులో ఏమీ అనుమానంలేదు విచారణ జరిగే పద్ధతి విషయంలో, పబ్లిక్ గానో ఇన్ కెమరా గానో అనేదే తప్ప వేరే సమస్యలేదు. భార్గవా కమిషను విచారణకు అడ్డం వచ్చి దుర్మార్గాలను దౌర్జన్యాలను అక్రమాలను అన్యాయాలను చేసిన పోలీసులపై ఏమీ చేయకూడదనే ధోరణి ప్రభుత్వం తీసుకోవలసిన అవసరం లేదు. తీసుకోడం లేదుకూడా. భార్గవా గారు చాలా అనుభవం కలిగినవారు. ఈ విషయాలు బాగా తెలిసినవారు. 70 సంవత్సరాలు పైన వయస్సు ఉన్నవారు. ఈ కమిషను This is not the

deciding body. It is a factt-finding Commission. వారు ఒక అభిప్రాయం ఇస్తారు అనుకోండి. ఫలానా సందర్భంలో పోలీసుల బాధ్యత నక్సలైట్ల బాధ్యత అని ఇస్తారనుకోండి. దానిపై ప్రాసిక్యూషన్ జరిపే సందర్భంలో బహిరంగంగా ఉండాలనుకుంటే అది వేరు విషయం. నాకు సంపూర్ణంగా తప్పులు చేసిన పోలీసు వారిపై శిక్షలు పడాలనే విశ్వాసం ఉంది. అట్లాగే హత్యలు చేసిన నక్సలైట్లపై కూడా కఠినమైన చర్యలు తీసుకోవాలి. మనం తీసుకోవాలి, ప్రజలు తీసుకోవాలి, సమాజం తీసుకోవాలి. కేవలం పోలీసువారిని అరికట్టినంత మాత్రంచేత ప్రజాస్వామ్యం ఉంటుందని నేను అనుకోడంలేదు. ఈ విధంగా ముఖ్యమంత్రి గారిపైన కూడా ఏమైనా చేయవచ్చును అన్నారు ఆ విధంగా దేశానికి బలి అయే కాలం వచ్చిననాడు నాకేమీ బాధలేదు.

శ్రీ పి. సుందరయ్య :—నేను అన్నది పోలీసు వారినుంచే ఏమైనా వస్తుంది, అని—నక్సలైట్ల నుంచి కాదు.

శ్రీ ఎమ్. చెన్నారెడ్డి :—దానికెట్లా చేయాలో నాకు తెలుసు. ప్రజాభిప్రాయం నిర్మాణం విషయంలో నాకు నక్సలైట్లతో భేదాభిప్రాయం లేదు. కాని ఒకటి చెప్పాలి. Democracy and Nexalites cannot go together. This is a fact finding Commission. They have been entrusted with 41 cases and also they have been entrusted with 300 murder cases committed by the naxalites. అందుకు అహూతి కావలసి ఉంటే నాతోబాటు సోదరులు చాలామంది ఉన్నారు. నా పేరు వ్రాసుకోవాలనుకుంటే వ్రాసుకోవలసిందని చెబుతున్నాను. నక్సలైట్ల యెడల విద్వేషం కూడా లేదు. ఆ ఎంక్వయిరీ కాలేదు, ఈ ఎంక్వయిరీ కాలేదు. ఒక దానితో ఇంతకాలం పట్టింది. మేము ఎక్కడైనా న్యాయానికి అడ్డం వస్తే—We feel guilly and stand before the public opinion and we stand before the Assembly as guilty people.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—పోలీసు వారికి ప్రభుత్వానికి భేదం ఏమి? ప్రభుత్వ పోలీసు, పోలీసే ప్రభుత్వం.

శ్రీ ఎమ్. చెన్నారెడ్డి :—ఐతే ప్రతిపక్షం కూడా అందులో వస్తుంది. వారిపై చర్య తీసుకోబోవడం లేదు. శాసన సభ లేనిదే ప్రభుత్వం ఎక్కడ ఉంది ?

శ్రీమతి ఎమ్. స్వరాజ్యం (తుంగతుర్తి) :—ఈ సమస్యపై ఇంత ఉద్రేకంగా ముఖ్యమంత్రి గారు చెప్పటంతో పోలీసులను సమర్థించినట్టే అవుతుంది కాని మరొక రకంగా కనబడడం లేదు.

శ్రీ ఎమ్. చెన్నారెడ్డి :—ఎట్లా కనబడాలో అట్లా కనబడుతుంది. కమిషను
11-10 a.m. నుంచి ఏమైనా మాకు పోలీసు కోఆపరేట్ చేయడం లేదని వస్తే దానికి పూచీ తీసుకోవడానికి తయారుగా ఉన్నాను. ఇంక్వయిరీకి అడ్డం రాలేదు. యథాతథంగా జరగాలనే చెప్పాం. ప్రెస్సు వారి ఉద్దేశించి చెప్పింది — వారు విచారణ జరిగేవి వ్రాస్తుంటారు. వారేమి చేస్తారు ? ఎప్పుడూ రెండు రకాల అభిప్రాయాలూ

ఉంటాయి. ఏదైనా మేము ఉన్నాము. ఫేక్టుఫైండింగు కానియ్యండి, రిపోర్టుఇవ్వనివ్వండి. ఆ రిపోర్టుపైన ఆలోచన చేస్తాము. తప్పు పాత ప్రభుత్వానిదా మా ప్రభుత్వానిదా అనేది ఏమీ లేదు. తప్పు చేసిన వారు ఏ ప్రభుత్వములో వారైనా వరే చర్య తీసుకుంటాము ఎంక్వైరీ చేస్తున్నాము. దానికి సంబంధించిన వారందరిని సహాయం చేయమని నేను ఈ వేదిక నుంచి కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం అనుమతి తీసుకున్నారా లేదా అంటే దానికి నాకు దానిపైన స్పష్టమైన అభిప్రాయం లేదు. అనుమతి తీసుకోవలసిన అవసరం ఉందని నాకు కనిపించలేదు. అనుమతి అనేది టెక్నికల్ పదము. వారితో మాట్లాడారా అంటే నేను అందరితోను మాట్లాడాను. ఆ మాట్లాడే పద్ధతి వేరు. నేను ముఖ్యంగా ప్రధానమంత్రిగారితో హోం మంత్రిగారితో మాట్లాడాను. ఒకసారికాదు అనేక పర్యాయాలు వారితో మాట్లాడాను. గౌరవనీయ సభ్యులతో కూడా అనేక సార్లు మాట్లాడాను. హోం డిపార్టుమెంటు హోం సెక్రటరీగారితో కూడా మాట్లాడాను. Without coming in the way of enquiry— ఈ విధంగా ఇన్ కెమెరా చేస్తే బాగుంటుందని అన్నాము. I would not have done it but the other parties have insisted it. దయచేసి ఫేక్టు ఫైండింగు కొరకు తోడ్పడాలని నేను ప్రార్థిస్తున్నాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—అధ్యక్షా, నేను తార్కుండే భార్గవా కమీషన్ ముందర ఎప్పియర్ అయ్యాను.

Sri S. Alwar Das :—Point of order, Sir, "Thers shall be no debate on such statement at the time it is made but each member in whose name the item stands in the list of business may, with the permission of the Speaker, ask a question... and no member shall be allowed to make any speech while calling attention of the Minister to any matter of urgent Public Importance" సుందరయ్యగారిని మీరు ఎలా చేసి అది బ్రేక్ చేశారు. If law-makers break rules, there will be choas in the House and we are..

Mr Speaker :— I appreciate you, Mr. Alwar Das. But you cannot dictate to me about the rules.. I know the rules and inspite of that, I am permitting him to put that question.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—తార్కుండే కమిషన్‌దే తరపున నేను భార్గవా కమిషన్ ముందర ఎప్పియర్ అయ్యాను. అప్పుడు కూడా నేను భార్గవా కమిషన్ ముందర తార్కుండే కమిషన్ తరపున నేను సుస్పష్టం చేసింది ఏమిటంటే ఈ కమిషన్ చాల త్వరగా ఎంక్వయిరీ కంప్లీటు చేయాలి అని. వీలైతే జనవరి 78 లోపల రిపోర్టు సబ్‌మిట్ చేసేదానికి మేము కమిషన్‌తో సహకరించేదానికి సంసిద్ధంగా ఉన్నామని, ఎక్కువ సాక్ష్యాలు కూడా విచారించము, 4 కేసులు మాత్రమే విచారిస్తామని చెప్పాను. రెండు కేసులలో సాక్ష్యాన్ని విచారించాము. ఒకటి ఇంచుమించు పూర్తి అవుతుంది. ఇంకొకటి కూడా జరపవలసిన అగత్యం ఉంది. ఒక సంవత్సరం కమిషన్ ఓపెన్‌గా బహిరంగంగా జరిగింది. పత్రికలలో కూడా వచ్చింది. ఇప్పుడు

ఉన్నట్లుండి ఒక సంవత్సరము జరిగిన తరువాత ఈ కమిషన్ పైన బురఖా వేయ వలసిన అగత్యం ఈ ప్రభుత్వానికి ఏమి వచ్చింది. What are the extra-ordinary circumstances which impelled this Government to put this Commission under the 'Burkah'.. There are no circumstances. తరువాత ఇండియాలో ఎక్కడా ఏ కమిషను ఎన్‌క్వయిరీ అయినా ఇన్‌కెమెరా జరిగిందా? ఇది ఇప్పుడు ఇన్‌కెమెరా జరగడంవల్ల అదనంగా ఏమైనా లాభం వస్తుందా? ఇంకా ఎక్కువ నష్టము వస్తుంది. అక్కడ ఇంకా ఏమి చెప్పారో అని ప్రజలు ఊహించుకునేదానికి వీలుంటుంది. అక్కడ సాక్ష్యమిచ్చినవాడు రేపు ప్రెస్ స్టేట్‌మెంటు ఇవ్వవచ్చు. అట్లా కాకుండా ఓపెన్ ఎన్‌క్వయిరీ ఉంటే ప్రజలకు సుస్పష్టంగా తెలిసిపోతుంది. లేకపోతే స్పిరిట్ ఆఫ్ ది కమిషన్ ఇట్‌సెల్ఫ్ విల్‌బి డిఫీటెడ్. నేను విజ్ఞప్తి చేసేది ఇప్పటికైనా తార్కుండే కమిషన్ తరఫున మనకు ఇప్పుడు ఉన్న రెండు ఇన్సిడెన్స్‌ను పూర్తి చేయడానికి అవకాశం ఇవ్వండి. ఈ రెండు ఇన్సిడెన్సు రిపోర్టు కంప్లీటుగా వచ్చిన తరువాత మీరు కమిషన్ క్లోజు చేసినా ఏమీ అభ్యంతరం ఉండదు.

శ్రీ ఎం. ఓంకార్ :—ఇప్పుడు సమస్య ముఖ్యమంత్రిగారు రేపు ఏమి రిపోర్టు వస్తే ఏమి చేయబోతారు అనేది కాదు. ఇది ప్రజాతంత్రానికి సంబంధించిన విషయం. వెంగళరావుగారు ప్రభుత్వమే బహిరంగ విచారణకు అంగీకరించింది, అటువంటప్పుడు ఈ ప్రభుత్వం దానికి విరుద్ధంగా రహస్య విచారణ చేయించడం ఎందుకు? ఇది విచిత్రకరమైన పరిణామం. దీనికి బహిరంగ విచారణకు అవకాశం ఇవ్వాలి. ఈ సంవత్సరం ఆఖరివరకు దీని గడువును కూడా పొడిగించాలని కోరుతున్నాను. తరువాత పోలీసులు చాల హెరాస్ చేస్తున్నారు. ఇందులో సాక్ష్యము ఇచ్చినవారిని హెరాస్ చేస్తున్నారు. అది కమిషన్ ముందరకూడా ఉంది. సి.బి.ఐ.కి చెప్పడం కూడా జరిగింది. అందుకని ఈ విషయం వరకే గవర్నమెంటు పరిమితం అయి బహిరంగ విచారణకు అవకాశం ఇచ్చి గడువును ఈ సంవత్సరం ఆఖరువరకు పెంచి కనీసం ఈ రెండు కేసులు అయినా అయ్యేటట్లు చూడాలి.

Sri S. Jaipal Reddy :— Mr. Speaker Sir, I sought your permission....to put a question....

Mr. Speaker :— No, I am not giving permission..I am sorry to say that Mr. Jaipal, you know, under the Rules, only one member who raised the issue can be asked to question. But every member is getting up and wanted to put a question. It amounts to almost a debate. I have not allowed any debate here.

Sri S. Jaipal Reddy : —Sir, I have already sought your permission in your Chambers, but I don't know what happened in the meanwhile......

Mr. Speaker :— But, you are doing yourself all these things. Every member is getting up and putting a question without even

obtaining permission of the Chair. You are not even observing the ordinary etiquette . . . that is the whole trouble with you . . . I am sorry to say that Mr. Jaipal. You must also see that some dignity is attached to the Chair you know . , .

Sri. S. Jaipal Reddy:— I sought your permission,Sir, you did permit me. .

Mr. Speaker:—That is regarding some other matter. I will never permit any member to put any question, other than who raises the issue.

Sri S. Jaipal Reddy:—I am very sorry to say that the memory of the Chair is very short . . . .

Mr. Speaker:—If your memory is short, my memory cannot be short in your opinion, But I request you not to pass any such remarks hereafter . .

శ్రీ పి. సుందరయ్య:—ఆ కంట్రవర్సీలోకి పోకుండా మీ దృష్టికి నేను ఒకటి తీసుకురాదల్చుకున్నాను. నాకు కూడా ముఖ్యమంత్రిగారి సమాధానం సంతృప్తికరంగా లేదు. అదే విధంగా మిగతావారికికూడా చాల అసంతృప్తిగా ఉంది. ఈ విషయం ఇంకా చర్చించాలని అందరికీ ఉంది. అందుచేత ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ఏమైనా చెప్పదలచుకుంటే వారికి హక్కు ఉంది. చెప్పడం కూడా మంచిదే. తరువాత రూలు 60 క్రింద దీనిమీద కొంత డిస్కషన్ జరిగే దానికి అవకాశం ఇవ్వమని మేము తీర్మానం ఇస్తున్నాము. దానిని సీరియస్‌గా ఆలోచించి ఆ డిస్కషన్‌కి అవకాశం ఇవ్వమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—దానిని మీరు అడగవచ్చు. రూలు 60 క్రింద మీరు అడగవచ్చు. బాగానే ఉంది. కాని మనం కొన్ని రూల్స్ ఫాలో అవ్వాలి.

శ్రీ పి. సుందరయ్య:—రూలు 329 క్రింద ఇచ్చిన వాడిని నేను. దాని పరిమితికూడా నాకు తెలుసు. ఇది మొదటనే రూలు 329 క్రింద ఇవ్వడము నా పొరబాటు.

మిస్టర్ స్పీకర్ :—రూలు 60 క్రింద తీసుకువస్తే 2 గంటలు చర్చించడానికి అవకాశము వుంటుందని తెలియచేశాను.

శ్రీ పి. సుందరయ్య:—రూలు 329 క్రింద అడ్మిట్ చేసిన తరువాత మరల మార్గం లేదు అని అన్నారు. ఆ రోజున అవకాశము యిస్తాను. సంతృప్తి కరంగా లేకపోతే అప్పుడు నోటీసు యివ్వండి. కన్సిడర్ చేస్తాను తమరు అన్నారు.

Mr. Speker:—I am telling you only the scope of rule 329.

శ్రీ పి. సుందరయ్య:—రూలు 329 క్రింద తీసుకురావడం నా పొరపాటు అయినది. ఈ రోజున రూలు 60 క్రింద నోటీసు యిస్తాను. మీరు దయతో ఆలోచించి మాకు అవకాశము యివ్వాలని కోరుతున్నాను.

Announcement

Re: Adress by the President of India.

Sri M. Channa Reddy:—Sir, with your permission, one announement I would like to make:—

"I have great pleasure in announing to the House that the President of India has been pleased to address the Members of the Andhra Pradesh Legislative Assembly and the Andhra Pradesh Legislative Council in the Assembly hall at 4-30 p.m., on 28th June 1978. I request all the Hon'ble members to be present on the occasion."

శ్రీ కె. గోవిందరావు:—అధ్యక్షా, ఎయిర్ పోర్ట్‌కి చాలమంది శాసనసభ్యులు వెళ్ళాలని కూర్చొని వున్నాము. మాకు సరకమైన ట్రాన్స్‌పోర్టు అరేంజిమెంట్ చేయలేదు. ఒక్కొక్కరు టాక్సీలు చేసుకువెళ్ళాలంటే చాల అయిపోతుంది. ఇక ముందైనా ఇట్లా జరగకుండా ట్రాన్స్‌పోర్ట్ అరేంజిమెంటు చేయాలని ట్రాన్స్‌పోర్టు మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను.

శ్రీ యం. చెన్నారెడ్డి:—ఇదివరకు వున్న సంప్రదాయము నాకు తెలియదు. ఇలాంటి సందర్భాలలో ట్రాన్స్‌పోర్టు ఏర్పాటు చేయిస్తాను.

Matter Under Rule 329

Re: (3) Fall in the Results of Urdu Medium Intermediate Examinations.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:—అధ్యక్షా, ఇది ఇంటర్‌మీడియట్ విద్యార్థుల ఉర్దూ మీడియంకు సంబంధించినది. చాలామంది లింగ్విస్టిక్ మైనారిటీస్ హైదరాబాదులోను, జిల్లాలలోను వున్నారు. వారికి మాతృభాషలో విద్యను గరపడానికి తగిన శ్రద్ధను చూపించకపోతే స్టాండర్డ్సు మెయిన్‌టెయిన్ చేయడము కష్టము. ఈ సంవత్సరం వాటి ఫలితాలు ఒక శాతానికి పడిపోయింది. ఈ అధ్వాన్న స్థితికి కారణము ఏమిటి? ఉర్దూ ఉపాధ్యాయులు లేరా? టెక్స్ట్ పుస్తకాలు లేవా? ఏమాత్రము పద్ధతిని అనుసరించకుండా తెలుగు చెప్పే ఉపాధ్యాయులకు ఉర్దూ పేపర్సు ఇవాల్యుయేట్ చేయాలని చెప్పడంజరుగుతున్నది. అల్పసంఖ్యాకులైన ఉర్దూ భాష చదువుకొనే విద్యార్థులు తమ స్థాయి పెంపొందుకొనేదానికి యిబ్బంది కలుగుతోంది. నష్టము కలుగుతున్నది. దీనిని స్ట్రీమ్‌లైన్ చేయడానికి డైరెక్టరేట్‌లో ఒక ప్రత్యేకమైన సెల్ ఏర్పాటు చేసి సకాలములో పుస్తకాలు అదించి, విద్యార్థులకు చదువు నేర్పించి, పరీక్షలు జరిపి మిగతా విద్యార్థుల స్థాయిలా సమానముగా వచ్చే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఫలితాలు 1 శాతానికి పడిపోయినట్లు కన్పిస్తున్నది. మంత్రిగారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—అధ్యక్షా. గౌరవ సభ్యులు చేసిన సూచన చాల సమంజసమైనదే కాని వారిచ్చిన వివరాలలో కొంత తేడా వుంది. 1976లో ఉర్దు మీడియంలో 4.8 శాతము పాస్ అయితే 1977లో 14.50 శాతం పాస్ అయినారు 1978లో 13.88 శాతం పాస్ అయినారు. 1 శాతము అనేది తప్పు సమాచారము అది 13.88 శాతము మోడరేషన్ లేకుండా 13.88 శాతం పాస్ అయినారు మోడరేషన్ తరువాత 14.5 శాతము పైన పాస్ అయినారు. ఉర్దూలో పాస్ అయినవారు గతములోకన్నా తగ్గినారనేది కరెక్టుకాదు. వుండవలసినంత లేదనేది వాస్తవము. ఉరూ మీడియంలోగాని, తెలుగు మీడియమ్‌లోగాని సూడెంట్సు ఎందుకు తప్పుతున్నారు అనేది పరిశీలనలో వుంది. ఉర్దూ మీడియంకు సంబంధించి నంతవరకు వారు చేసిన సూచన పరిశీలన చేయిస్తాను. ఉర్దూ అకాడమీ వారిని ఆహ్వానిస్తున్నాను. దీనికి సంబంధించిన వారందరితో మీటింగ్ ఏర్పాటుచేసి ఏమి చేస్తే బాగుంటుంది, టెక్స్టట్ బుక్స్ అవైలబుల్‌గా వున్నాయా? లేకపోతే ఏమి చర్యలు తీసుకోవాలి. వీరికి స్పెషల్ కోచింగ్ యివ్వడము అవసరమా, ట్రెయిన్ టీచర్స్ వున్నారా లేదా అనేది చూస్తున్నాము. గౌరవ సభ్యులు సూచనలు చేస్తే వాటిని కూడ పరిశీలనలోకి తీసుకొని స్టాండర్డ్స్ ఇంప్రూవ్ చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

## PAPERS LAID ON THE TABLE.

(1) G.O. Ms.No.1687, Revenue(U) Department dt: 20-12-77.

The Minister for Revenue: (Sri N. Janardhan Reddy) :— Sir, I beg to lay on the table a copy of the G.O.Ms.No: 1687 (Revenue (U) Department, dated: 20-12-1977 issued under rule 39 of the Rules for the supply and distribution of stamps as in force in the State of Andhra Pradesh, and published at page 1810 of Issue No.51, dated ;22nd Decmber 1977 of Rules an Extract of Part-I of the Andhra Pradesh as required under Section 75 (A) of the Indian Stamp Act.

(2) State Administrative Report of Public Libraries for 1976-77.

Minister for Tourism (Smt.Roda Mistry);—Sir, I beg to lay on the Table a copy of the State Administration Report of the Department of Public Libraries for the year 1976-77 as required under section 8 (e) of the Andhra Pradesh Public Libraries Act, 1960.

(3) 16th and 17th Annual Reports of Tungabhadra Steel Products Limited for 1975-76 and 76-77.

Minister for Agriculture (Sri Y. Venkata Rao) —Sir, with permission on be half of the Minister for Major Irrigation. I beg to lay on the table a copy in each of the (1) 16th Annual Report for 1975-76 of the Tungabhadra Steel Products Limited, together with the Audit report thereon for the year 1975-76, (2) 17th Annual Report for 1976-77 of the Tungabhadra steel products Limited, together with the Audit Report thereon for the year 1976-77, as requied under section 619A (2) of the Indian Companies Act, 1956.

(4) Notifications to A.P. Motor Vehicles Rules, 1964.

Sri C. Dass :—Sir, with the permission of the Chair, on behalf of Sri A. Vengal Reddy, Minister for Transport, I beg to lay on the Table a copy in each of the following notifications containing amendments to the Andhra Pradesh Motor Vehicles Rules, 1964 as required under section 133 of the Motor Vehicles Act, 1939 :

1. G.O.Ms. No : 716, T.R. & B(Transport-I) Department., Dated: 24th November, 1977.
2. G.O.Ms. No:723, T.R. & B.,(Transport-I) Department, Dated : 8th December, 1977.
3. G.O.Ms. No : 17, T.R. & B. (Transport-I) Department, Dated 12th January, 1978.

Mr. Speaker : —Papers laid

## GOVERNMENT BILLS.

1. The Andhra Pradesh Gram Panchayats (Second Amendment) Bill, 1978.

The Minister for Panchayati Raj (Sri M. Baga Reddy) : —

Sir, I beg to move for leave to introduce the Andhra Pradesh Gram Panchayats (Second Amendment) Bill, 1978.

Mr. Speaker : —Motion moved.

The question is:

"that leave be granted to introduce the Andhra Pradesh Gram Panchayats (Second Amendment) Bill, 1978."

The Motion was adopted and the Bill was introduced.

2. A.P. (Telengana Area) Irrigation (Amendment) Bill, 1978.

Sri N. Janardhan Reddy :—Sir, beg to move:

"that leave be granted to introduce the Andhra Pradesh (Telengana Area) Irrigation (Amendment) Bill, 1978".

Mr. Speaker :—The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh (Telengana Area) Irrigation (Amendment) Bill, 1978".

The Motion was adopted and the Bill was introduced.

3. The Indian Electricity (Andhra Pradesh Amendment) Bill, 1978

Sri G. Rajaram :—Sir, I beg to move :

"That leave be granted to introduce the Indian Electricity (Andhra Pradesh Amendment) Bill, 1978".

Mr. Speaker : —The question is :

"That leave be granted to introduce the Indian Electricity (Andhra Pradesh Amendment) Bill, 1978."

The Motion was adopted and the Bill was introduced.

## BUSINESS OF THE HOUSE

శ్రీ సి. జంగారెడ్డి :—అధ్యక్షా, నేను రూల్ 329 క్రింద నోటీసు పంపాను. అది రాలేదు.

మిస్టర్ స్పీకర్ :—రోజుకు రెండు రావాలి. ఈ రోజు మూడు వచ్చాయి.

శ్రీ సి. జంగారెడ్డి :—పెద్ద పెద్ద వారిని సంతృప్తి పరచటానికి వారే మీ దృష్టిలో వున్నారు.

మిస్టర్ స్పీకర్ :—మీరు స్పీకర్‌పై ఇలాంటి యాశ్పర్షన్స్ వెలిబుచ్చటం న్యాయంకాదు. ఎజెండాలో రోజుకు రెండు మూడు కంటె ఎక్కువ రావడానికి వీల్లేదు. నాకు అందరూ సమానమే.

శ్రీ సి హెచ్. పరశురామనాయుడు :—అందరూ సమానమని సుందరయ్య గారికి కాల్ అటెన్షన్ మీద అరగంట సమయం ఇచ్చారు......

మిస్టర్ స్పీకర్ :—అది బర్నింగ్ ఇస్స్యూ కాబట్టి ఇచ్చాను. నాకు సభ్యు లందరూ సమానమే. ఒకరిని ఎక్కువగా చూడటం, మరొకరిని తక్కువగా చూడటం లేదు. అందరకూ సమానంగా గౌరవం ఇస్తూనే వున్నాను.

## GOVERNMENT BILLS:

## THE ANDHRA PRADESH LAND ENCROACHMENT (AMENDMENT) BILL 1978

Sri N. Janardhana Reddy : —Sir, I beg to move :

"The Andhra Pradesh Land Encroachment (Amendment) Bill, 1978 be taken into consideration.

Mr. Speaker: —Motion moved.

శ్రీ పి. సుందరయ్య :— అధ్యక్షా, ఈ బిల్లు చూడడానికి మామూలు బిల్లుగా కన్పిస్తున్నది. పేద ప్రజల భూమిని, ఇండ్ల స్థలాలను ఎవరు ఆక్రమించుకున్నారో వారిని తొలగించిన తరువాత తిరిగి వారు వచ్చి ఆక్రమించుకుంటే అలా తిరిగి ఆక్రమించుకున్న వారిని, అటువంటి భూస్వాములను, పెద్ద పెద్ద వారిని తొలగించడానికి ప్రభుత్వానికి హక్కు కావాలి. ఇప్పుడు తహసిల్దార్లకు అటువంటి హక్కు వున్నా అది సరిపోదు, డిప్యూటీ తహసిల్దార్లకు కూడా కావాలి. అటువంటివారందరకూ అధికారాలు ఇవ్వటానికి ఈ బిల్లు తీసుకువస్తున్నామని చెబుతున్నారు. అటువంటి

అధికారం అవసరం అయితే ఇవ్వటానికి మాకు అభ్యంతరం లేదు.

( Mr. Deputy Speaker in the Chair )

కాని ఇప్పుడు బిల్లులో వున్న క్లాజు మాత్రం చాలా ప్రమాదమైనదని చెప్పక తప్పదు. ఏ వ్యక్తి అయినా సరే అక్రమంగా ఆక్రమించుకొని వుంటే, అతనిని తొలగించి తిరిగి అక్రమంగా ఆక్రమించుకొని వుంటే ఆరు మాసాల శిక్ష, వేయి రూపాయల జరిమానా, లేక రెండూ కూడా విధించవచ్చునని చెప్పారు. ఇది చూడటానికి బాగానే వుంది. కాని వాస్తవంగా గ్రామాలలో పేదలను పలుకుబడిగలవారు, భూస్వాములు పేదలను భూములనుండి, ఇండ్ల స్థలాల నుండి తొలగించడం జరుగుతున్నది. అలా భూస్వాములు వారిని తొలగించకుండా చూడాలనే ప్రభుత్వ ఉద్దేశం అయినా వాస్తవంగా దానికి విరుద్ధంగా జరుగుతున్నది. పేదలనే తొలగిస్తున్నారు కాని భూస్వాములను తొలగించడం లేదు. దశాబ్దాలుగా ప్రభుత్వ పోరంబోకులను సాగు చేసుకుంటున్నవారు, ఇండ్ల స్థలాలుగా వాడుకుంటున్నవారు వున్నారు. ప్రభుత్వ పర్మిషన్ వచ్చేవరకూ వేచియుండకుండా వారు అక్రమించుకొని వున్నారు. తహసిల్దారు అనాథరైజ్డ్ అక్యుపేషన్ అని వారిని తొలగిస్తున్నారు. విజయవాడలో కాలువ గట్ల వెంబడి వున్నవారిని తొలగించారు. నెల్లూరులో కూడా అట్లాగే జరిగింది. అలా గ్రామాలలో పేదలను తొలగిస్తున్నారు కాని భూస్వాములను తొలగించడం చాలా అరుదుగా వుంది.

దీనిని పేదల మీదనే బ్రహ్మాస్త్రం మాదిరిగా ఉపయోగించడం జరుగుతుంది తప్ప భూస్వాముల జోలికి పోరు. ఇంతకుముందు వున్న అనుభవం వల్ల మాకు విశ్వాసం కలగడం లేదు. నేను సెక్షను 6 లో ఇప్పుడున్న సబ్ క్లాజుకు ఒక సవరణ ప్రతిపాదించదలచుకున్నాను. Section 6 of the Principal Act "Any person who unauthorisedly reentres అని వుంది. అందులో "other than land less poor or a person who has no house site". అనేది వుంచాలని కోరు
11-40 a.m తున్నాను. "any person who unauthorisedly reenters" పట్టణములోగాని దేనికి గాని వారు తప్ప యితరులు ఎవరుగాని అనాథరైజుగా వస్తే వారిని తొలగించడానికి యీ బిల్లు వుద్దేశము అయితే బాగుంటుంది చిన్నవారిని తొలగించే సమస్య వుంది. అందుకని యిప్పుడు యిచ్చినటువంటి క్లాజు 3 లో ఆ పదాలు చేర్చాలని ఆదే విధంగా సెక్షన్ 6 లో యీ వుద్దేశాలు సమగ్రంగా వచ్చేదానికి—ఒక క్లాజు సబ్ సెక్షన్ 1 లో ఎనీ పర్సన్ అని వుంది అనుకోండి—కాని భూస్వాములు అనాథరైజ్డుగా అక్యుపై చేస్తే శిక్ష వేస్తే న్యాయం—భూమిలేని పేదవారు పోరంబోకులాంటి ప్రభుత్వ భూములను అనాథరైజ్డుగా అక్యుపై చేస్తే వారికి శిక్ష వేయకూడదు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికనుగుణంగా అనాథరైజ్డు పర్సన్ అని ప్రిన్సిపల్ యాక్టు సబ్ సెక్షన్ 1 లో వుంది. Any person who unauthorisedly reenters అన్నప్పుడు "Other than a land-less poor or a person who has no house-site" అనే పదాలు చేరిస్తే బాగుంటుంది. ల్యాండ్‌లెస్ పూర్ అంటే రెండున్నర ఎకరాల లోపువారు అనే డిఫినిషను యాక్టులో వుంది. పట్టణాలలోగాని గ్రామాలలోగాని

యిండ్ల స్థలాలు లేని పేద ప్రజలు వున్నారు. హైదరాబాదు శివార్లలో ప్రభుత్వ భూములలో గుడిశెలు వేసుకొని వున్నారు. వారు యిప్పుడు అనాథరైజ్డు ఆక్యుపెంట్స్. అలాంటివారిని తొలగిస్తామని సబ్ సెక్షను 1 లో వుంచడం సరైనది గాదు. అనాథరైజ్డు ఆక్యుపెంట్ ఎవరంటే "Any person who unauthorisedly occupies" వారు గాకుండా మిగిలినవారు అనాథరైజ్డు అనేది స్పష్టము చేయాలి. ప్రభుత్వ విధానాలను బట్టి పేదలు ప్రభుత్వ భూములను సాగు చేసుకోడానికి అదే విధంగా యిండ్లు వేసుకోడానికి హక్కును గుర్తించడం జరిగింది. ఆ భూమిని సక్రమంగా పంపిణీ చేసేదానికి పర్మనెంటు పట్టాలు యిచ్చేదానికి చేయాలంటే వారిపైన శిక్షలు వేయడం మంచిది కాదు. ప్రభుత్వ వుద్దేశము అమలు జరుగాలంటే మేము సూచించిన రెండు సవరణలు ప్రభుత్వం అంగీకరించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :— అధ్యక్షా, ఎంక్రోచ్‌మెంట్‌కు సంబంధించి సవరణ తీసుకువచ్చారు. కాని ఒక అన్యాయం కలుగుతుంది. బలహీనవర్గాలవారిని, భూమి లేని పేద ప్రజలను ఎవరైతే వాస్తవంగా పేద ప్రజలుగా వుండి సేద్యం చేస్తున్నారో వారిని బేదఖలు చేసే అవకాశం యిందులో కనపడుతున్నదని ప్రజాస్వామ్య శక్తులు, దేశభక్తులు, బలహీన వర్గాల యొక్క ప్రతినిధులు అనుమానిస్తున్నారు. కాబట్టి రెవెన్యూ మంత్రిగారు పేద ప్రజలపైన వుపయోగించకుండా అధికంగా భూములున్న భూకామందులపైన తమ ఆయుధాన్ని వుపయోగిస్తే బాగుంటుంది. అప్పుడు ఆంధ్ర ప్రదేశ్‌లో అత్యధికంగా వున్న పేద ప్రజలు సానుభూతితో సహకరిస్తారని మనవి చేస్తున్నాను. అనాథరైజ్డు అనే పదం స్పష్టంగా వుండాలి. భూస్వాములపైన అత్యధిక చర్యలు తీసుకుంటామని స్పష్టంగా వుంటే అనుమానం పోతుంది. అంతేగాకుండా యీనాడు యిందులో కొన్ని అవసరమైనటువంటి సవరణలు చేయవలసిన అవసరం వుంది. అనాథరైజ్డు ఆక్యుపేషనుతో తేలిస్తే సరిపోదు. దానిని 9 వ షెడ్యూల్ క్రింద చేర్చాలి. ఈనాడు భూస్వాములు ప్రభుత్వ భూములను చట్టవిరుద్ధంగా ఆక్రమించుకొని తమ పిల్లలపేర చుట్టాల పేర చేసుకున్న ఉదాహరణలు వున్నవి. ఎప్పుడైన తహసిల్దారు ఎంక్రోచ్‌మెంటు క్రింద 6, 7 నెంబర్లను అప్లయి చేస్తే వారు న్యాయస్థానాలకు వెళ్ళి స్టే ఆర్డర్సు తెచ్చుకుంటున్నారు. దానివల్ల భూస్వాముల ఆధీనములో వున్న భూములను ప్రభుత్వం తీసుకోడానికి వీలు లేకుండా పోతున్నది. చిన్న ఉదాహరణ చెబుతాను. ప్రభుత్వ భూములు భూస్వాముల ఆధీనములో వున్నప్పటికి వారిని బేదఖలు చేయడం లేదు. అన్నారం అనే గ్రామం వుంది. హైదరాబాదుకు సమీపములో ఏర్ ఫోర్స్ ఎకాడెమీ వుంది. కాంతివర్మ రెడ్డి, దామోదరరెడ్డి అనే వారల ఆధీనములో అక్కడ ప్రభుత్వ భూమి రెండు వందల ఎకరాలు వుంది. ఎంక్రోచ్‌మెంట్ యాక్టు క్రింద ఆ రెండు వందల ఎకరాల భూమిని తీసుకోడానికి ఎవరు కూడ చర్య తీసుకోలేదు. 6, 7 నెంబర్సు కూడ అప్లయి చేయలేదు. ఇంకొక ఉదాహరణ. వెంకటనారాయణరెడ్డి గ్రామం ఖాదిపల్లి, వారు సీలింగులో భూములు పోతాయని కుమారుడు మదనరెడ్డి పేరుతో స్వాధీనం చేసుకున్నాడు. కలక్టరు విచారణ చేసి దానిని రద్దు చేస్తే రెవిన్యూ

కమీషనరు నుండి స్టే తెచ్చుకున్నారు. రెవిన్యూ కమీషనరు వద్ద ఒక సంవత్సరము పట్టింది. ఆయన రద్దు చేస్తే మినిస్టరు వద్దకు వెళ్ళారు. అక్కడ ఒక సంవత్సరం పట్టింది. తరువాత మినిస్టరు కొట్టివేస్తే హైకోర్టుకు వెళ్ళారు, అక్కడ ఒక సంవత్సరం పట్టింది. అక్కడ రద్దు చేశారు. అయితే తరువాత ఆ భూమిని పేద హరిజనులకు యిచ్చారు. తరువాత హైకోర్టును కూడ వారు మోసము చేసి పోలీసుల సహాయంతో వారిని వెళ్ళగొట్టడం జరిగింది. మరో ఉదాహరణ. భూస్వామి ఆక్రమించుకొని తమ అధీనములో పెట్టుకుంటే ఎంక్రోచ్‌మెంటు యాక్టు క్రింద చర్య తీసుకుంటే మాజీ రెవిన్యూ మినిస్టరుగారు స్టే యిచ్చారు. గుండెం వీరయ్య, అత్యధిక భూమి వున్న వారు, 20 ఎకరాలు ఎంక్రోచ్‌మెంటు చేస్తే స్టే యిచ్చారు. ఇంతవరకు ప్రభుత్వ హోదాలో వున్న ఒక పెద్ద మనిషి తమ పేరిట, బంధువుల పేరిట సారవంతమైన మాగాణి భూమి 30, 40 ఎకరాలు పట్టా చేసుకుంటే మాజీ కలక్టరుగారు రద్దు చేస్తే మాజీ ముఖ్యమంత్రిగారు స్టే యిచ్చారు, ఇది విచారకరమైనటువంటి విషయము. 11-50 a.m. పోనీ స్టే ఇస్తే ఒక విషయం. కలెక్టరుగారిని 24 గంటలలో ట్రాన్స్‌ఫర్ చేయించారు, ఆ హోదానుంచి వేరే హోదాకు మార్పించారు. తిరుమలాపురంలో 16వ సర్వే నెంబరులో జరిగాయి. అవి వారి ఆధీనంలో లేవు. తహశీల్దారు 6, 7 నెంబరు ఇచ్చి తరువాత ఆ భూస్వామి సబ్‌కలెక్టరుగారి దగ్గరకు పోయి స్టే తెచ్చారు. ఎంక్రోచ్‌మెంటు ఎక్కడైనా ఉంటే తాహశీల్దారు చూసి అక్కడికక్కడే విచారించి చర్యలు తీసుకుంటే సబ్‌కలెక్టర్సు, కలెక్టర్లు, రెవిన్యూ అధికారులు స్టే ఇస్తారు. చివరకు రెవిన్యూ మంత్రిగారు కూడా ఇస్తారు. కాబట్టి ఇటువంటి స్టే ఇచ్చే పద్ధతి లేకుండా చూడాలని మనవిచేస్తున్నాను. న్యాయస్థానాలకు పోకుండా 9వ షెడ్యూలులో చేర్చాలి. పోరంబోకులు కాని ప్రభుత్వం భూములు కాని ఏ సమస్య వచ్చినా న్యాయస్థానాలు విచారణ చేయకుండా 9 వ షెడ్యూలులో చేర్చాలని మనవిచేస్తున్నాను. పెద్ద పెద్ద భూస్వాములు గవర్నమెంటు భూములను చట్టవిరుద్ధంగా కుమారుల పేర, బిడ్డలపేర పట్టాలు చేసుకున్నారు. నర్సాపురం నియోజకవర్గంలో సుమారు 5 వేల ఎకరాల భూమిని భూస్వాములు చట్టవిరుద్ధంగా పట్టాలు చేసుకున్నారు. ఈనాడు విచారణ హైకోర్టువరకు పోతున్నది. ఎవరైతే చట్ట విరుద్ధంగా పట్టాలు చేసుకున్నారో వాటిని తహశీల్దారు విచారణ చేసి అక్కడికక్కడే రద్దు చేసేటట్లు, దానిమీద అప్పీలు చేసే అవకాశం లేకుండా సవరణ చేయాలని కోరుతున్నాను. అప్పుడే ఆ భూమిని భూమిలేని పేదలకు పంచగలుగుతామని మనవిచేస్తున్నాను. దీనికి ప్రధానమైన సవరణ తీసుకొని రావాలి. తాలూకా ఎసైన్‌మెంటు కమిటీ ఉంది. ఈ కమిటీలో అట్టడుగున ఉన్న వర్గాలవారికి, బలహీన వర్గాలవారికి ప్రాతినిధ్యం కలిగించాలి. తమ పార్టీకి సంబంధించిన వారిని, తమకు కావలసినవారిని ఈ కమిటీలలో పెట్టడంవల్ల చాలా అవకతవకలు జరుగుతున్నాయి. కాబట్టి బలహీన వర్గాలవారికి కూడా వాటిలో ప్రాతినిధ్యం కలుగజేయాలని మనవిచేస్తున్నాను. కాబట్టి ప్రభుత్వం ఈ సమస్యల గురించి దీర్ఘంగా ఆలోచించి పరిష్కార మార్గాలను చూడాలని కోరుతున్నాను. నేను చేసిన సూచనలను అంగీకరిస్తారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వడ్డె రంగారావు :—అధ్యక్షా, ఆక్రమణ భూములమీద వచ్చిన సవరణ అందరూ అనుకున్నటువంటి సవరణే. అయితే దానిలోని కొన్ని విషయాలను మనం

కూలంకషముగా చర్చించాలి. ఎందుచేతనంటే ఆక్రమణ అనేది ఎవరుచేస్తే ఆక్రమణ అవుతుంది మనం చూడాలి. భూమిలేనివారు ఆక్రమణచేస్తే అది ఆక్రమణ కాదు. పేద ప్రజానీకం వారి ఇళ్ళ స్థలాలకోసం ఆక్రమణ చేస్తే ఈ పదం వారికి వర్తించదని మనవిచేస్తున్నాను. ఎవరైతే పొలాలు ఉండి, ఇళ్ళ స్థలాలు ఉండి, వ్యాపారాలు చేస్తూ ఆక్రమణ చేస్తారో వారు ఆక్రమణదారులు అవుతారని మనవిచేస్తున్నాను. అందువల్ల మీరు చేసేటటువంటి తీర్మానం ఏదైతే ఉందో దానివల్ల పేదవారికి తగలకుండా ఉండాలి. అందరికి ఒకటే అనే అభిప్రాయునికి వస్తే దీని ప్రధానమైన ఆశయం దెబ్బతింటుంది. ఇప్పుడు పట్టణాలలో ఉండే పేద ప్రజానీకం రోడ్ల ప్రక్కన ఆక్రమణచేసి ఇళ్లు వేసుకున్నారు. అటువంటివారిని ఆక్రమణదార్లు అనగలమా? అందుచేత రెవిన్యూ మంత్రిగారు ఈ విషయాన్ని చూడాలని మనవిచేస్తున్నాను. ఆ పేదవారికి ఆ స్థలం ఇవ్వడానికి అవకాశం లేకపోతే వారికి ఎక్కడైనా ఇంకొకచోట ఇళ్ళ స్థలం ఏర్పాటుచేసి అచ్చటనుంచి వారిని తొలగించాలి. ఆలాగ చేయకపోతే వారు సర్వనాశనం అయిపోతారు. కాబట్టి ఇటువంటి సవరణను తీసుకొని రావాలని 12-00 noon
కోరుతున్నాను. దీనివల్ల ప్రధానమైన ఆశయానికి దెబ్బ తగలకుండా చేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ ఎమ్. ఓంకార్ :-అధ్యక్షా, పేదలకు భూములు పంపకం చేసే కార్యక్రమం ఉధృత పరుస్తున్న సందర్భంలో ఈ సవరణ అవసరమైనదని మాకు అందించిన బిల్లులోని ఆశయాలలో తెలియజేసారు. బాగానే ఉంది. జరుగుతున్నది ఏమిటని మనం చూడవలసి ఉంది. ఎవరో ఒకరిద్దరు విజాయితీ కలిగిన ఆఫీసర్లు పేదలకు భూమి దక్కాలనే ఉద్దేశ్యంతో ఉంటే ఆ కార్యక్రమం అమలు చేయకముందే వారు ట్రాన్స్‌ఫర్ చేయబడుతున్నారు. సర్వసామాన్యంగా జరుగుతున్న విషయం ఒకటి ఉంది. ధనికుల భూముల జోలికి వారు పోరు. పేదవారిని బేదఖలు చేస్తున్నారు. లంచాలు ఇచ్చినవారిని కదలించడం లేదు. బజారులో ధర పెట్టి కొనడానికి ఎంత అవుతుందో అంతా లంచాల రూపంలో అధికారులకు చెల్లించడం జరుగుతున్నది. కానీ రెడ్డొచ్చె మొదలెట్టి అన్నట్లుగా ఆ వచ్చిన కొత్త అధికారి ఎవరు వస్తే వాళ్లే మళ్ళీ బేదఖలు చేయడానికి పూనుకుంటూండటం, మళ్లీ వారికి లంచాలు ఇవ్వడంతో దానిని ఆపివేయడం ఇలా సర్వసామాన్యంగా జరుగుతోంది నేను ఒక కేసు మనవి చేస్తాను. రావిచెట్లపాడు లేక ధర్మారావుపేట అనే గ్రామం ఉంది. నా నియోజక వర్గంలో. 1977 మే నెలలో నేను ఒక కంప్లయింట్ చేశాను. అనర్హులైనవారు ధనికులైనవారి క్రింద ప్రభుత్వ భూమి ఉన్నది దానిని బేదఖలు చేసి పేద హరిజను లకు ఇతర పేదలకు ఇవ్వమని అడిగాను. ఈ రోజువరకు ఆ ధనికులను బేదఖలు చేయలేదు, సెక్షన్ 6 క్రింద గాని 7 క్రింద గాని వారికి ఉన్న అధికారాలు మించి నోటీసు ఇవ్వవచ్చు. వెన్వెంటనే వారు అర్హులా, అనర్హులా అని ఒక నెల రోజులలో గాని రెండు నెలలలో గాని నిర్ణయం చేయవచ్చు. ఆ పని చేయకపోగా ఆ ధనికులకే భూములు దక్కించాలనే ఉద్దేశ్యంతో అక్కడి జిల్లా రెవిన్యూ ఆఫీసరుగారు ఆ ఊరుల్లో ఉన్న 5 గుంటలు 10 గుంటలు లావునీ పట్టాలు ఇవ్వబడిన హరిజనులను కూడా బేదఖలు నోటీసులు ఇచ్చి వాళ్ళందర్ని వరంగల్ పిలిపించుకుటున్నారు. హన్మకొండలో ఉన్న లమ జిల్లా హెడ్‌క్వార్టర్సులో పేషీలు పెట్టి సుమారు 40 మైళ్ళ

దూరం వాళ్ళను తిప్పి చావకొడుతున్నారు. ఇంతకన్నా గ్లేరింగ్‌గా కావలసిన ఉదాహరణలు ఏమీలేవు. ఇప్పుడు ఈ బిల్లులో వారు సూచించిన దానిని ఉన్నది ఉన్నట్లుగా ఆమోదించినట్లయితే ధనికులు మాత్రం మంచిగా ఉంటారు. పేదల మీద మాత్రం ఈ జులుములు, జైలు శిక్షలు వాళ్ళు అనుభవించవలసిన దుస్థితి వస్తుంది. కాబట్టి సుందరయ్యగారు, నేను ప్రతిపాదించిన సవరణను ఆమోదించాలని కోరుతున్నాను. తాలుకాలలో ఈ భూముల పంపకం గురించి ఎసెస్‌మెంట్ కమిటీలు పెట్టారు. అవి అఖిల పక్ష కమిటీలుగా ఉండాలి. గుర్తింపబడిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో కూడా ఉండాలి. బేదఖలు చేసే కేసులు కూడా ఆ కమిటీ ముందు పెట్టాలి. ఆ కమిటీ యొక్క ఆమోదాన్ని కూడా తీసుకునేట్లుగా దానిని సవరించాలని కోరుతున్నాను.

* శ్రీ వి. సన్యాసినాయుడు (ఎలమంచలి) :—అధ్యక్షా, రెవిన్యూ మంత్రిగారు ప్రవేశపెట్టిన భూ ఆక్రమణల బిల్లు విషయంలో నేను కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. జూన్ నెలలో భూ స్వాధీన వారోత్సవాలు చేశారు. ఎంతో ఆశపడ్డాము. ఎంతోమందికి పట్టాలు దక్కుతాయి ఎంతోమందికి ఆక్రమణ నుంచి తొలగించి పట్టాదార్లకు ఆక్రమణ కలిగిస్తారనే ఉద్దేశ్యాన్ని మేము తలంచాము. అయినా సక్రమంగా జరగలేదు. ఒక వారం రోజులు అంటే చాలా తక్కువకాలం. రెండు మూడు రోజులు అధికార్లకు మీటింగులతో కాలక్షేపం అయిపోతే రైతులు అందరికీ తెలిసి, పేదవారికి అందరికి తెలిసి అర్జీలు పెట్టుకొనడం జరిగింది తప్ప నిజంగా పట్టాలు తీసుకోవడం అనే కార్యక్రమం జరగలేదు. కారణం ఇప్పుడు రెండు తరహాలుగా ఈ ఆక్రమణదార్లు ఉన్నారు. పేదవారికి నచ్చచెప్పి, మీ పేరున పట్టా తీసుకుంటున్నాము అని చెప్పి వారిని ఇష్టపెట్టి తీసుకున్నారు. దానిమీద లక్షలు లక్షలు ఆస్తి సంపాదిస్తూ వారికి సంవత్సరానికి ఏ 10 రూపాయలో చేతిలోపెట్టే వర్గం ఒకటి. పేదవారు పట్టాలు తీసుకున్న దానిని ధనికులు ప్రోత్సాహం తీసుకొని వారిని తప్పించడం దబాయించి ఆ భూములను దున్నుకుంటూ అనుభవిస్తున్న వర్గం ఒకటి. ఈ రెండు వర్గాలు ప్రజల మధ్య ఉన్నారు. ఈ రెండు వర్గాలతో వారికి న్యాయం జరుగలేదు. దీనికి ప్రత్యేకమైన చర్య తీసుకుని చేయాలి. నిజంగా భూమి తన పేరున ఉన్నదని తెలిసి కూడా ఆ భూమి నాది అని చెప్పి, అధికారులు మధ్యం చేసి తప్పుకోవలసి వస్తున్నది తప్ప లేదు. ఆ భూమిని నేను అనుభవిస్తున్నాను, అని చెప్పవలసివస్తున్నది తప్ప ఆ భూమిని నేను తీసుకుంటాను అని చెప్పే ధైర్యం లేనటువంటి పేద ప్రజానీకం. ఆ భూమికి హక్కుదారులు ఎవరు అని చెప్పి మనవిచేస్తున్నాను ప్రత్యేకమైన చట్టం తయారుచేసి వారిని బలవంతంగా తొడిగించిగానీ లేక ఆ భూములు వారి పేరున రద్దు చేసి కొత్తగా పేదవారికి ఇవ్వడం చేస్తే తప్ప ఆ భూములు వారికి స్వాధీనం కావు. ఇళ్ళ స్థలాల విషయంలో ఎలమంచిలి తాలూకాలో చాలా గ్రామాలకు ఫైనలైజేషన్ చేసి ఉన్నాయి. మొన్న కొక్కిరాలపల్లి గ్రామంలో ఇళ్ళ స్థలాలు ఫైనలైజేషన్ అయినా జాగాలో బోర్ వేయించి వారికి మంచినీరు సదుపాయం కలుగజేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం వారు బోర్ పంపిస్తే ఆ భూకామందు అడ్డేశాడు. కారణం ఏమంటే ఆ భూకామందు మాకు డబ్బు యివ్వలేదు భూమి వారికి స్వాధీనం చేయలేదు అని అంటున్నాడు. డిపార్టుమెంట్ వారిని కనుక్కుంటే అధికారులు

విశాఖపట్టణం జిల్లాలో భూమి కొనేందుకు డబ్బు ప్రస్తుతం లేదని చెప్పారు. అది నిజమే అయినప్పుడు మంత్రిగారు వెంటనే చర్య తీసుకుని విశాఖపట్టణం జిల్లాకు డబ్బు ఇచ్చి ఇళ్ళ స్థలాలకు వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. రామచంద్రరాజు (ఉండి) :— అధ్యక్షా, మా రెవెన్యూ మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లు మా పార్టీ పేదలకు సహాయం చేయాలని ఇదివరకే ఇచ్చిన హామీకి అనుగుణ్యంగా ఉన్నది. కారణం చాలామంది భాగ్యవంతుల స్వాధీనంలో భూములు ఉన్నాయనే విషయం మన గౌరవ సభ్యులు అంగీకరించారు. మేమూ అంగీకరించాము. మంత్రిగారు కూడా దానినే దృష్టిలో పెట్టుకుని ఆక్రమణదారు నుంచి స్వాధీనం చేసుకొని, ఆ భూములు పేదవారికి ఇవ్వాలనే విషయములో అభిప్రాయ భేదం లేదు. వారు ఈ సవరణ తెచ్చింది కూడా దానికోసమే. కాని అమలు జరగడంలో పేదవాళ్ళకు అన్యాయం జరుగుతోంది. లంచాలు పుచ్చుకోడం అనేది సమాజంలో తరతరాలుగా వస్తున్న వ్యాధి. ఆ వ్యాధి నిర్మూలించడానికే మా ప్రభుత్వం తీసుకున్న కొత్త నిర్ణయాలు, కొత్త పద్ధతులు. యంత్రాంగాన్ని మరమ్మతు చేయాలి. ప్రతిపక్ష సభ్యులు, మేము కలిసి ఆ వ్యాధిని నిర్మూలన చేయాలి. ఎవరికి భూమి ఇవ్వాలి, ఎవరికి లేదు అనేటువంటిది కూడా ఇదివరకే నిర్ణయించాము. పేదవారియొక్క స్వాధీనంలో ఉన్న భూములకు వారికే పట్టాలు ఇచ్చేస్తారు. దానికి మించి ఉన్నవారిని తొలగిస్తారు అదే ఆశయంతో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. సవరణతో కాదు అన్నాము. సవరణ పెట్టవలసిన అవసరం లేదు. లంచగొండితనం ఉన్నందున భాగ్యవంతులు డబ్బు ఖర్చు పెడతారు. దానికి ఖర్చు పెట్టకుండా ఏవిధంగా చేయాలి, యంత్రాంగాన్ని ఏ విధంగా మరమ్మత్తు చేయాలి అనే దాని గురించి అందరూ ఆలోచించాలి. యంత్రాంగంలోని ఈ లంచగొండితనం వ్యాధిని నిర్మూలించేందుకు నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని రెవిన్యూ మంత్రిగారిని కోరుతున్నాను. కోర్టుల నుంచి మినహాయించి చేసే హక్కు మనకు లేదు. కోర్టులు సెంట్రల్ గవర్నమెంటుకు సంబంధించినవి. కోర్టులనుంచి మినహాయించే హక్కు ఎసెంబ్లీకి లేదు. అందువల్ల ఈ బిల్లు ప్రవేశపెట్టిన ఉద్దేశ్యం అదే. ఈ బిల్లును ఆమోదించి అమలుపరచడంలో కూడా ఖచ్చితమైన సహకారం ప్రతిపక్షాలు ఇవ్వాలి. ఈ భూముల విషయంలో ఒకసారి లాండ్‌లెస్ పూర్ అని పెట్టారు. అంటే భూమిలేని పేదవారికి ఇవ్వాలని. అలా పట్టాలు ఇస్తుంటే మాకు ఒక రిపోర్టు వచ్చింది. ఆయనకు భూమి లేదు, కార్లు, మేడలు వీలుగా ఉంటే విమానాలుకూడా ఉన్నాయేమో. అంత భాగ్యవంతుడు. ఆయన ఈ భూమి పుచ్చుకున్నాడు. ఆయన లాండ్‌లెస్ పూర్ కాదు, లాండ్‌లెస్‌రిచ్ అని మేము చెప్పాము. అటువంటివి తొలగించడానికి ఈ బిల్లు ఉద్దేశింపబడినది, అందువల్ల ఈ బిల్లును పూర్తిగా బలపరిచి అమలుపరచడంలో అందరూ సహకారం ఇవ్వాలి. యంత్రాంగం విషయంలో చాలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జయరాములు (వనపర్తి) :—అధ్యక్షా, మా నియోజకవర్గంలో బంజరు భూములన్నీ కూడా సాధారణంగా ఎక్కువ భూస్వాములకు పట్టాలు చేశారు. చట్టంలో పెట్టిన సవరణలో ఒక సవరణ చేయాలని కోరుతున్నాను. 5 ఎకరాల భూస్వాములకు 12-10 p.m.

ఏవైతే పట్టాలు ఇచ్చారో అవన్నీ కూడా రద్దు చేయాలి. రద్దు చేస్తేనే అది సరయిన విధానంగా బాగుంటుంది. 50 ఎకరాలు వెట్ లాండు, 100 ఎకరాల డ్రయి లాండు ఉండేవారికికూడా వాళ్ళ పట్టా పొలాలలో ఉండే బంజరు భూములు అర ఎకరం, అర ఎకరం పట్టా ఇచ్చారు. ఇదివరకుకూడా పోయిన ప్రభుత్వం ఒక సర్క్యులర్ జారీ చేసింది. ఈ బంజరు భూముల గురించి ఏ భూస్వామి కూడా కోర్టుకు వెళ్ళకుండా ఆర్డినెన్సు చేసింది. రిట్ మాత్రం పోకూడదని అవకాశం ఇచ్చింది. కానీ ఇప్పుడు ఈ చట్టంలో ఒక్కటి మాత్రం తప్పకుండా చేర్చాలని కోరుతున్నాము. మా నియోజకవర్గంలో శ్రీశైలం ప్రాజక్టు క్రింద చాలా గ్రామాలు పోతున్నాయి. ఆ గ్రామాలలో ఉండే భూస్వాములు ఏమంటారంటే మా భూములు మునుగుతాయి కాబట్టి మాకు ఆ భూములకు మారుగా భూముల పట్టాలు ఇవ్వాలంటారు అది ప్రాజక్టు వింగ్ నుంచి 141 జి.ఓ. 19–4–68లో వేశారు. అది భూసంస్కరణల చట్టం వచ్చేదానికంటే ముందు చేశారు. ఎవరికయితే భూములు పూర్తిగా మునిగిపోతాయో వారికి భూములు పట్టాలు ఇవ్వాలి గాని భూములు అదనంగా 50 ఎకరాలు, 60 ఎకరాలు ఉన్నవారికి ఇస్తే లాభం లేదు. అందుచేత ఈ చట్టంలో ఒక సవరణ చేర్చాలి. అయిదు ఎకరాల కంటే శ్రీశైలం ప్రాజక్టు ఏరియాలో ఎక్కువ భూములు ఉంటే వారికి అర ఎకరము పట్టా కూడా ఇవ్వకూడదని దీనిలో చేర్చాలని నేను కోరుతున్నాను. మా నియోజకవర్గములో హరిజనులకు ముందుగా భూములు ఇవ్వకుండా భూస్వాములకు భూముల పట్టాలు ఇచ్చారు. కాబట్టి భూస్వాములకు ఇవ్వడం అన్నది అన్యాయం. దానిలో ఈ సవరణకూడా చేస్తారని ఆశిస్తున్నాను మల్కాపురం అనే గ్రామంలో ఒక పెద్ద రైతు ఉన్నారు. ఆయనకు 30 ఎకరాల వెట్ లాండు, 70 ఎకరాల డ్రై లాండు ఉన్నది. ఆయన భూమి అంచున బంజరు భూమి ఉన్నది. ఆరుమంది హరిజనులకు అర ఎకరం చొప్పున పట్టాఇస్తూ ఈయనకుకూడా ఇచ్చారు. ఇస్తే ఈయన మూడు ఎకరాలు ఆక్రమణ చేశాడు. ఇప్పుడు ఆక్రమణ చట్టంక్రింద ఆయనను తొలగిస్తారు అంటే నాకు అర ఎకరం పట్టా ఇచ్చారని అంటున్నాడు. అలాగే అనేక గ్రామాల్లో పట్టాలు ఇచ్చారు. అటువంటి పట్టాలను తప్పనిసరిగా కాన్సిల్ చేయాలని కలక్టరు గారిని, డి.ఆర్.ఓ. గారిని తహసీల్దారును కోరాము. ఇదివరకే పట్టాలు ఇచ్చారు, జమాబందీలు అన్నీ అయ్యాయి అంటున్నారు. అందుచేత ఈ భూస్వాములకు ఇచ్చిన బంజరు భూములను తప్పనిసరిగా కేన్సిల్ చేయాలని, అలా తీసుకున్న భూములను పేదలకు మాత్రమే ప్రత్యేకంగా ఇవ్వాలని ప్రత్యేకంగా మంత్రిగారు ఆదేశాలు ఇస్తారని నేను కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. చిన్నమల్లయ్య (ఇందుర్తి) :—అధ్యక్షా, ఈ అమెండుమెంటు మీద ఇదివరకే చాలామంది మాట్లాడారు. ఆ విధముగా ఎమెండుమెంటు రావలసిన అవసరం ఉంది. కాని ఒక్క విషయము నేను చెప్పదలచుకున్నాను. అది ఏమిటంటే గ్రామాల్లో గౌటాన్ అంటే గ్రామ కంఠం భూములు అవి ఉన్నాయి. ఆ భూములను భూస్వాములు పట్టాలు వేసుకొని వారి స్వాధీనములో ఉంచుకొని స్వాహా చేస్తున్నారు. అటువంటి భూములు తీసుకొని ఇవ్వకుండా ప్రభుత్వము వారు వేరే

భూములను గుడిసెలు వేసుకొనే వారికి ఇవ్వడం జరిగింది. అటువంటి భూములను ప్రత్యేకంగా గ్రామం కొరకు విడచిపెట్టాలని ఈ అమెండుమెంటులో చేర్చాలని నా అభిప్రాయము.

పోరంబోకు బంచరాయి భూముల సమస్య ఎట్లా ఉన్నదీ మేము ఈ మధ్య జరిగిన భూస్వాధీన వారోత్సవాలలో పరిశీలించినప్పుడు కంచే చేను మేసినట్లుగా అక్కడక్కడ కొంతమంది పటేళ్లు, పట్వారీలు మొదలైన అధికారులు లేదా గ్రామంలో కొద్దిగా డామినేట్ చేసే సర్పంచులు తమ పేర, తమకు అనుకూలంగా ఉన్నవారి పేర పట్టాలు చేయించుకున్న సంఘటనలు ఉన్నాయి. అటువంటివాటిని కాన్సిల్ చేయాలి. పట్టాలు అయిపోయాయని గాని లేక పూర్ పీపుల్ పేర ఉన్నాయని గాని చూడకుండా యీ సందర్భములో ఎంక్వయిరీ జరిపించి అక్రమంగా గాని దుర్మార్గంగా గాని ఎవరైనా పట్టాలు.చేయించుకొని ఉంటే వాటిని వెంటనే కాన్సిల్ చేయించవలసిన అవసరం ఉందని నేను మనవి చేస్తున్నాను, మొగలిపాలెం అని నా నియోజకవర్గంలో ఉన్న గ్రామంలో మాలి పటేల్ సర్పంచి ఆ తరువాత ఆ గ్రామానికి పెద్ద భూస్వామి అయిన వ్యక్తి 8 గుంటల గౌటాన్ భూమిని పట్టా చేసుకున్నాడు. ఆ పట్టా చేసుకొన్న భూమిని 20-పాయింట్ల ఫార్ములా కార్యక్రమం సందర్భములో అక్కడ వున్న హరిజనులు, వెనుకబడిన తరగతులవారు ఆక్రమించుకొని గుడిసెలు వేసుకుంటే ఆ గుడిసెలను పీకించి దాదాపు 50 మంది మీద కేసులు నడిపిస్తున్నారు. ఈ విషయం డి.ఆర్.ఒ. గారి దృష్టికి ఇది గౌటాన్ భూమి, దీనిని దొంగ పట్టా చేసుకున్నారు. జమాబంది అమలు కాలేదని వెంటనే డెసిషన్ తీసుకోవాలని రెండున్నర సంవత్సరముల క్రితం మాజీ ఎమ్ ఎల్.ఏ. యెల్లారెడ్డిగారు తీసుకు వెళ్ళారు. ఇంతవరకు అది ఎలాంటి పరిష్కారము కాలేదు. ఇట్లాగే బస్వాపురం గ్రామంలో కూడా పరిష్కారం కూడా మిగిలి వున్నాయి. వీటన్నిటి మీద అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడంలేదో విచారించాలని నేను మీ ద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీ సి హెచ్. పరశురామనాయుడు :— అధ్యక్షా, ఈ బిల్లుకు సంబంధించి ధనవంతుడా, పేదవాడా అనే విషయము పూర్తిగా ఇర్రెలవెంటు. ఎవరయితే ప్రభుత్వం వారు తొలగించిన భూమిలో మరల ప్రవేశించితే వారికి శిక్ష అనేది ఉన్నది. అయితే ఈ శిక్ష అనే దానిని ఇప్పుడు క్రొత్తగా ప్రవేశపెట్టవలసిన అవసరం ఏమిటో నాకు బోధపడలేదు. ఇండియన్ పీనల్ కోడ్‌లో అప్పుడే ట్రెస్‌పాసర్స్‌కు శిక్ష, జరిమానా అనేవి ప్రొవైడు అయి వున్నాయి. ఇప్పుడు అది మరల అనవసరం. ఏమయినా రెవిన్యూ మినిస్టరుగారు ఏదో తన పోర్టుఫోలియోను ఎఫెక్టివ్‌గా చేయడానికి ప్రయత్నము చేస్తున్నట్లుగా కనపడుతున్నారు. అది ఎంతవరకు అన్నది యింకా పరిశీలనీయము. ఎవరూ కూడా ప్రభుత్వం తాలూకు భూమి ఇది అని నిర్ధారణ అయినప్పుడు ప్రవేశించి శిక్షకు వెళ్లడు. 447 ఐ.పి.సి. సెక్షను వున్నది. ఇది అక్కరలేదు. అయితే ఆ విషయంలో మీరు రూట్ కాజ్‌కు వెళ్లడం లేదు. మీరు రూట్ కాజ్ పరిశోధన చేయండి. ఉన్నది ఏమంటే 100 సంవత్సరాల నుంచి భూమిని చేస్తున్న వాడికి కౌలు చీటీలు ఉన్నాయి, శోటలు అయ్యాయి. మరి సాగులో ఉన్నది. ఎవడో వనికిమాలిన వాడు ఒకవాడు సర్వేలో మంచి పల్లపు భూమిని ఇది

గవర్నమెంటు బంజరు అని వ్రాసేస్తే అటువంటి కేసులు రెక్టిఫై చేయడం లేదు. అటువంటి కేసులు రెక్టిఫై చేస్తామని ఈ హవుసులో వాగ్దానము ఇచ్చి చేయకుండా ఉంటున్నారు. తిమ్మారెడ్డిగారు ప్రతిపాదించిన దానిని కాబినెట్‌లో చర్చించిన మీదట ఈ హవుసులో వాగ్దానము చేశారు, వాటిని ఎందుకు మీరు క్షుణ్ణంగా అమలుచేయరు? నిజంగా మీరు అమలు చేయరు. భూమి విలువ మీకు తెలుసు. రైతుకు భూమే ప్రాణము. అటువంటప్పుడు మీరు అన్యాయము చేయవద్దు. మీరేమో రూట్ కాజ్‌కు వెళ్లండి. రూట్ కాజ్‌కు వెళ్ళకుండా ఉంటే ఈ తొలగింపు ఎబ్యూజ్ అవుతుంది. నేను ఒకటి చెబుతాను. ఆరవ నెంబరు నోటీసు గోడకు అంటించారు. ఏడవ నెంబరు నోటీసు గోడకు అంటించారు. మీరు డిప్యూటీ తాసిల్దారుకు, డిఫెన్‌డెంటు డెప్యూటీ తాసిల్దారుకు కూడా అధికారం ఇచ్చారు. ఇంకా ఎబ్యూజ్ అవుతుంది. మరి శిక్ష విషయము చెపుతున్నారు, మీరు రెవిన్యూ మంత్రిగా ఈ రూట్ కాజ్‌కు వెళ్లండి. ఈ తగవుకు కారణం ఏమిటి? దేని గురించి ఈ కాన్‌ఫ్లిక్టు వస్తోంది అన్నది పరిశోధన చేసి రెక్టిఫై చేయడానికి ఇనస్ట్రక్షన్సు ఇవ్వాలి. తెలిసి కూడా మీరు తప్పు చేస్తున్నారు. మీరు ఏమో వ్యవసాయదారులు అవునో కాదో నాకు తెలియదు, మొత్తముపైన గ్రామాల్లో ఉన్న వారికి అనుభవం ఉన్న విషయం ఇది. ఇప్పుడు ఒక పట్టా ఉన్నది. పట్టాలో 5 ఎకరాలు అని వ్రాసి ఉన్నది. ఇది బొబ్బిలి జమీందారు క్రింద ఉన్న భూమి. అది సర్వేది కాదు అది సర్వే చేసినప్పుడు 7 ఎకరాలు వస్తే రెండెకరాలు ట్రెస్‌పాస్ లాండు అని బంజరు రికార్డు చేస్తాడు. ఇటువంటి తప్పుడు పనులు చేసినప్పుడు అది తప్పని నిరూపించడానికి ప్రయత్నము చేయవద్దా? అటువంటి వాటికి మీరు న్యాయము చేయండి. మీరు న్యాయము చేసిన పిమ్మట ఎవరయినా తిరిగి ప్రవేశించినట్లయితే వారిని తప్పనిసరిగా శిక్షించవచ్చు. ఏమయినా చేయవచ్చు. అయితే ప్రభుత్వము న్యాయము చేయడానికి ప్రయత్నము చేయకుండా తప్పుడు పనులు చేయకూడదని మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి యెల్లయ్య (సంతమాతలపాడు) :— గౌరవ శాసన సభ్యులలో చాలా మంది మేధావులున్నారు. కాని నేను మాట్లాడినదే నెగ్గాలని నా వాదన బలపర్చుకోవా అని మాట్లాడడం మంచిది కాదు. గత పాలనలో జరిగినటువంటి స్టేవాటిని కోర్టులు అనండి లేక భూస్వాముల అక్రమాలు అనండి. భూస్వాములు. కోర్టులు అని చాలా మంది మాట్లాడుతున్నారు. కాని ఇటీవలనే ఏర్పడిన ప్రభుత్వము మనది. ఈ కోర్టులు, సంవత్సరాల తరబడి వాయిదాలు రావడం అనేది లోగడ భూస్వాములు అంటే భూమిని స్వాహా చేసిన స్వాముల రూపములో ఉన్నవారు లోగడ చేసినటువంటివి. లోగడ జరిగినదాని గురించి కంటే ఇప్పుడు ఏమి జరుగుతున్నది అన్న దానిని గురించి మాట్లాడడం అవసరం. ఇటీవల రెవిన్యూ మంత్రిగారు భూస్వాధీన వారోత్సవాల సందర్భములో సేలటూరు గ్రామంలో 95/1 సర్వే నెంబరులో ఉన్న 8 ఎకరాల 66 సెంట్ల భూమిని భూస్వాములు, గ్రామ కరణము స్వాధీనము చేసికుంటే దానిని విడుదల చేసి దానిని స్వాధీనం చేసికొని అక్కడ ఉన్నటువంటి హరిజనులకు పట్టాలు ఇవ్వడం జరిగింది. అయితే వారు కోర్టులకు వెళ్లి స్టే తెచ్చారు. మరి కోర్టుల గురించి ఏదయినా ఆదేశం ఇవ్వజరిగితే మంచిదని నా అభిప్రాయం. రెండవది అలాగే ఈ

సెటల్‌మెంటు కోర్టుల విషయం, రైతులు అక్కడ ఉన్నటువంటి హరిజనులను ఎదిరించలేక కొన్ని చోట్ల సెటల్‌మెంటు కోర్టులలో ఎన్నో దావాలు వేస్తే నెలల తరబడి అది ఈ రోజువరకు తేలకుండా జరుగుతోంది. ఆరకంగా పరిస్థితి ఉన్నప్పుడు రెవిన్యూ మంత్రిగారికి చెప్పడం జరిగితే వారు ఆ సెటల్‌మెంటు ఆఫీసరు మీద ఏక్షను తీసుకోవడం జరిగింది. మూడు జిల్లాలకు యూనిట్‌గా ఉన్న నెల్లూరు జిల్లా సెటల్‌మెంటు ఆఫీసరు మీద ఏక్షను తీసుకోవడం జరిగింది. దాదాపు 100 కేసులు సెటల్‌మెంటు కోర్టులో కొట్టివేయడం జరిగింది. అట్లాగే ఈ బంజరు భూముల విషయంలో ఎంగముక్కపాలెంలో అక్కడ ఉన్న భూస్వాములు లోగడ ప్రభుత్వంలో పట్టాలు పొందితే రైతులకు విడుదల చేయమని సర్వే నెంబర్లు, మెమోరండం మంత్రిగారికి ఇస్తే వెంటనే చర్యతీసుకోవడం జరిగింది.అట్లాగే వల్లూరు గ్రామంలోటాంకు పోరంబోకులో 300 ఎకరాల విషయంలో కూడా అలాగే జరిగింది. ఇప్పుడు ఉన్న పరిపాలనలో సక్రమంగా జరుగలేదనడం మంచిది కాదు. రెండవది భూస్వాధీన కార్యక్రమంలో గత 52 నుంచి భూ పోరాటంలో నేను కూడా కార్యకర్తగా పని చేస్తున్నాను. ఏనాడు జరుగనంతగా యీ ఏడు పేద వారికి భూమి స్వాధీనం చేయడం జరిగింది. బాధ్యతగల పెద్దలంతా యీ కార్యక్రమంలో సహకరించి దీనిని పూర్తి చేయవలసి వుంటుంది.

12-20 p.m.

శ్రీ పి. అప్పారావు (రామచంద్రాపురం) :—అధ్యక్షా, ఈ విషయానికి సంబధించి అన్ని ప్రాంతాల వారి అనుభవాలు టుక్కడ తెలియజేయబడడం లేదు. అన్ని ప్రాంతాలలో జరుగుతున్న యదార్థం యిక్కడ వ్యక్తం కావడం లేదు. కారణం ఎంత సేపూ టైము అంతా ఏకొద్ది మందో యిక్కడ వుపయోగించుకొని మాట్లాడుతున్నా తప్ప అందరికి అవకాశం దొరకడం లేదు. ఈ విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇక్కడకు వచ్చి మా అనుభవాలు, అభిప్రాయాలు చెప్పుకోవడానికి అవకాశం దొరకకపోవడమటచే అక్కడ ప్రజలను మోసం చేయడమేనని · మనవి చేస్తున్నాను. అందువలన జిల్లాలవారిగా గాని, ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ అనే ప్రాంతీయంగా నయినా ప్రాతినిధ్యం కలగజేసి మాట్లాడే అవకాశం యిస్తే మంచిది లేకపోతే మేం యిక్కడకు రావడమే వేస్టు అవుతుందని చెబుతున్నాను. ఎప్పుడూ టైమంతా ఒకరికే యివ్వటం సరికాదు.

పల్లెటూళ్లలో చాలాదారుణాలు, అక్రమాలు జరుగుతున్నాయి. ఈ బంజరుభూములు గవర్నమెంటు భూములు పెద్ద పెద్ద భూస్వాములు ఆక్రమించుకొని అనుభవిస్తున్నారు. వారు 20 సెంట్లు ఆక్రమించుకుని వుంటే—తమకున్న 20 ఎకరాలు వున్నా వారికి తృప్తి వుండదు, యీ 20 సెంట్లు మాత్రం వారు పోనివ్వడం లేదు, దీని కంతటికి ప్రధానంగా విలేజ్ ఆఫీసర్సు – మునసబు, కరణం. భూస్వామిగావుండే సర్‌పంచ్, అక్కడి కులపెద్ద వీరంతా కలిసి చేస్తున్నారు. ఒకవేళ బంజరు భూమిని విడదీసి పంచినా కాలిదారికని, బండిదారికని యిట్లా అనేకం పెట్టి వారికి దక్కనివ్వకుండా చేస్తున్నారు. సర్వేచేసి పట్టుకెళినా ఆ రికార్డున్ మాఫీ చేసేస్తున్నారు. అక్కడ జరిగె అన్యాయాలు చెప్పుకోవాలన్నా సిగ్గుచేటు. అట్లా జరుగుతున్నాయి. సర్వే జరిపి, విడదీసి యిచ్చినా వారికి సరయైన పద్ధతిలో నోటీసులు యివ్వడం లేదు. సీలింగు అమలుజరపాలన్నా, ఇళ్ల స్థలాలకు సంబంధించి అమలుజరపాలన్నా,

బంజరు భూములపంపకం విషయమైనా అక్కడ గ్రామస్థాయిలో వీరంతా అడ్డుపడ, పోతున్నారు. మా వూరిప్రక్కన తంగేడు అనే గ్రామం వుంది. 77లో 48 ఎక రాలు విడదీశారు. సర్వేయర్లు పదిహేను రోజులు పని చేసి తాలూకా ఆఫీసుకుపోయి రికార్డు అందజేస్తే యిచ్చిన మూడోరోజుకే ఆ కొలిచినవన్నీ ఖుఖ్రంగా కలిపేసి ఒక్క సెంటు కూడా ఆక్రమించుకోకుండా చేసేశారు. ఈ పోలీసు వారు కూడా భూస్వాము లకే వుపయోగపడుతున్నారు. ఇప్పుడు సీలింగే చూడండి. 20 ఎకరాలకు మించి వుండకూడదంటే 200 ఎకరాలున్న వారికి కూడా ఒక్క ఎకరం కూడా పోలేదు. గ్రామస్థాయిలో యిటువంటి మోసాలు జరుగుతున్నాయి.

శ్రీ వి. శోభనాద్రిశ్వరరావు :—అధ్యక్షా, రెవెన్యూ మంత్రిగారు ప్రవేశపెట్టిన సవరణ యీ మెయిన్ యాక్టు యొక్క ఉద్దేశం, కారణాలలో వివరించిన మొదటి వాక్యానికి విఘాతంగా వున్నదని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అందులోనూ ప్రత్యే కించి భూమిలేని పేదవారి కొరకు పెట్టామని చెప్పుతూ యిక్కడ అమెండుమెంటులో ఏనీ పర్సన్ అని పెట్టారు. అక్కడ గుర్రానికి గాడిదకు తేడా లేకుండా ఎవరికయితే యీ భూములను సంక్రమింపజేయాలని అనుకుంటున్నారో అటువంటి భూమిలేని నిరు పేదలకు భూమిఉన్న భూస్వాములకు మధ్య వివక్షత లేకుండా ఎవరయినా సరే అని పెట్టారు-పై పెచ్చు ఆరు మాసాల శిక్ష, వెయ్యి రు.లు జరిమానా రెండూ కలిపి కూడా అని పెట్టడం చాలా శోచనీయం. అదే ప్రైవేటు వ్యక్తుల స్థలాలలో ఎవరయినా ఇళ్లు వేసుకుంటే దానికి హర్యామ్‌స్టెడ్స్ యాక్టు అని పెట్టి ఆ భూభాగమందు యొక్క యిష్ట తతో యిళ్లు వేసుకున్నప్పటికి తాత్కాలికంగా నాలుగు రోజులు వుంటాను అని, అతను తరువాత కాగితం పెడితే అతనికి పట్టా యివ్వమని చెప్పి ప్రభుత్వం యీ విధంగా ప్రభుత్వ భూమిలో పాక వేసుకుంటే ఎంక్రోచ్‌మెంట్ అని తొలగించే కార్యక్రమం తీసుకోవడం చాలా దురదృష్టకరం. 25 ఏళ్లు 30 ఏళ్ల నుంచి వున్న వారు కూడా ఎన్నో బాధలుపడుతున్నారు, ఎప్పటికప్పుడు రెవిన్యూ వారు బి- ఫారమ్స్ యివ్వడం తొలగిస్తాం అనడం, డబ్బులు కాజేయడం యీ గాథంతా జరుగుతున్నది. కొన్ని సంధర్భాలలో ఆ సాగు చేసుకుంటున్న మనిషి భూమి లేని నిరుపేద అయినప్పటికి, అతనికి ఆ సాగు చేసుకుంటున్న భూమి తప్ప మరే ఆధారమూ లేనప్పటికి అతన్ని ఆ భూమినుంచి తొలగించడం జరుగుతున్నది. మా నియోజకవర్గంలో శ్రీరంగా పురంలో, దిమ్మెట వెంకటాద్రిమయ్య అనే యాదవుణ్ణి తొలగించి ఆ ఊరి ప్రెసిడెంటు గా వున్న ఒక హరిజన ఆసామికి, వేరే అతని భూమి వున్నప్పటికి, రాజకీయ ప్రయో జనాలతో, కొంతమంది లోగడ పెత్తనం చేసేవారు యిప్పించడం జరిగింది, ఈ భూస్వాధీన వారోత్సవాలలో భూమిలేని నిరుపేదలకు, లోగడ చేసుకుంటున్న వారికి వస్తాయని ఆశించాము; ఉయ్యూరులో చంద్రయ్య కాల్వ ప్రక్కన పి. డబ్ల్యు. డి. పోరంబోకు విమ్మగడ్డ ఫకీరయ్య అనే వారి కుటుంబం గత 80 ఏళ్ల బట్టి చేసుకుంటు న్నారు. వారి తాత పోయాడు, తండ్రి పోయాడు, మనవడు యివాళ్ల చేసుకుంటుంటే పట్టా ఇవ్వడం అల్లా వుంచి, కనీసం వారికి లిజా కూడా ఇవ్వలేదు. డబ్బు వున్న వారు, పలుకుబడివున్నవారు, రాజకీయంగా పెద్ద కుర్చీలలోవున్నవారు తహసిల్దార్లు, కలెక్టరుతో చెప్పి పట్టాలు తెచ్చుకోగలిగినవారు తెచ్చుకుంటున్నారు, స్వాధీనం చేసు కుంటున్నారు. అందుచేత సుందరయ్యగారు ఓంకార్‌గారు ప్రవేశ పెట్టిన సవరణ

'ఏపీ పర్సన్' తరువాత 'అదర్ దాన్ ఎ లాండ్ లెస్ పూర్ ఆర్ ఎ పర్సన్ హు హేజ్ నో హౌస్ సైట్' అనేది చేర్చమని, తద్వారా యీ యాక్టు యొక్క ఆశయాన్ని కాపాడాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి :— అధ్యక్షా. గౌరవ సభ్యులకు, తమకు బాగా తెలుసు మనరాష్ట్రంలో 69 నుంచి క్రాష్ ప్రోగ్రాం క్రింద మొన్న మే 31వ తేదీవరకు సుమారు మూడు లక్షల ఎకరాలు వ్యవసాయానికి లాయకి అయిన భూమిని పంచి పెట్టడం జరిగింది. పంచిపెట్టిన తరువాత, మరల వారు దానిని స్వాధీన పరచు కోవడంలో వున్న లోపాలను సవరించడానికి యిటీవల భూస్వాధీనవారోత్స వాలను ప్రభుత్వం చేపట్టింది. బహుమంది శాసనసభ్యులు ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. బహుమంది వ్యక్తిగతంగా నాకు వుత్తరాలు కూడా వ్రాయడం జరిగింది. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమంలో ఏ విధంగా సహకరించింది. అట్లాగే, దీనికి సంబంధించి గౌరవ సభ్యులు చెప్పిన అనేక విషయాలు వున్నాయి. అనేక సమస్యలు వున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించడానికి వారికి భూమిని స్వాధీనం చేయడానికి ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమమే యీ వారోత్సవం. ప్రభుత్వం యీ విషయంలో అనేక చర్యలు తీసుకుంటున్నదని మనవి చేస్తున్నాను. ఈ పక్షం రోజుల లోనే కార్యక్రమం అంతా పూర్తి ఐనదని చెప్పడం లేదు. ఇది ఒక నాందీ మాత్రమే అని చెబుతున్నాను. ఈ విధంగా భూమిని పంచిపెట్టి స్వాధీనం చేయడంలో ప్రభుత్వం, అధికారులు కొన్ని అడ్డంకులు ఎదుర్కొడంవల్ల వాటిని తొల గించుకోడానికి మాత్రమే ఈ సవరణ ప్రవేశ పెట్టామని మనవిచేస్తూన్నాను. 7, 6 నోటీసులు ఇచ్చి తొలగించిన తరువాత ఆ ఫసలీ పోగానే జూలై ఒకటవ తేదీన తిరిగి ప్రవేశిస్తే తిరిగి నోటీసులు జారీ చేయవలసి వస్తున్నది ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో. అందువల్ల ఈ సవరణ తీసుకురావలసివస్తున్నది తప్ప సుందరయ్య గారు, ఓంకార్ గారు అనుమానపడుతున్నట్లుగా పేదలపై వువయోగించడానికి కాదు. ఈ ప్రభుత్వానికి పేదలయెడల ఎటువంటి సానుభూతి ఉన్నది అందరికి తెలిసిందే. మా మీద విశ్వాసం ఉంచిన పేద ప్రజలకు అండగా నిలిచి వారి సేవకు అంకితమై నిలవాలనే దీక్షతోనే మేము వ్యవహరిస్తున్నాం. ముఖ్యమంత్రిగారు పదేపదే చెబు తున్నారు. చెప్పడమే కాకుండా చేసి చూపిస్తున్నాం కూడా. అనతికాలంలోనే రాబోయే పన్నుల ద్వారా మీరే చూసుకోగలరని చెబుతున్నాను. మేము ఏ పని చేసినప్పటికి, ఏ ఫైలు మీద సంతకం పెట్టినప్పటికి సామాన్య మానవుని ప్రయోజనమే మా దృష్టిలో ఉంటున్నది తప్ప ధనికుల ప్రయోజనం కాదు. అటువంటి అపోహ పెట్టుకోవద్దని మనవిచేస్తున్నాను. గొట్టిముక్కల రామచంద్ర రాజు గారు చెప్పారు. భూమి లేని పేదలంటే భూమి ఉండక పోవచ్చును. కాని విమానాల వ్యాపారం చేస్తూండవచ్చునని, భూమిలేని వ్యవసాయ కూలీలకే బంజరు భూములను పంచిపెట్టా లని నిర్ణయించారు. పట్టణంలో ఏదో వ్యాపారం చేసుకునేవాడు కాదు. అటువంటి వారికి ఎవరికైనా పట్టా ఇచ్చినప్పటికి దానిని కాన్సిల్ చేయడానికి కూడా వెనుదీయము. ఆ కార్యక్రమం కూడా ప్రారంభిస్తున్నామని చెబుతున్నాను. 12-30 p.m

ఒక గౌరవ సభ్యుడు:— మంత్రిగారు వ్యవసాయ కూలీలకు మాత్రమే బంజరు భూములిస్తామని పట్టణాలలో ఉండే వారికి కాదని చెబుతున్నారు. పట్టణాలలో కూడా

పేదవారు, రోడ్డు మీద తిరిగే వారు, రిక్షాలు త్రొక్కేవారు ఉంటారు. వారికి కూడా ఇవ్వాలని చెబుతున్నాను.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:—వ్యవసాయం చేసుకునే వారికి భూమి ఇస్తే వ్యవసాయం చేసుకుంటాడు. పట్టణంలో రిక్షా త్రొక్కేవానికి ఇస్తే ఏమి లాభం? అందువల్లనె వ్యవసాయ కూలీ అని నిర్ణయించి డిఫైన్ చేయడం జరిగింది. అనర్హులైన వారెవరినైనా తొలగించినప్పటికి తిరిగి ఫసలీ రాగానే ఎంటర్ కావడం జరుగుతోంది. ఆ విధంగా ప్రవేశించడానికి లేకుండా ఈ చట్టం ద్వారా చేయడం జరుగుతుంది. ఆ భూమి ఎవరికి చెందాలో వారికి చెందేట్లు చేయడానికి ఉద్దేశించబడిందే తప్ప అర్హత కలిగిన వారికి తొలగించడానికి ఉద్దేశించిన సవరణ కాదని చెబుతున్నాను. అర్హత కలిగిన వారిని తొలగించే సమస్య లేదని అర్హత లేనివారెవరైనా ఆక్రమణలో ఉంటే వారిని తొలగించడానికి వెనుదీయమని చెబుతున్నాను. గౌరవ సభ్యులు చాలా విషయాలు నా దృష్టికి తెచ్చారు. ఇండివిడ్యువల్‌గా పరిశీలన చేయవలసినవి పరిశీలన చేస్తానని చెబుతున్నాను. అనర్హులైన వారిని తొలగించడానికి వెనుదీయమని సభా ముఖంగా హామీ ఇస్తున్నాను. అధికారులు లంచాలు తీసుకుంటున్నారని మనవి చేసారు. లేదని నేను చెప్పలేను. కాని అందరం అంగీకరిస్తే వాటిని అరికట్టే అవకాశం ఉంటుంది. వేగ్‌గా చెప్పడంవల్ల ప్రయోజనం లేదు. ఫలానా వ్యక్తి ఫలానా సందర్భంలో లంచం తీసుకున్నాడని చెబితే ఎంక్వయిరీ చేయిస్తాము. పట్టణాల్లో కాలువ గట్టున రోడ్ల మార్జిన్స్‌లోను ఆక్రమణలో ఉన్న వారిని తొలగిస్తే వారు అన్యాయం అవుతారని సుందరయ్య గారు చెప్పారు. ప్రభుత్వం స్పష్టంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎక్కడైనా రోడ్డు మార్జిన్స్‌లో పేదవారుంటే వారికి ఆల్టర్నేటివ్‌గా సైట్ చూపించిన తరువాతనే వెకేట్ చేయిస్తారు. ఏక్కడైనా చేయడం లేదంటే ప్రభుత్వం కల్పించుకుని ఆ విషయంలో న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని మనవిచేస్తున్నాను. 9 వ షెడ్యూల్‌లో దీనిని చేర్పించడానికి ప్రయత్నం చేయాలని విఠల్‌రెడ్డి గారు అన్నారు. ప్రయత్నం చేయడమే కాని మేము చేయడానికి లేదని వారికి కూడా తెలుసును. సివిల్ కోర్టుల జూరిసిడిక్షన్ లేకుండా ఇదివరకే ఉంది. రిట్ పిటిషన్ విషయమై ఆలోచన చేయవచ్చును. మాజీ కలెక్టరు గారు ఎదో చేసారని మాజీ ముఖ్యమంత్రి గారు స్టే ఇచ్చారని ఎదో చెప్పారు. ఇటువంటి మాజీ విషయాలు వదలి ప్రస్తుతం ఏమైనా ఉంటే చెప్పవచ్చును.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:—స్టే ఆర్డర్లు వెంటనే ఉపసంహరించుకుంటారా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:—అదేమిటో వివరాలు చూడకుండా ఎట్లా చెప్పగలను? వడ్డె రంగారావు గారు కొన్ని సలహాలు ఇచ్చారు. ఆలోచించదగిన సలహాలు. ఓంకార్ గారు ఎసైన్‌మెంటు కమిటీలు గురించి చెప్పారు. ఎసైన్‌మెంట్ కమిటీలు గురించి సీలింగు చట్టంలోనే ప్రొవిజను కల్పించబడింది. ఇక్కడ నుంచి ఎప్రూవ్ చేస్తే పార్టీలు వగైరాల కారణంగా అపవాదు వస్తుందని ఆ అధికారం కలెక్టర్లకే ఇవ్వడం జరిగింది. స్థానిక పరిస్థితులను బట్టి ఎసైన్‌మెంటు వ్యవహారాల్లో ఎవరు ఇంటరెస్టు తీసుకుంటున్నారో యోచన చేసి వేయాలని చెప్పడం జరిగింది. నాకు ఎక్కువగా ఎక్కడా కంప్లయింట్స్ రాలేదు.

ఆర్.డి.వో. ఛేర్మెన్‌గా ఉంటాడు. స్థానిక శాసన సభ్యుడు, ఎమ్.పి., ఇద్దరు సర్‌పంచులు సభ్యులుగా ఉంటారు. ఒకరు తప్పకుండా బలహీన వర్గాలనుంచి ఉంటారు. ఒక ఎస్‌సి. ఎస్‌టి. ని నామినేట్ చేయాలి. మా జిల్లాలో చూచాను. ఇతర జిల్లాల గురించి కూడా విన్నాను. పార్టీ రహితంగా కలెక్టర్లు వేయడం జరిగింది. అందువల్ల అందరికి ప్రాతినిధ్యం ఇచ్చేట్లుగా అన్ని కమిటీలు ఉండాలని అన్ని పార్టీలు ఉండాలని మొన్న ఓంకార్‌గారు అన్నారు. కలెక్టరు ప్రభుత్వ అధికారే కాని ఏ ఎం. ఎల్. ఏ వెళ్ళి చెప్పినా కూడా కలెక్టరు మాత్రం న్యాయం చేస్తున్నట్లుగా నాకు కనబడుతూ ఉంది. అందువల్ల అట్లా అభియోగించడం న్యాయం కాదేమో అని నేను మనవి చేస్తున్నాను. తరువాత భూ స్వాధీన పక్షాన్ని గురించి కొంతమంది మిత్రులు చెప్పినారు. మొన్న కూడా మనవి చేయడం జరిగింది. ఈ భూస్వాధీన పక్షం రోజులలో సుమారు ఒక లక్ష 78 వేల ఎకరాలు ఒక పక్షం రోజులలో స్వాధీన పెట్టడం జరిగింది. ఒక పక్షం రోజులలో ఇంత ఎట్లా జరిగింది అని అంటే ప్రభుత్వం మే నెల 1వ తెదీ నుంచి ఆర్డర్లు ఇవ్వడం జరిగింది. ప్రతి గ్రామంలోను ఎవరికి ఎంత భూమి ఇచ్చినారు. ఇంకా ఎంత భూమి ఉంది. ఆ భూమి ఎవరు సర్వే చేసినారు. అది ఎప్పుడు స్వాధీన పెట్టబడింది అని చూపిస్తూ తయారు చేసిన రికార్డు ఒక కాపీ గ్రామంలోను ఒక కాపీ తాలూకా ఆఫీసులోను ఒక కాపీ కలెక్టరేటులోను పెట్టి ఉంచడం జరిగింది. అన్నీ కన్సాలిడేట్ చేసి పెట్టాము. అది ఒక పెద్ద ఉద్గ్రంథంగా ఉంది ఈ నాడు. ఏనాడైనా, ఎవరైనా సరే చూడవచ్చు. ఏ గ్రామానికైనా వెళ్ళి వెరిఫై చేసి ఆ భూమి నిజంగా ఇచ్చారా లేదా అనేది తనిఖీ చేయమని చెప్పి నేను స్వయంగా ప్రతి ఒక్క శాసన సభ్యుడికి వ్రాయడం జరిగింది. అన్నీ ఆ విధంగా చేసి సుమారు లక్ష 78 వేల ఎకరాలవరకు పంచిపెట్టడం జరిగింది. 55,797 మందికి ఈ విధంగా స్వాధీన పెట్టడం జరిగింది. ఇది చిన్న కార్యక్రమం కాదు. 69 నుంచి కార్యక్రమం సాగుతోంది. కొంత మంది అధికార్లు తొందరపడి ఎక్కడనో పట్టాలు ఇచ్చేసి తరువాత తిరిగి రివెన్యూ ఇన్స్‌పెక్టర్ పోయి ఆ పట్టాలు తీసుకోవడం మళ్ళీ ఇంకో మంత్రిగారు ఎవరో వెడితే వారిచేత మరల పట్టాలు పంచి పెట్టించడం మొదలైన కార్యక్రమం జరుగుతూ ఉండేది. ఇకమీదట ఇట్లా జరగకూడదు. ఇకమీదట ఇట్లా పట్టాలు పంచే కార్యక్రమాలు ఫంక్షన్స్ జరగకుండా ఇక భూమి ఇవ్వదలిస్తే ఆ భూమిలోకి తీసుకువెళ్లి ఆ భూమి ఈ ఆసామీకి ఇచ్చాము అని చెప్పి భూమిని కూడా అప్పటికప్పుడు స్వాధీనపరిచేట్లుగా కార్యక్రమాలు ఉండాలి. లేకపోతే ఈ సమస్య పరిష్కారం కాదు అని మేము అనుకున్నాము. ముఖ్యమంత్రిగారు కూడా అట్లా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎక్కడకు వెళ్ళినా విజ్ఞాపనలు గుత్తులు గుత్తులుగా ఇస్తున్నారు. కాగితాలు కట్టలు పెరిగిపోతున్నాయి. భూమి స్వాధీనం చేయలేదని. ఇప్పుడు ఆ ఇబ్బందులు కొంత తగ్గినాయని మనవి చేస్తున్నాను. పూర్తిగా తగ్గినాయని చెప్పలేనుగాని కొంతవరకు ఇప్పుడు తగ్గాయని చెప్పవచ్చును.

శ్రీ పి. వెంకటరావు :—మీరు చెప్పింది చాల సబబుగా ఉంది. బాగానే ఉంది. 12-40 p.m. మంచి పని చేశారు. ఎవరికి భూమి ఇచ్చారో వారికి పొజిషన్ కూడా చేశారు.

అందుకు మా ధన్యవాదాలు. కాని ఇంకో పెద్ద సమస్య మిగిలిపోయింది. దానికి కూడా మీరు టైము బౌండు కార్యక్రమం పెట్టి చేయడానికి వీలు అవుతుందా. కొన్ని డిస్‌ప్యూట్‌లో ఉన్న లాండ్స్ విషయం చాల కాలంగా, 30 సంవత్సరాల నుంచి పెండింగుగా ఉంటే, పొజిషన్ లేదని లేకపోతే హెడ్ చేంజి కాలేదనో క్లాసిఫికేషన్ చేంజి కాలేదనో ఆఫీసర్ల అసమర్థత వల్ల, కోఆర్డినేషన్ లేకపోవడం వల్ల చాలకాలం పెండింగు ఉండిపోయి ప్రొగ్రెసివ్ వర్క్స్ చేయాలంటే డెవలప్‌మెంటల్ వర్క్స్ చేయాలంటే సాధ్యం కావడంలేదు. అందుచేత మంత్రి దీనికి కూడా టైము బౌండు పెట్టి ఏదయినా చేయగలుగుతారా?

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి:—పాలడుగు వెంకటరావుగారు చెప్పినట్లు ఇలాంటి సాదృశ్యాలు కొన్ని ఉన్నాయి. ఇది కూడా వెంటనే టేకప్ చేయమని మా ఆర్డర్స్ ఉన్నాయి. ఎక్కడయినా తాసిల్‌దారుగారు ఎసైన్ చేసిన భూమికి ఆర్.డి.ఓ.లు, సబ్‌కలెక్టర్లు ఎక్కడయినా స్టే ఆర్డర్లు ఇచ్చి ఉంటే 15 రోజులలోపుగా వాటిని పరిష్కారం చేయమని ఆదేశాలు ఇచ్చాము. నా దృష్టికి కొన్ని వచ్చినాయి కూడా. వెంటనే వాటిమీద చర్య తీసుకోవడం జరిగింది. అన్నిచోట్ల జరగకపోయినా కొన్నిచోట్ల జరుగుతున్నాయి. ఇంకా మా దృష్టికి తీసుకురండి.

శ్రీ పి. వెంకటరావు:—ఒక టైము బౌండు కార్యక్రమం పెడితే బాగుంటుంది.

శ్రీ ఎన్. జనార్దన్‌రెడ్డి:—ఈ కార్యక్రమం ఇట్లాగే కొనసాగుతూ వెళ్లితే మీరంతా సహకరిస్తే అతి త్వరలోనే దీనిని మనం పూర్తి చేయవచ్చు. పంచడానికి మన రాష్ట్రంలో 8 లక్షల ఎకరాల భూమి కంటే ఎక్కువ భూమి మిగిలిలేదు.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:—పట్టణాలలో కాలవగట్టుల మీద కూడా స్థలాలు ఇస్తున్నారు. అట్లాగే పల్లెటూర్లలో కూడా కాలువగట్టుల మీద ఇస్తున్నారా?

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి:—సాధారణంగా ఎక్కడైనా నివసిస్తూ ఉన్నటువంటి వ్యక్తిని అక్కడనుంచి డిస్‌ప్లేస్ చేయవలసి వస్తే వెంటనే ఎంక్వయిర్ చేస్తున్నాము. మీకు తెలుసు. హోమ్‌సైట్ లాండ్స్ క్రింద ప్రయివేటు లాండ్స్ మాత్రము ఇస్తున్నారు. ప్రభుత్వ భూమి ఇవ్వడంలేదు అంటున్నారు. ఇది కరెక్టు కాదు. ఎక్కడయినా గవర్నమెంటు లాండు వేరే స్పెసిఫిక్ పర్పస్ కోసం అక్వైర్ చేస్తే తప్ప లేకపోతే గవర్నమెంటు లాండు కూడా ఇస్తున్నారు. అసలు మొట్టమొదట హవుస్ సైట్సు ఇవ్వడం అంటే ఎక్కడయినా ప్రభుత్వ భూమి ఏదయినా ఉందా, సీలింగులో మిగిలిన భూమి ఏదయినా ఉందా అని చూసిన తరువాతనే ప్రయివేటు భూములు ఎక్వయిర్ చేయడం జరుగుతోంది. ఎక్కడయినా ఇండివిడ్యువల్ కేసు ఉంటే ఉండవచ్చు. ఇది మేము పరిశీలిస్తున్నాము. ఆ తరువాత మిత్రుడు గ్రామకంఠాన్ని గురించి చెప్పారు. ముఖ్యమంత్రిగారు కూడా ఇటీవలనే ఒక నిర్ణయాన్ని తీసుకున్నారు. గ్రామ జనాభా పెరుగుతున్నప్పుడు అవసరమైనప్పుడు ఉపయోగించుకునేటట్లు కొంత స్థలం గ్రామకంఠాన్ని విస్తరించేందుకు ఉంటే మంచిదని ఆలోచిస్తున్నాము. దీనిని గురించి సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటు రివిన్యూ డిపార్టుమెంటు అధికారులు కూర్చొని ఒక విధమైన ప్రాతిపదికమీద ప్రపోజలు తీసుకురమ్మని మేము చెప్పినాము.

ఇవి అన్నీ ఆలోచిస్తున్నారు. దీనికి ముఖ్యమంత్రిగారి ఆదేశం ఉన్నది. అర్హత లేని వారిని తొలగించుతున్నాము గాని అర్హత ఉండి ఉన్నవారిని తొలగించడం లేదు. తొలగించబడినవారు తిరిగి వాటిని ఆక్రమించుకోకుండా చూస్తున్నాము. అంతేకాని అర్హత ఉన్నవారిని ప్రభుత్వం ఆ స్థలం నుండి ఎప్పుడూ తొలగించదు. వారు ఏ అనుమానాలతో ఈ ప్రతిపాదన చేశారో ఆ అనుమానాలకి ఎక్కడా ఇప్పుడు ఆస్కారం లేదని మనవి చేస్తూ ఆ దృష్ట్యా దీనిని ఉపసంహరించుకోవాలని మనవిచేస్తూ అనేకమంది శాసన సభ్యులు ఈ చర్చలో పాల్గొని అనేక విషయాలు నా దృష్టికి తీసుకురావడం వల్ల ప్రభుత్వం అన్నీ పునరాలోచించడానికి ఆస్కారం కలిగింది అని మనవిచేస్తున్నాను. దీనిని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. చిన్న (విజయవాడ-పడమర) :—ఈ చట్టంలో రివిన్యూ మినిష్టరుగారు ప్రవేశపెట్టిన దానితో నేను ఏకీభవిస్తూ గ్రామాలలో ఉన్న పశువులకు మేతకొరకు ఉన్న స్థలాలను వేరుగా ఉపయోగించడానికి వీలులేకుండా ఈ చట్టంలో ప్రొవిజన్ కలుగజేయాలని పాడి పశువులకు మేతకొరకు స్థలాలు నిర్ణయం చేయాలని కోరుతున్నాను. తరువాత ఈ భూములు హరిజనులకు ఇచ్చేప్పుడు ఏదో ఎంత పేదవాని దగ్గరనుంచి అయినాసరే భూమి ఎక్వైయిర్ చేసి హరిజనులకు ఇచ్చేయాలి అనే తత్వం మార్చుకొని 10 ఎకరాలకు లోపు భూమి ఉన్న పేదవారి భూములను లాక్కొని ఇవ్వవద్దని కోరుతున్నాను. కలెక్టరు వెంటపడి పేదవారి భూములను హరిజనుల కొరకు ఎక్వయిర్ చేయించడం జరుగుతోంది. తరువాత వారు ఎంత మొత్తుకున్నా ఎక్కడికి వెళ్ళి చెప్పుకున్నా వినేవారు లేరు. పేదవారి దగ్గర భూమిని హరిజనుల కొరకు లాక్కోకుండా ప్రొటెక్టు చేయమని కోరుతున్నాను.

Sri M. Omkar :—Sir, I beg to move: 12-50 p.m.

"In Clause 3 between the words 'any person' and 'who unauthorisedly' occuring in the first line insert the following ;—

"other than a landless poor or a person who has no house site'.

and

Sir, I beg to move :

"In Section 6 of the Principal Act, the following sub-section shall be inserted :—

"(4) In section 6, snb-section I after the words Any person add the following (Other than a landless poor or a person who has no house site)".

Mr. Deputy Speaker: Amendments moved.

శ్రీ యం. ఓంకార్ :—గౌరవనీయులైన మంత్రిగారు వివరంగా చెప్పారు. వారి ఉద్దేశ్యాన్ని నేను యిప్పుడు శంకించడం కాదు కాని వారికి సదుద్దేశ్యము వున్నపుడు లాండ్‌లెస్ పూర్‌కి వర్తించదు అని చెప్పడానికి వారికి ఆక్షేపణ వుండ

కూడదు. వారి పాలసీ ఏమిటనేది కాదు మాకు కావలసినది. ఆచరణలో ఫలితాలు కావాలి. ఈ దాడి అంతా ప్రధానంగా పేదలమీద జరుగుతుంది. అధికారాలను విస్తృతము చేస్తున్నారు. You are going to extend those power to all lower cadre officers. Then those people will certainly use them against the landless poor persons. That apprehension is there. That is why we are moving this amendment I think, our Hon'ble Minister will have no hesitation to accept this thing.

శ్రీ యన్. జనార్ధనరెడ్డి :—డెప్యూటీ తహశీల్దారు వరకు ఎక్స్టెండ్ చేయడం ఎందుకు అంటే తొందరగా పని చేయడానికి తప్ప మరేమీ కాదు. ఎటువంటి భయానికి తావు లేదు. అందువల్ల వారు తమ సవరణను ఉపసంహరించుకుని ఏకగ్రీవముగా బిల్లును పాస్ చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. ఓంకార్ :—ఇదివరకు ప్రొహిబిషన్ ఆఫ్ లాండ్ ఎలియేనేషన్ ఆక్టు వచ్చినప్పుడు కూడ లాండ్‌లెస్ పూర్ అనే సమస్యను ప్రతి పక్షాలవారు సూచించినపుడు అప్పటి రెవెన్యూ మంత్రిగారు మా సవరణను అంగీకరించి ఆక్టులో చేర్చారు. క్లారిటీ వుండడం అవసరం. ఒరిజినల్ ఆక్టు 1905 నాటిది. ఆనాడు ల్యాండ్‌లెస్ పూర్ అనే నిర్వచనము లేదు. దాని నిర్వచనము మారుతున్నది. ఇప్పుడు 2 1/2 ఎకరాల మాగాణి, 5 ఎకరాల మెట్ట లోపున వున్నవారు లాండ్‌లెస్ పూర్. కాలము మారుతున్నప్పుడు, దాని నిర్వచనము సారాంశం మారుతున్నపుడు లాండ్‌లెస్ పూర్ అని స్పష్టముగా వుండాలి. సెక్షన్ 6 కి సబ్ సెక్షన్ (3) చేరుస్తున్నారు. ఆ సబ్ క్లాజ్‌కి సవరణ మూవ్ చేయడంతో పాటు ప్రిన్సిపల్ క్లాజుకు కూడ సవరణ మూవ్ చేస్తున్నారు.

శ్రీ సి హెచ్. జంగారెడ్డి :—ప్రభుత్వ పాలసీ మంచిదే కావచ్చు, ఎమర్జెన్సీ రాగానే మీపాను అందరికి వర్తింప చేశారు, ఆక్టు చేసిన తరువాత అమలుచేసేది మంత్రిగారు కాదు. క్రింద వున్న అధికారులు, లాండ్‌లెస్ పూర్‌కి వర్తించదని చెప్పడానికి మంత్రిగారికి ఆక్షేపణ వుండకూడదు, ఏటూరు నాగారంలో కలెక్టరు నోటీసులు యిస్తే అక్కడి పేదవారు ఎవ్వరూ జవాబు యివ్వకపోయేసరికి ఆ లాండ్ తీసుకొనడం జరిగింది. కలెక్టరు వద్దకు పోయి అడిగితే వారు జవాబు యిస్తే తీసుకునేవారం కాదని అన్నారు. వారంతా పేదవారు. 30 సం.ల క్రితము వారి జిల్లానుంచే వరంగల్లు ప్రాంతానికి వచ్చిచేరిన వారు. పనిష్‌మెంట్ లేకపోతే రెండవసారి వచ్చి ఆక్రమిస్తారని అన్నారు. అసలు లాండ్‌లెస్ పూర్‌కి ఇది వర్తించదు అని చెప్పడానికి వెనుకంజ వేయకూడదు. చట్టము పాస్ చేస్తారు. అమలు చేసేది క్రింది అధికారులు. లాండ్‌లెస్ పూర్‌కి వర్తించదని పోలీసులకు మంత్రిగారి ఉపన్యాసము చూపిస్తే వారు ఒప్పుకోరు. అందువల్ల అది చేర్చాలని మనవి చేస్తున్నాను.

Mr. Deputy Speaker:— The question is:

"The Andrha Pradesh Land Encroachment (Amendment) Bill 197 be taken into consideration."

The motion was adopted and the Bill was considered.

CLAUSE(2)

Mr. Deputy Speaker :—The question is : "Clause 2 do stand part of the Bill".

The motion was adopted and clause 2 of was added to the bill,

Clause (3)

Mr. Deputy Speaker : —The question is :

'in clause 3 between the words 'any person ' and 'who unathorisedly, occuring in the first line insert the following :

' other than a landless poor or a person who has no house site '

(Sri M. Omkar pressed for division and the House thus divided)

Ayes. 19; Noes 69; Neutrals Nil.

The amendment was lost.

Mr. Deputy Speaker :— The Question is :

" in section 6 of the Principal Act, the following sub-section shall be inserted-

" (4) In section 6, sub-section 1 after the words " Any person add the following (other than a landless poor or a person who has no house site)".

The amedment was lost.

Mr. Deputy Speaker :—The question is:

" Clause 3 do stand part of the Bill ".

The motion was adopted.

and Clause 3 was added to the Bill.

Clause (1), Enacting Formula and Long Title

Mr. Deputy Speaker:—The question is ;

" Clause (1), Enacting Formula and long Titie do stand part of the Bill ".

The motion was adopted and Clause 1, Enacting Formula and long Title were added to the Bill.

Sri N. Janardhana Reddy :— Sir, I beg to move:

"The Andhra Pradesh Land Encroachment (Amendment) Bill, 1978, be passed".

Mr. Deputy Speaker:—Motion moved. The question is:

"The Andhra Pradesh Land Encroachment (Amendment) Bill, 1978, be passed."

The Motion was adopted and the Bill was passed.

The Andhra Pradesh Municipalities (Third Amendment) Bill, 1978

The Minister for Municipal Administration (Sri Vadde Nageswara Rao) : —Sir I beg to move :

"The Andhra Pradesh Municipalities (Third Amendment) Bill, 1978 be taken into consideration."

Mr. Deputy Speaker — Motion moved.

శ్రీ టి.పి.వి.ఎస్. వీరప్ప రాజు :—ఈ సవరణ బిల్లులో 18 సంవత్సరాలు వయో పరిమితి పెట్టి ఆ వయస్సుకు పై బడిన వారికి ఓటింగు హక్కు ఇచ్చినందుకు అభినందిస్తూ దానితో నేను ఏకీభవిస్తున్నాను; వార్డులో ఓటర్స్ మిగిలివుంటే వారినందరనూ ఒక గ్రూపుగా చేయటాన్ని నేను వ్యతిరేకిస్తున్నాను. వెనుక బడిన వర్గాలకు మునిసిపాలిటీలలో ప్రాతినిధ్యం ఇస్తామని ముఖ్యమంత్రి గారు ప్రకటించినట్లు పత్రిక ల్లో చూశాను. వారకి ఎంతవరకూ ప్రాతినిధ్యం ఇచ్చారో వివరించవలసిందిగా కోరుతున్నాను.

(సమాధానం లేదు.)

Mr. Deputy Speaker : — The question is:

"The Andhra Pradesh Municipalieies (Third Amendment) Bill, 1978 be taken into consideration."

The Motion was adopted and the Bill was considered.

Mr. Deputy Speaker :—The question is :

"That Clauses 2 to 7 do stand part of the Bill."

The Motion was adopted and clauses 2 to 7 were added to the Bill.

Sri Vadde Nageswara Rao:—Sir, I beg to move :

"That in Sub-clause (1) of the Andhra Pradesh Municipalities (Third Amendment) Act, 1978, substitute "Andhra Pradesh Municipalities (Second Amendment) Act, 1978".

Mr. Deputy Speaker :—Amendment moved.

The question is :

"That in sub-clause (1) of the Andhra Pradesh Municipalities (Third Amendment) Act, 1978, substitute "Andhra Pradesh Municipalities (Second Amendment) Act, 1978".

The amendment was adopted.

Mr. Deputy Speaker :—The question is :

"That Clause 1, as amended, do stand part of tha Bill".

The Motion was adopted and clause 1, as amended, was added to the Bill.

Mr. Deputy Speaker :—The question is :

"That Enacting Formula and long Title do stand part of the Bill."

The Motion was adopted and Enacting Formula and Long Title were added to the Bill.

Sri Vadde Nageswara Rao :—Sir, I beg to move :

The Andhra Pradesh Municipalities (Third Amendment) Bill, 1978 be passed".

Mr. Deputy Speaker :—Motion moved,

The question is :

"The Andhra Pradesh Municipalities (Third Amendment) Bill, 1978, be passed."

The Motion was adopted and the Bill was passed.

## THE HYDERABAD MUNICIPAL CORPORATION (AMENDMENT) BILL, 1978

Sri Vadde Nageswar Rao :—Sir, I beg to move :

"The Hyderabad Muuicipal Corporations (Amendment) Bill, 1978 be taken into consideration."

Mr. Deputy Speaker:—Motion moved.

(Pause)

The question is:

"The Hyderabad Municipal Corporations (Amendment) Bill, 1978 be taken into consideration.

The motion was adopted and the bill was considered.

Mr. Deputy Speaker :—The question is :

"Clauses 2 to 6 do stand part of the Bill.'

The motion was adopted and clauses 2 to 6 were added to the Bill.

Mr. Deputy Speaker :—The question is :

Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

The motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri Vadde Nageswara Rao :—Sir, I beg to move :

"The Hyderabad Municipal Corporations (Amendment) Bill, 1978 be passed."

Mr. Deputy Speeker :—Motion moved.

(Pause)

The question is :

"The Hyderabad Municipal Corporations (Amendment) Bill, 1978 be passed"

The Motion was adopted and the Bill was passed,

## The Indian Partnership (Andhra Pradesh Amendment) Bill, 1978

The Minister for Finance (Sri G. Rajaram) : —Sir, with your permission, on behalf of the Minister for Small-Scale Industries, I beg to move :

"The Indian Partnership (Andhra Pradesh Amendment) Bill, 1978 be taken into consideration."

Mr. Deputy Speaker : — Motion moved.

శ్రీ వి. రంగారావు :— అధ్యక్షా, చిన్న పరిశ్రమలను. కుటీరపరిశ్రమలను ప్రోత్సహించాలని అనుకుంటున్నాము అందువల్ల ఏ ప్రదేశంలో కాని, ఏ ఇంట్లో కాని, అర్థ హార్స్ పవర్ మోటారు పెట్టుకోవటానికి ఎలాంటి నిబంధనా లేకుండా చేయాలని కోరుతున్నాను. ఇప్పుడు అర్థ హార్స్ పవర్ మోటారు పెట్టుకోటానికి పర్మిషన్ తెచ్చుకోవాలంటే ఆరు మాసాలు పడుతున్నది. మునిసిపాలిటీ చుట్టూ, లేబర్ ఇనస్పెక్టర్ చుట్టూ తిరగాలి. ఇవన్నీ అయిన తరువాత ఎలక్ట్రిసిటీ ఆఫీసు చుట్టూ తిరగాలి. ఇటువంటి అవస్థలు పడలేక చాలా మందికి చిన్న చిన్న పరిశ్రమలు పెట్టుకోవాలన్న ఉద్దేశం కూడా పోతున్నది. చిన్న చిన్న పరిశ్రమలను ప్రోత్సహించటానికి సగం హార్స్ పవర్ మోటారులు ఏర్పాటు చేయటానికి ఎలాంటి నిబంధనలు లేకుండా అనుమతించాలని కోరుతున్నాను.

శ్రీ జి. రాజారాం :— అధ్యక్షా, వారు సూచించిన దానికి నేను ప్రవేశ పెట్టిన బిల్లుకు ఏమీ సంబంధం లేదు. ఇండియన్ పార్టనర్-షిప్ యాక్టుకు సవరణ చేయబడింది. రాష్ట్రములో పార్టనర్‌షిప్ డీడ్స్ రిజిస్ట్రార్ ఆఫ్ ఫర్మ్స్ వద్ద రిజిస్టరు చేయబడుతవి. 1932లో ఆనాటి పరిస్థితుల దృష్ట్యా రిజిస్టరు చేయడానికి ఫీజు చాలా తక్కువగా వుంది. ఖర్చులు కూడ వెళ్లకుండా వున్నాయని కేంద్ర ప్రభుత్వం సూచించింది. దానిని సవరించారు. కనీసం అయ్యే ఖర్చు అయినా వచ్చేదానికి పెంచాలి అన్నప్పుడు అన్ని రాష్ట్రాలలో లాగ మన రాష్ట్రములో కూడ పెంచడం జరుగుతోంది. అంతకు మినహా ఏమీ లేదు.

Mr. Deputy Speaker ;-The question is;

That the Indian Partnership (Andhra Pradesh Amendment) Bill 1978 be taken into considertion. The motion was adopted and the Bill was considered.

Mr. Deputy Speaker:—I will now put the clauses to vote. The question is ; Clause 2 do stand part of the Bill The motion was adopted and clause 2 was added to the Bill.

Mr. Deputy Speaker : —The question is : Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

The motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri G. Rajaram:— Sir, I move : —

That the Indian Partnership (Andhra Pradesh Amendment) Bill, 1978 be passed.

Mr. Deputy Speaker :—Motoin moved.

The question is :

That the Indian Partnership (Andhra Pradesh Amendments) Bill, 1978 be passed.

The motion was adopted and the Bill was passed.

Mr. Deputy Speaker:—The House now stands adjourned till 8—30 A. M. tomorrow.

(The House then adjourned to meet again at 8—30 A. M. on Wednesady, the 28 th July, 1978.)